https://teluguislam.net

# ఉపవాసాల ఆదేశాలు

ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ



హదీస్ పబ్లికేషన్స్
హైదరాబాద్, ఎ.పి. ఇండియా.

https://teluguislam.net

**Upavasala Aadesalu**
**Rozon-ke-Masail (Telugu)** كتاب الصيام

Written by : Muhammad Iqbal Kailani
Edited by : Hafiz Md. Abdul Rawoof Umari
All Rights Reserved with Publishers
First Edition : September, 2004
Second Edition : September, 2008
Copies : 3,000
Price : 30/-

Published by
**HADITH PUBLICATIONS**
S. Abdul Wahid
H.No. 8-4-549/314,Netaji Nagar, Erragadda,
Hyderabad-18. A.P. India Cell : 9908083615

***Copies can be had from*** పుస్తకాలు లభించు చిరునామాలు.

**AZIZUR RAHMAN YUNUS**
S/o.H.MD. ABDUR RAWOOF UMARI
B1/79, Western Colony,
Srisailam Dam,(East)
Kurnool Dist–518 102
Cell : 9849492445, 9490905549

**NIZAM MOHIUDDIN**
H.No. 51-987 A, Plot No. 17,
SBI Colony, Near Water Works,
Kurnool-518 003 (A.P.)
Phone : 251525

**SYED NOOR**
Ai-Ahsaa, Al-Afoo, K.S.A.
Phone : 00966-507947212

**DECCAN TRADERS**
Moghalpura, Near Water Tank,
Hyderabad

**MD. ABDUL MASTAN**
H.No.19-428/30, Z.P. Colony,
Chilakalapudi, Machilipatnam
Krishna Dist. - 521 002
Phone : 08672-250027

**G.K. COMMUNICATIONS**
K.G. Road, Nandikotkur,
Kurnool Dist.
Cell : 9440014224, 9885955981

**HAFIZ MD FAROOQ** Madani
Islamic Guidance Centre,
P.O. Box No. 2843, Hail, KSA
Tel. No. : 00966502985504

**MOHAMMED ALI & SONS**
Bus Stand Road, Nandyal
Kurnool Dist.

https://teluguislam.net

https://teluguislam.net



## సకల లోక ప్రభూ!

నిస్సహాయుడూ, పాపాత్ముడైన నీ
దాసుడొకడు తన తల్లిదండ్రుల,
బంధుమిత్రుల, ఆత్మీయుల తరఫున
ఎంతో ప్రేమపూర్వకంగా నీకు ఈ
చిరుకానుకను సమర్పించుకుంటూ...
ఈ పుస్తకం ప్రతి ముస్లిం నోట...
హృదయ తంతువుల్ని మీటే
"ఖాలల్లాహు, ఖాలరసూలుల్లాహ్"
సరాగాలు పలికించాలని ఆశిస్తూ....

- రచయిత



https://teluguislam.net

https://teluguislam.net



# విషయ సూచిక


| | | పేజి |
|---|---|---|
| | తొలి పలుకులు | 7 |
| 1. | ఉపవాసాల విధింపు | 12 |
| 2. | ఉపవాసం ఘనత | 13 |
| 3. | ఉపవాసం ప్రాముఖ్యత | 17 |
| 4. | దివ్యఖురాన్‌లో ఉపవాసాల ప్రస్తావన | 20 |
| 5. | నెలవంక దర్శనం | 22 |
| 6. | సంకల్పం (నియ్యత్) గురించిన వివరాలు | 26 |
| 7. | సహ్రీ మరియు ఇఫ్తార్ | 28 |
| 8. | తరావీహ్ నమాజు | 32 |
| 9. | ఉపవాసం విషయంలో కొన్ని రాయితీలు | 40 |
| 10. | ఖజా ఉపవాసాలు | 43 |
| 11. | ఉపవాసం భంగంకాని పరిస్థితులు | 46 |
| 12. | ఉపవాస స్థితిలో ధర్మసమ్మతం కాని పనులు | 50 |
| 13. | ఉపవాసాన్ని భంగపరిచే విషయాలు | 53 |
| 14. | నఫిల్ ఉపవాసాలు | 56 |
| 15. | నిషిద్ధమైన, అయిష్టకరమైన ఉపవాసాలు | 61 |
| 16. | ఏతెకాఫ్‌కు సంబంధించిన విషయాలు | 66 |
| 17. | లైలతుల్ ఖద్ర్ | 69 |
| 18. | ఫిత్రాదానం | 72 |
| 19. | పండుగ నమాజు | 74 |
| 20. | ఉపవాస వ్రతానికి సంబంధించి బలహీనమైన, కాల్పనికమైన హదీసులు | 83 |

https://teluguislam.net



قال رسول الله صلى الله عليه وسلم

# مَنْ أَطَاعَنِى دَخَلَ الْجَنَّةَ

(رواه البخاری)

**దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు :**
**నన్ను అనుసరించినవాడు స్వర్గానికి వెళ్తాడు.**

(బుఖారి)

https://teluguislam.net



# హదీసు వివరాల సంక్షిప్త బోధన

హదీస్ : ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి పలుకు లేదా ఆయన యెదుట ఆయన అనుమతి పొందిన పలుకు లేదా కార్యం.

**హదీసు ఐదు రకాలు**

1. మర్ఫూ 2. ముతవాతిర్ 3. మౌఖూఫ్ 4. మఖ్తూ 5. ఆహాద్

**1. మర్ఫూ** : ఏదైనా హదీసును ప్రవక్తగారి సహాబీ (అనుచరుడు) ప్రవక్తగారి పేరుతో సహా తెలిపితే అది మర్ఫూ అవుతుంది.

**2. ముతవాతిర్** : ఒక హదీస్ యొక్క ఉల్లేఖకుల సంఖ్య ప్రతికాలంలోనూ అత్యధికంగా ఉండి వారు అసత్యం పలుకలేనంత ఆధిక్యతలో ఉంటే ఆ హదీసు ముతవాతిర్ అవుతుంది.

**3. మౌఖూఫ్** : ఎవరైనా సహాబీ ప్రవక్తగారి ప్రస్తావన లేకుండానే ఏదైనా హదీసు తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది మౌఖూఫ్ అవుతుంది.

**4. మఖ్తూ** : ఎవరైనా తాబయీ ఈ (ప్రవక్తగారి) అనుచరుని శిష్యుడు) ప్రవక్త మరియు సహాబీను ప్రస్తావించకుండా ఏదైనా హదీస్ తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది "మఖ్తూ" అవుతుంది.

5. ఆహాద్ : ఒక హదీసును పేర్కొనే వారి సంఖ్య ముతవాతిర్‌ను పేర్కొనే వారి సంఖ్య కంటే తక్కువగా ఉంటే అటువంటి హదీసులు ఆహాద్ అనబడతాయి.

**ఆహాద్ ఆరు రకాలు:** 1. మష్హూర్. 2. అజీజ్ 3. గరీబ్ 4. మఖ్బూల్ 5. గైర్ మఖ్బూల్, 6. జయీఫ్.

గరీబ్ : ఒక హదీస్‌ను పేర్కొనే వారు ఏ కాలంలోనైనా ఒక్కరే ఉంటే అది గరీబ్ అనబడుతుంది.

జయీఫ్ : ఏదైనా హదీస్ సహీహ్ మరియు హసన్ హదీసుల నియమాలకు తగనిదై ఉన్నా, హదీస్ పేర్కొనే వారి వరుసనుండి ఏ ఒక్కరైనా లోపించినా లేదా హదీస్ పేర్కొనే వారిలో ఎవరైనా నిందితుడు ఉన్నా అటువంటి హదీస్ జయీఫ్ (బలహీనమైనది) అనబడుతుంది.

మౌజూ : ఏదైనా హదీసును పేర్కొనేవాడు హదీసుల విషయంలో అసత్యం పలుకువాడని చూపించబడితే అతను పేర్కొనే వచనం హదీసె మౌజూ అనబడుతుంది.

https://teluguislam.net



బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

# తొలి పలుకులు

అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్, వస్సలాతు వస్సలాము అలా సయ్యిదిల్ ముర్సలీన్ వల్‌ఆఖిబతు లిల్‌ముత్తఖీన్. అమ్మాబాద్ :

ఉపవాసాల నెల, ఖురాన్ అవతరించిన నెల. దేవున్ని వైపునుంచి ప్రత్యేక కారుణ్యాలూ, శుభాలూ అవతరించే నెల. సహనస్థయిర్యాల నెల. విస్తృతంగా ఉపాధిని ప్రసాదించే నెల. మానవుల్లో పరస్పర శ్రేయోభిలాషను పెంపొందింపజేసే నెల. స్వర్గంలో ప్రవేశించటానికి నరకం నుండి విముక్తి నొందటానికి అనువైన నెల. ఈ ఉపవాసాల నెల, యావత్తు ప్రపంచంలోని ముస్లింలలో దైవధ్యానం, దైవచింతన, దైవస్తోత్రం, దైవగ్రంథ పారాయణం, నఫిల్ నమాజులు, దానధర్మాలు - ఒక్క మాటలో చెప్పాలంటే సకల ఆరాధనాభావాల్ని విరబూయించే వసంతకాలం. ప్రపంచంలోని ప్రతి ముస్లిం తన విశ్వాసానికి, దైవభీతికి అనుగుణంగా ఆ వసంత కాలం ద్వారా ప్రయోజనం పొంది మన శ్శాంతిని, కంటిచలువను సమకూర్చు కుంటాడు. ఈ అంతర్జాతీయ ఆరాధనల వసంత కాలాన్ని తమ కళ్ళారా చూడదలచుకున్నవారు ఈ పవిత్రమాసపు శుభవంతమైన రేయింబవళ్ళలో సకల గౌరవ ప్రతిష్ఠలకూ నిలయమైన దైవగృహం (కాబా) దగ్గరికి వెళ్ళి చూడాలి. అక్కడ పగటివేళ దైవధ్యానం, దైవచింతనలో నిమగ్నమై ఉండే సదస్సులు, నిత్యం దైవగ్రంథ పారాయణం జరుగుతూ ఉండే సమావేశాలు, ధార్మిక చర్చాగోష్ఠులు, నిత్యం కాబా చుట్టూ ప్రదక్షిణాలు చేస్తుండే దైవప్రేమికుల సమూహాలు - మరోవైపు రాత్రివేళ మనసుల్ని వికసింపజేసే, విశ్వాసాన్ని పెంపొందింపజేసే దృశ్యాలు, సన్నివేశాలు - కరుడుగట్టిన పాపాత్ముల్లో కూడా ఆరాధనాభావాన్ని జనింపజేస్తాయి. రమజాన్ మాసపు చివరి దశకం వరకూ కాబా ప్రాంగణమంతా దైవసమర్పిత ఆత్మలతో నిండుగా కళకళ లాడుతూ ఉంటుంది. కొంత స్థలం మినహాయించి ప్రదక్షిణాలు చేసే ప్రదేశం, మస్జిదుల్ హరామ్ విశాల ప్రాంగణం, దాని చుట్టూ ఉన్న ప్రాకారభవనం, దాని పైకప్పు అన్నీ కూడా దైవభక్తులతో కిటకిటలాడుతూ ఉంటాయి. ఎటుచూసినా ఇసుకేస్తే రాలనంతగా జనసంద్రం పొంగిపొరలు తున్నట్లుగా కనిపిస్తుంది. లేలేత చీకటి ప్రశాంత వాతావరణంలో నిశ్శబ్దంగా దొర్లే క్షణాలు, కళ్ళెదుట నల్లటి పట్టు ముసుగుతో నిండుగా కప్పబడి గాంభీర్యాన్ని ఒలకబోస్తూ ఉండే ఎత్తయిన, వైభవోపేతమయిన కాబా గృహం; దానికి పైన కనుచూపు మేర కానవచ్చే విశాల ఆకాశవీధులు, విశ్వ ప్రభువు మొదటి ఆకాశానికి దిగి వస్తాడనే భావన-హృదయాల్ని పులకింపజేసే ఆ కారుణ్య భరిత వాతావరణంలో మస్జిదె హరామ్ ఇమాము దివ్యఖురాన్ పారాయణం చేస్తుంటే, అది ఇప్పుడే ఆకాశం నుంచి అవతరిస్తున్నదా?

https://teluguislam.net



అన్న అనుభూతి కలుగుతుంది. కాబా ప్రాంగణంలో బాధాపూరిత, శోకసంతప్త ఇమాము స్వరం ప్రతిధ్వనిస్తుంటే ఆయన ఆవేదన నింగిని చీల్చుకుంటూ వెళ్ళి దైవసింహాసనాన్ని తాకుతున్నట్లు అనిపిస్తుంది.

﴿رَبَّنَا وَلَا تَحْمِلْ عَلَيْنَآ إِصْرًا كَمَا حَمَلْتَهُۥ عَلَى ٱلَّذِينَ مِن قَبْلِنَا رَبَّنَا وَلَا تُحَمِّلْنَا مَا لَا طَاقَةَ لَنَا بِهِۦ وَٱعْفُ عَنَّا وَٱغْفِرْ لَنَا وَٱرْحَمْنَآ أَنتَ مَوْلَىٰنَا فَٱنصُرْنَا عَلَى ٱلْقَوْمِ ٱلْكَٰفِرِينَ : ٢٨٦

"ప్రభూ! మాకు పూర్వం వారిపై మోపిన భారాన్ని మాపై మోపకు. ప్రభూ! ఏ బరువును మోసే శక్తి మాలో లేదో, దానిని మాపై పెట్టకు. మమ్మల్ని మన్నించు. మమ్మల్ని క్షమించు. మమ్మల్ని కరుణించు. నీవు మాకు రక్షకుడవు. అవిశ్వాసులకు వ్యతిరేకంగా మాకు సహాయపడు".

﴿رَبَّنَا وَءَاتِنَا مَا وَعَدتَّنَا عَلَىٰ رُسُلِكَ وَلَا تُخْزِنَا يَوْمَ ٱلْقِيَٰمَةِ إِنَّكَ لَا تُخْلِفُ ٱلْمِيعَادَ : ١٩٤﴾

"ప్రభూ! నీవు నీ ప్రవక్తల ద్వారా చేసినటువంటి వాగ్దానాలను మా విషయంలో నెరవేర్చు. ప్రళయంనాడు మమ్మల్ని పరాభవానికి గురిచెయ్యకు. నిస్సందేహంగా నీవు నీ వాగ్దానాలకు భిన్నంగా వ్యవహరించవు".

اَللّٰهُمَّ اقْسِمْ لَنَا مِنْ خَشْيَتِكَ مَا تَحُوْلُ بِهِ بَيْنَنَا وَبَيْنَ مَعَاصِيْكَ

"అల్లాహ్ మమ్మల్ని పాపాల నుండి దూరంగా ఉంచగలిగేటంత దైవభీతిని మాలో కలిగించు".

ఖురాన్ పూర్తయిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థన నిమిత్తం మస్జిదె హరామ్ ఇమాము దైవసన్నిధిలో చేతులెత్తినప్పుడు ప్రజల శోకాలు, వెక్కిళ్లతో కాబా ప్రాంగణం పిక్కటిల్లిపోతుంది. నమ్రతా అణకువ భావాలతో కూడిన హరమ్ ఇమాము గొంతు కన్నీటితో తడిసి ఆగి ఆగి వినపడ్తూ ఉంటుంది....

اَللّٰهُمَّ رَبَّنَا لَا تَرُدَّنَا خَائِبِيْنَ

"ఓ అల్లాహ్! మా ప్రభూ! మమ్మల్ని ఒట్టి చేతులతో త్రిప్పి పంపకు".

ఆ తర్వాత ఆ తన్మయస్థితిలోనే తమ కోసం తమ ఇంటివారి కోసం, యావత్తు ముస్లిం సమాజం కోసం, దైవమార్గంలో పోరాడే వారి కోసం, ముస్లిం దేశాల నాయకుల కోసం, ముస్లిం యువత కోసం, ఇస్లాం ధర్మ ఉద్ధరణ కోసం, బ్రతికున్న చనిపోయిన ముస్లింలందరి మన్నింపు కోసం ప్రార్థిస్తారు. ఆ శుభ ఘడియలు, ఆ అమూల్య క్షణాలు అలాగే కొనసాగితే బాగుండుననిపిస్తుంది. వెలకట్టలేని సౌభాగ్యం, జీవన సర్వస్వం అయిన

https://teluguislam.net



ఆ మధుర క్షణాలు ఏ అదృష్టవంతులకు తిరిగి లభిస్తాయో ఎవరికి తెలుసు? అనంత కరుణామయి, అపార కృపాశీలి అయిన దైవం నిస్సహాయులు, అభాగ్యులు, అగత్యపరులైన తన దాసుల వైపు వాత్సల్యాభిమానాలతో, కటాక్ష వీక్షణాలతో చూస్తున్నాడని హృదయం సాక్ష్యమిస్తుంది. ఆ సమయంలో దేవునికి దాసునికి మధ్య ఎలాంటి అడ్డుతెరలు ఉండవు. తన దాసుడు చాపిన ఒడిని, ఎత్తిన చేతుల్ని దేవుడు ఎన్నటికీ ఖాళీగా తిప్పి పంపడు. ఆరాధన పట్ల కలిగే ఈ శ్రద్ధాసక్తులు, విశ్వాసపూరితమైన ఈ భావనలన్నీ - ఈ వసంత కాలానికి సంబంధించినవే.

ఆరాధన పట్ల ఇంత శ్రద్ధ తీసుకోవటంలోని ఉద్దేశ్యం ఏమిటి? దివ్యఖురాన్‌లో దేవుడు స్వయంగా దీన్ని వివరిస్తూ ఇలా అన్నాడు: "విశ్వసించిన ఓ ప్రజలారా! మీపై ఉపవాసం విధిగా చేయబడింది. ఇది మీకు పూర్వం సమాజాలపై కూడా విధిగా చేయబడింది. దీని ద్వారా మీరు భక్తిపరులు (పాపాలకు దూరంగా ఉండేవారు) అవుతారని ఆశించబడుతోంది". (అల్‌బఖర : 183) దైవప్రవక్త (సల్లం) కూడా ఉపవాస లక్ష్యాన్ని వివరిస్తూ ఇలా అన్నారు: ఉపవాసం పాపాల నుండి కాపాడుకునే ఒక డాలు వంటిది. ఉపవాసి అశ్లీలపు మాటలు మాట్లాడరాదు. వ్యర్థప్రేలాపనలు చేయరాదు. ఒకవేళ ఎవరయినా తనను దూషిస్తే, కయ్యానికి కాలు దువ్వితే వారితో తాను ఉపవాసంలో ఉన్నానని (మర్యాదగా) చెప్పేయాలి (బుఖారీ). సత్కార్యం చేయటం నిశ్చయంగా పుణ్యప్రదమే. అయితే సత్కార్యాలు చేయటంతో పాటు దుష్కార్యాలకు దూరంగా ఉండటం కూడా చాలా అవసరమని తెలుస్తోంది. ముస్లిం గ్రంథంలోని ఒక హదీసు ఈ విషయాన్ని వివరిస్తోంది. దాని ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఒకసారి తన అనుచరుల్ని ఉద్దేశ్యించి, "దరిద్రుడు అంటే ఎవరో మీకు తెలుసా?" అని అడిగారు. "దిర్హములు, దీనార్లు లేనివాడు" అని సమాధానమిచ్చారు అనుచరులు. వారి సమాధానం విని దైవప్రవక్త (సల్లం) "(కావచ్చుగాక!) కాని నా అనుచర సమాజంలోని దరిద్రుడు మాత్రం అతను కాడు. నా దృష్టిలో నిజమైన దరిద్రుడు ఎవరంటే, ప్రళయదినాన అతను నమాజ్, ఉపవాసాలు, జకాత్ లాంటి సత్కార్యాల పుణ్యం మోసుకొని వస్తాడు. కాని (ప్రపంచ జీవితంలో) అతను ఎవరో ఒకర్ని దూషించి ఉంటాడు. మరొకరి మీద అభాండాలు మోపి ఉంటాడు. ఇంకొకరి ప్రాణాలే తీసి ఉంటాడు. అంచేత అతని పుణ్యాలను బాధితుల మధ్య పంపిణీ చేయటం జరుగుతుంది. ఒకవేళ అతని పుణ్యాలన్నీ అయిపోతే బాధితుల పాపాలను అతని ఖాతాలో జమచేయటం జరుగుతుంది. ఆఖరికి దాని మూలంగా అతన్ని నరకంలో పడవేయటం జరుగుతుంది. పాపాలు చిన్నవయినా పెద్దవయినా వాటికి దూరంగా ఉండటం ఎంత అవసరమో ఈ హదీసును చూస్తేనే తెలిసిపోతుంది. పాపాల మన్నింపు విషయంలో రమజాన్ మాసానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఒక విధంగా చెప్పాలంటే పాపాలకు దూరంగా ఉండే విధంగా శిక్షణనివ్వటమే ఈ మాసం అసలు

https://teluguislam.net



ఉద్దేశ్యం. ఈ ఉద్దేశ్యం నెరవేరటం కోసం పాపాలకు దూరంగా ఉండాలని కోరుకునే వాడికి ఎలాంటి ఆటంకాలూ ఎదురవకుండా ఉండటం కోసం షైతానులను సంకెళ్లతో బంధించటం జరుగుతుంది. నిజం చెప్పాలంటే శుభాలతో, కారుణ్యాలతో కూడిన ఈ పవిత్ర మాసంలో ఏ కాస్త కృషి చేసినా ప్రతి మనిషి హృదయం మంచి పనుల వైపు మొగ్గుతుంది. చెడులకు దూరంగా ఉండటానికి పూనుకుంటుంది. ఎవరయితే ఈ నెల సాంతం పగటివేళల్లో నిరాహార దీక్షతో పాటు గతంలో తమ వల్ల జరిగిన పాపాలను తలచుకొని దైవసన్నిధిలో పశ్చాత్తాపపడుతూ మన్నింపుని వేడుకొని భవిష్యత్తులో మరెప్పుడూ ఎలాంటి పాపం చేయమని దృఢంగా నిశ్చయించుకుంటారో వారు ఉపవాస లక్ష్యాలను, ఈ మాసపు శుభాలన్నిటినీ సమీకరించుకున్నట్టే.

ఈ పుస్తకంలో మేము ఉపవాసానికి సంబంధించి ప్రామాణిక హదీసుల ద్వారా బోధపడే విషయాలన్నిటినీ సంకలనం చేశాం. మొదటి ప్రచురణలో కొంతమంది మిత్రులు ఇందులో దొర్లిన కొన్ని జయీఫ్ (బలహీన) హదీసుల గురించి మాకు తెలియపరచారు. ప్రస్తుత ప్రచురణలో వాటిని తొలగించటం జరిగింది. అల్‌హమ్దులిల్లాహ్-ఇప్పుడు ఈ పుస్తకంలోని హదీసులన్నీ హసన్ లేక సహీహ్ కోవలకు చెందినవే. మొదటి ప్రచురణ తర్వాత ఈ పుస్తకంలో ఇంకా చాలా విషయాలు పొందుపరచాల్సిన అవసరం ఉందని అనిపించింది. అంచేత ప్రస్తుతం ఈ పుస్తకాన్ని ఇంకా అనేక విషయాలు జోడించి ప్రచురిస్తున్నాం. విద్యావంతులు ఇందులో దొర్లిపోయిన చిన్న పెద్ద తప్పుల్ని సూచిస్తే మేము వారికి సహృదయంతో కృతజ్ఞతలు తెలుపుకుంటాం.

ఈ పుస్తకం చివర్లో ఉపవాసాలకు సంబంధించిన కొన్ని బలహీనమైన, కాల్పనికమైన హదీసుల్ని కూడా పొందుపరచటం జరిగింది. ఈ హదీసులన్నీ ప్రజల్ని సత్కార్యాల గురించి పురికొల్పటం కోసమో లేక చెడుపనుల నుండి భయపెట్టడం కోసమో ఉద్దేశించబడినవే. అయినప్పటికీ - వాస్తవానికి దైవప్రవక్త (సల్లం) ద్వారా రుజువు కాని హదీసు ఎంతగా సత్కార్యాల గురించి పురికొల్పేదయినప్పటికీ, ఎంతగా దుష్కార్యాల నుంచి వారించేదయి నప్పటికీ అది ధర్మంలో అంతర్భాగంగా పరిగణించబడజాలదు.

మంచిపనుల గురించి పురికొల్పే, చెడుపనుల గురించి భయపెట్టే దైవప్రవక్త ప్రవచనాలు ఎన్నో ఉన్నాయి. అలాంటప్పుడు మనం స్వయం కల్పితమైన కొన్ని విషయాలను అందులో జొప్పించటానికి ప్రయత్నిస్తే, "దేవుణ్ణి, దైవప్రవక్తనూ మించిపోకండి' ' అన్న దివ్యఖురాన్ సూక్తిని ఉల్లంఘించినట్లే అవుతుంది. కనుక ఏదయినా హదీసు భావపరంగా ప్రామాణిక హదీసులకు ఎంత దగ్గరగా ఉన్నప్పటికీ అది బలహీనమైనదని (జయీఫ్ అని) లేక కాల్పనికమైనదనీ (మౌజూ అనీ) తెలిసిపోతే ఇక దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ బోధించకూడదు.

https://teluguislam.net



మేము చేస్తున్న ఈ ప్రయత్నాలన్నింటి లక్ష్యం సామాన్య ప్రజానీకంలో నేరుగా హదీసులను చదివి అర్థం చేసుకునే శ్రద్ధాసక్తుల్ని కలిగించటం. జనం నోట విన్న మాటల్ని, నిరాధారమైన విషయాలను ఆచరించకుండా దైవప్రవక్త (సల్లం) ద్వారా రుజువయిన హదీసుల్ని మాత్రమే ఆచరించాలన్న భావనను ప్రజలందరిలోనూ కలిగించాలన్నదే మా ఆశయం. దేవుడు లేక దైవప్రవక్త (సల్లం) ఆదేశించిన విషయాలు, స్వయంగా దైవప్రవక్త ఆచరించి చూపిన లేక ఆచరించేందుకు అనుమతినిచ్చిన పనులే 'ధర్మం' అనబడతాయి. ముస్లింలందరూ ఈ విషయాన్ని అంగీకరిస్తారు. ఈ ప్రాథమిక సూత్రాన్నే ప్రాతిపదికగా చేసుకొని మేము ధర్మ విషయాలను ప్రామాణికమైన హదీసుల వెలుగులో విశ్లేషిస్తూ అందమైన రీతిలో, అందరికీ అర్థమయ్యే భాషలో పుస్తకాలు ప్రచురించాలని నిర్ణయించుకున్నాం. ఆ కార్యక్రమంలో మొట్టమొదటి క్రియా ఫలితమే ఇప్పుడు మీ ముందున్న "ఉపవాసం ఆదేశాలు" పుస్తకం. ఇది హి.శ. 1405వ సంవత్సరం వహీ అవతరణ ప్రారంభమైన శుభదాయక మాసం (రమజాన్)లో మొట్ట మొదటిసారిగా (ఉర్దూలో) ప్రచురించబడింది. మొదటి నుంచి చివరి దాకా ఈ పుణ్యకార్యంలో పాలుపంచుకున్న వారందరికీ మేము మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం.

పరిమిత జ్ఞానులం, బలహీనులమైన మాకు ఉపవాసాలకు సంబంధించిన పుస్తకాన్ని ప్రచురించే సౌభాగ్యాన్ని ప్రసాదించిన నిజప్రభువుకు సహస్రకోటి అభివందనలు. ఆయన కరుణాకటాక్షాలే గనక లేకుంటే ఈ పుస్తకం పూర్తయ్యేదే కాదు.

విశ్వప్రభువు ఈ పుస్తకాన్ని "హదీస్ పబ్లికేషన్స్"లో సేవచేస్తున్న ప్రభృతు లందరి కొరకు పరలోక నిధిగా మలచాలని కోరుకుంటున్నాం.

"రబ్బనా తఖబ్బల్ మిన్నా ఇన్నక అంతస్సమీవుల్ అలీమ్.
వతుబ్ అలైనా ఇన్నక అంతత్తవ్వాబుర్రహీమ్".

ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ

హి.శ. 1407 జిల్‌హిజ్జా 21వ తేదీ
1978 సం॥ జులై
సెప్టెంబరు 2008 సం॥ రంజాన్ మాసం

https://teluguislam.net

# ఉపవాసాల విధింపు

**1వ అంశం :** ఇస్లాం ధర్మ ప్రాథమిక విధుల్లో ఉపవాసం కూడా ఒకటి

عَنِ ابْنِ عُمَرَ رَضِىَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بُنِىَ الْإِسْلَامُ عَلَى خَمْسٍ شَهَادَةِ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَأَنَّ مُحَمَّدًا رَسُوْلُ اللهِ، وَإِقَامِ الصَّلٰوةِ، وَإِيْتَاءِ الزَّكَاةِ، وَالْحَجِّ، وَصَوْمِ رَمَضَانَ . رواه البخاري[1]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఇస్లాం ధర్మం ఐదు విషయాలపై ఆధారపడి ఉంది. (1) అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ (సల్లం) ఆయన దాసుడు మరియు ప్రవక్త అనీ సాక్ష్యం పలకటం (2) నమాజును స్థాపించటం (3) జకాత్ చెల్లించటం (4) హజ్ (యాత్ర) చేయటం (5) రమజాన్ ఉపవాసాలు పాటించటం. *బుఖారీ)1*

عَنْ أَبِىْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ أَعْرَابِيًّا أَتَى النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ دُلَّنِيْ عَلَى عَمَلٍ إِذَا عَمِلْتُ دَخَلْتُ الْجَنَّةَ، قَالَ: "تَعْبُدُ اللهَ لَا تُشْرِكُ بِهِ شَيْئًا وَتُقِيْمُ الصَّلَاةَ الْمَكْتُوْبَةَ وَتُؤَدِّيْ الزَّكَاةَ الْمَفْرُوْضَةَ وَتَصُوْمُ رَمَضَانَ قَالَ وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَا أَزِيْدُ عَلَى هٰذَا فَلَمَّا وَلَّى قَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ "مَنْ سَرَّهُ أَنْ يَّنْظُرَ إِلَى رَجُلٍ مِنْ أَهْلِ الْجَنَّةِ فَلْيَنْظُرْ إِلَى هٰذَا" رواه البخاري[2]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : ఒక పల్లెవాసి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి "స్వర్గానికి గొనిపోగల సత్కర్మల గురించి నాకు బోధించండి" అని కోరాడు. అందుకు దైవప్రవక్త (సల్లం) అతనికి "అల్లాహ్‌ను (మాత్రమే) ఆరాధించు. ఆయనకు సహవర్తులుగా మరెవరినీ నిలబెట్టకు, ఫర్జ్ నమాజుల్ని స్థాపించు, విధి దానం చెల్లించు, రమజాన్ మాసంలో ఉపవాసం పాటించు" అని ఉపదేశించారు. అంతా విన్న తర్వాత ఆ వ్యక్తి "దైవం సాక్షి! నేనిందులో నా తరపు నుండి మరేమీ చేర్చను" అంటూ తిరిగి వెళ్ళిపోసాగాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) అతని వైపు చూపిస్తూ "స్వర్గవాసిని చూడాలనుకుంటున్నవారు ఈ పల్లెవాసిని చూడండి" అని అన్నారు. *(బుఖారీ)2*

---

*1) అల్లూలు వల్‌మర్జాన్ మొదటి భాగం, 9వ హదీసు*

*2) జుబైదీగారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం - 704వ హదీసు*

https://teluguislam.net

# ఉపవాసం ఘనత

**2వ అంశం:** రమజాన్ మాసం ప్రారంభం కాగానే స్వర్గద్వారాలు తెరువబడతాయి, నరకద్వారాలు మూయబడతాయి.

**عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا دَخَلَ رَمَضَانُ فُتِحَتْ أَبْوَابُ السَّمَآءِ وَغُلِّقَتْ أَبْوَابُ جَهَنَّمَ وَسُلْسِلَتِ الشَّيَاطِيْنُ. متفق عليه**

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ మాసం మొదలు కాగానే ఆకాశద్వారాలు తెరువబడతాయి. నరక ద్వారాలు మూయబడతాయి. షైతానులను బంధించటం జరుగుతుంది.

*(బుఖారీ-ముస్లిం)*★

**3వ అంశం:** రమజాన్ నెలలో చేయబడే ఉమ్రాకు హజ్ (యాత్ర) చేసినంత పుణ్యం లభిస్తుంది.

**عَنْ عَطَاءٍ قَالَ: سَمِعْتُ ابْنَ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا يُحَدِّثُنَا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لِامْرَأَةٍ مِنَ الْاَنْصَارِ سَمَّاهَا ابْنُ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا فَنَسِيْتُ اسْمَهَا: "مَا مَنَعَكِ أَنْ تَحُجِّي مَعَنَا؟ قَالَتْ: لَمْ يَكُنْ لَنَا إِلَّا نَاضِحَانِ فَحَجَّ أَبُوْ وَلَدِهَا وَابْنُهَا عَلَى نَاضِحٍ وَتَرَكَ لَنَا نَاضِحًا نَنْضَحُ عَلَيْهِ قَالَ: فَإِذَا جَاءَ رَمَضَانُ فَاعْتَمِرِيْ فَإِنَّ عُمْرَةً فِيْهِ تَعْدِلُ حَجَّةً". رواه مسلم**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ఇలా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అతా (రహ్మలై) తెలిపారు: దైవప్రవక్త (సల్లం) ఒకానొక అన్సార్ మహిళను బహుశా (ఉమ్మెసినాన్‌ను) - అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఆ మహిళ పేరు తీసుకొని మరీ చెప్పారు. కాని నేనామె పేరు మర్చిపోయాను - ఉద్దేశ్యించి "నువ్వు మాతో పాటు హజ్ యాత్రకు రావటం లేదెందుకు?" అని అడిగారు. అందుకామె "(దైవప్రవక్తా!) మా దగ్గర రెండే రెండు ఒంటెలు ఉన్నాయి. వాటిలో ఒకదానిపై నా భర్త మరియు కుమారుడు ఇద్దరూ కలిసి హజ్ యాత్రకు వెళ్ళారు. ఒక ఒంటె ఇంటి దగ్గర ఉంది. దాని మీద మేము నీళ్లు

★ *అల్లూలు వల్‌మర్జాన్ మొదటి భాగం - 652వ హదీసు*

మొదలగునవి తెచ్చుకుంటాం" అని విన్నవించుకున్నది. ఆమె మాటలు విని దైవప్రవక్త (సల్లం) "సరే అయితే రమజాన్ నెల రాగానే నువ్వు ఉమ్రా చేసుకో. దానికి హజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది" అని అన్నారు. (ముస్లిం)[1]

**4వ అంశం : ఉపవాసం ప్రళయదినాన ఉపవాసి గురించి సిఫారసు చేస్తుంది**

**عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: "الصِّيَامُ وَالْقُرْآنُ يَشْفَعَانِ لِلْعَبْدِ يَوْمَ الْقِيَامَةِ يَقُوْلُ الصِّيَامُ أَيْ رَبِّ مَنَعْتُهُ الطَّعَامَ وَالشَّهْوَةَ فَشَفِّعْنِي فِيْهِ، وَيَقُوْلُ الْقُرْآنُ: مَنَعْتُهُ النَّوْمَ بِاللَّيْلِ فَشَفِّعْنِي فِيْهِ، قَالَ: فَيُشَفَّعَانِ".** رواه احمد والطبرانی[1]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రళయదినాన ఉపవాసం మరియు ఖురాన్ (దైవ సన్నిధిలో) దాసుని గురించి సిఫారసు చేస్తాయి. "ప్రభూ! నేనితన్ని అన్నపానీయాలు సేవించకుండా, లైంగిక వాంఛల్ని తీర్చుకోకుండా ఆపి ఉంచాను. కనుక ఇతని విషయంలో నా సిఫారసును అంగీకరించు" అని అంటుంది ఉపవాసం. "ప్రభూ! నేనితన్ని రాత్రిపూట పడుకోనివ్వకుండా (ఆరాధనలో నిమగ్నుడై ఉండేలా) చేశాను. కనుక ఇతని విషయంలో నా సిఫారసు అంగీకరించు" అని అంటుంది ఖురాన్. అప్పుడు దేవుడు వారిద్దరి సిఫారసునూ అంగీకరిస్తాడు. (అహ్మద్, తబ్రానీ)[2]

**5వ అంశం : ఉపవాసానికి లెక్కలేనంత పుణ్యం లభిస్తుంది.**

**عَنْ أَبِى هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ اللهُ عَزَّوَجَلَّ: كُلُّ عَمَلِ ابْنِ آدَمَ لَهُ، إِلَّا الصِّيَامَ، فَإِنَّهُ لِى وَأَنَا أَجْزِى بِهِ، وَالصِّيَامُ جُنَّةٌ، فَإِذَا كَانَ يَوْمُ صَوْمِ أَحَدِكُمْ، فَلَا يَرْفُثْ يَوْمَئِذٍ، وَلَا يَصْخَبْ، فَإِنْ سَابَّهُ أَحَدٌ، أَوْ قَاتَلَهُ، فَلْيَقُلْ: إِنِّى امْرُؤٌ صَائِمٌ، وَالَّذِى نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَخُلُوْفُ فَمِ الصَّائِمِ، أَطْيَبُ عِنْدَ اللهِ يَوْمَ الْقِيَامَةِ، مِنْ رِيحِ الْمِسْكِ، وَلِلصَّائِمِ فَرْحَتَانِ يَفْرَحُهُمَا، إِذَا أَفْطَرَ فَرِحَ بِفِطْرِهِ، وَإِذَا لَقِىَ رَبَّهُ، فَرِحَ بِصَوْمِهِ.** رواه مسلم[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దేవుడు ఇలా ప్రకటించాడని దైవప్రవక్త (సల్లం) తెలియజేశారు: మనిషి చేసే సత్కార్యాలన్నీ అతని కొరకే పరిమితం, ఒక్క ఉపవాసం

---

*1) హజ్ ప్రకరణం*

*2) అల్బానీ గారి సహీహ అత్తర్గీబ్ వత్తర్హీబ్ గ్రంథం మొదటి భాగం, 973వ హదీసు*

https://teluguislam.net



తప్పు. అది ప్రత్యేకంగా నా కొరకు పాటించబడుతుంది. అందుకని నేను స్వయంగా దానికి ప్రతిఫలం ఇస్తాను. ఉపవాసం (అగ్ని నుండి కాపాడే) డాలు లాంటిది. కనుక మీలో ఎవరయినా ఉపవాసముంటే ఆ రోజు వారు అశ్లీలపు మాటలు మాట్లాడరాదు. వ్యర్థ ప్రేలాపనలు చేయరాదు. ఎవరయినా తమల్ని దూషిస్తే లేక కయ్యానికి కాలుదువ్వితే వారితో తాము ఉపవాసమున్నామని (మర్యాదగా) చెప్పేయాలి.

ఎవరి చేతిలోనయితే ముహమ్మద్ ప్రాణముందో ఆయన సాక్ష్యం! ఉపవాసి నోటి నుండి వెలువడే పరిమళం ప్రళయదినాన దేవుని దృష్టిలో కస్తూరికన్నా ఎక్కువ ప్రీతికరమయినదయి ఉంటుంది. ఉపవాసి రెండు సందర్భాల్లో అమితానందం పొందు తాడు. ఒకటి, ఉపవాసాన్ని విరమించేటప్పుడు సంతోషిస్తాడు. రెండు, తన ప్రభువుని కలుసుకొని తన ఉపవాసానికి లభించే పుణ్యాన్ని చూసుకొని సంతోషిస్తాడు. *(ముస్లిం)*[1]

**6వ అంశం:** ఉపవాసుల కొరకు స్వర్గంలో ఒక ప్రత్యేకమైన ద్వారం నిర్మించ బడింది. దాని పేరు "రయ్యాన్"

**عَنْ سَهْلِ بْنِ سَعْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ فِي الْجَنَّةِ بَابًا يُقَالُ لَهُ الرَّيَانُ، يَدْخُلُ مِنْهُ الصَّائِمُوْنَ يَوْمَ الْقِيٰمَةِ لَايَدْخُلُ مِنْهُ اَحَدٌ غَيْرُهُمْ.** متفق عليه[2]

హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: స్వర్గానికి ఒక (ప్రత్యేక) ద్వారం ఉంది. దాని పేరు "రయ్యాన్". ప్రళయదినాన ఉపవాసులు దానిగుండానే స్వర్గప్రవేశం చేస్తారు. వారు తప్ప ఇతరులెవరూ ఆ ద్వారం గుండా ప్రవేశించలేరు. *(బుఖారీ-ముస్లిం)*[2]

**7వ అంశం:** రమజాన్ నెలసాంతం ప్రతి రోజూ రాత్రి దేవుడు ప్రజలకు నరకం నుండి విముక్తి నొసగుతూ ఉంటాడు.

**عَنْ اَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: إِذَا كَانَتْ اَوَّلُ لَيْلَةٍ مِنْ رَمَضَانَ، صُفِدَتِ الشَّيَاطِيْنُ وَمَرَدَةُ الْجِنِّ، وَغُلِّقَتْ اَبْوَابُ النَّارِ، فَلَمْ يُفْتَحْ مِنْهَا بَابٌ، وَفُتِحَتْ اَبْوَابُ الْجَنَّةِ، فَلَمْ يُغْلَقْ مِنْهَا بَابٌ، وَنَادَى مُنَادٍ: يَا بَاغِيَ الْخَيْرِ اَقْبِلْ. وَيَا بَاغِيَ الشَّرِّ اَقْصِرْ. وَلِلّٰهِ عُتَقَاءُ مِنَ النَّارِ. وَذٰلِكَ فِيْ كُلِّ لَيْلَةٍ.** رواه ابن ماجه[1] (صحيح)

---

1) అల్‌బానీగారి సహీహ్ ముస్లిం సంక్షిప్తం, 571వ హదీసు

2) అల్లూలు వల్ మర్జాన్ మొదటి భాగం 708వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ మాసపు తొలిరాత్రిలోనే షైతానులు, తలబిరుసు జిన్నులు బంధించబడతారు. నరక ద్వారాలు మూయబడతాయి. వాటిలో ఏ ఒక్కటీ తెరువబడదు. స్వర్గద్వారాలు తెరువబడతాయి. వాటిలో ఏ ఒక్కటీ మూయబడదు. "మంచిని కోరేవాడా! (ఆలస్యం చేయకుండా త్వరగా) ముందుకు నడు. ఓ చెడుని కోరేవాడా! ఆగిపో" అని ఒక ప్రకటన కర్త ప్రకటిస్తాడు. దేవుడు ప్రజల్ని నరకం నుండి విముక్తి నొసగుతాడు. ఈ పరంపర ప్రతిరోజూ రాత్రి కొనసాగుతూ ఉంటుంది. (ఇబ్నెమాజా-సహీహ్)[1]

**8వ అంశం :** ప్రతిరోజూ సాయంత్రం ఇఫ్తార్ సమయంలో కూడా దేవుడు ప్రజలకు నరకం నుండి విముక్తి నొసగుతుంటాడు.

عَنْ جَابِرٍ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ لِلّٰهِ عِنْدَ كُلِّ فِطْرٍ عُتَقَاءِ وَذٰلِكَ فِى كُلِّ لَيْلَةٍ. رواه ابن ماجه[2] صحيح

హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుడు ప్రతిరోజూ ఇఫ్తార్ వేళ ప్రజల్ని నరకం నుండి విముక్తి చేస్తూ ఉంటాడు. ఈ పరంపర ప్రతిరాత్రి కొనసాగుతూ ఉంటుంది. (ఇబ్నెమాజా-సహీహ్)[2]

**9వ అంశం :** రమజాన్ మాసంలో ఉపవాసాలు, నమాజులు పాటించేవారు ప్రళయదినాన సత్యసంధులు, షహీదుల వెంట ఉంటారు.

عَنْ عَمْرِو بْنِ مُرَّةَ الْجُهَنِيِّ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: يَا رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَرَأَيْتَ إِنْ شَهِدْتُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ، وَأَنَّكَ رَسُوْلُ اللهِ، وَصَلَّيْتُ الصَّلَوَاتِ الْخَمْسِ وَأَدَّيْتُ الزَّكَاةَ، وَصُمْتُ رَمَضَانَ، وَقُمْتُهُ، فَمِمَّنْ أَنَا؟ قَالَ: مِنَ الصِّدِّيْقِيْنَ وَالشُّهَدَاءِ.

رواه البزار وابن ماجه وابن حبان[1] (صحيح)

అమ్రు బిన్ మర్రహ్ అల్‌జుహనీ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి "దైవప్రవక్తా! ఒకవేళ నేను అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, మీరు దేవుని ప్రవక్త అని సాక్ష్యమిచ్చి, ఐదుపూటలా నమాజు చేసి, జకాత్ చెల్లించి, రమజాన్ నెలలో ఉపవాసాలు, నఫిల్ నమాజులు పాటిస్తే, నేను (ప్రళయదినాన) ఎవరి వెంట ఉంటాను?"అని అడిగాడు. అందుకాయన "సత్యసంధులు, షహీదులు వెంట ఉంటావు" అని బదులు చెప్పారు. (బజ్జార్, ఇబ్నెమాజా, ఇబ్నెహిబ్బాన్-సహీహ్)[3]

1) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1331వ హదీసు
2) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1332వ హదీసు
3) అల్‌బానీగారి సహీహ్ అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్, మొదటి సంపుటి 993వ హదీసు

https://teluguislam.net



# ఉపవాసం ప్రాముఖ్యత

**10వ అంశం :** రమజాన్ శుభాలకు నోచుకోనివాడు దురదృష్టవంతుడు

**وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: دَخَلَ رَمَضَانُ فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: "إِنَّ هٰذَا الشَّهْرَ قَدْ حَضَرَكُمْ وَفِيهِ لَيْلَةٌ خَيْرٌ مِنْ أَلْفِ شَهْرٍ مَنْ حُرِمَهَا فَقَدْ حُرِمَ الْخَيْرَ كُلَّهُ وَلَا يُحْرَمُ خَيْرَهَا إِلَّا كُلُّ مَحْرُومٍ". رواه ابن ماجه**

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం ఒకసారి రమజాన్ మాసం వచ్చినప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రకటించారు: ఇప్పుడు ప్రారంభమయిన నెలలో ఒక రేయి ఉంది. అది (ఘనతావిశిష్ఠతల రీత్యా) వెయ్యి నెలల కంటే శ్రేష్ఠమైనది. దాని (భాగ్యాని)కి నోచుకోనివాడు అన్ని రకాల మేళ్ళనూ కోల్పోయినట్లే".

ఆయన ఇంకా ఇలా అన్నారు: దురదృష్టవంతులు మాత్రమే ఘనమైన రేయి (లైలతుల్ ఖద్ర్) భాగ్యానికి నోచుకోకుండా ఉంటారు. (ఇబ్నెమాజా)★

**11వ అంశం :** రమజాన్ మాసాన్ని పొంది కూడా పాపాలను ప్రక్షాళనం చేయించు కోలేక పోయినవారు నాశనమయిపోతారు.

**عَنْ كَعْبِ بْنِ عُجْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ "أُحْضُرُوا الْمِنْبَرَ فَحَضَرْنَا فَلَمَّا ارْتَقَى دَرَجَةً قَالَ: (آمِينَ) فَلَمَّا ارْتَقَى الدَّرَجَةَ الثَّانِيَةَ قَالَ: (آمِينَ) فَلَمَّا ارْتَقَى الدَّرَجَةَ الثَّالِثَةَ قَالَ: (آمِينَ) فَلَمَّا نَزَلَ قُلْنَا يَارَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لَقَدْ سَمِعْنَا مِنْكَ الْيَوْمَ شَيْئًا مَا كُنَّا نَسْمَعُهُ، قَالَ: إِنَّ جِبْرِيلَ عَرَضَ لِي فَقَالَ بَعُدَ مَنْ أَدْرَكَ رَمَضَانَ فَلَمْ يُغْفَرْ لَهُ قُلْتُ (آمِينَ) فَلَمَّا رَقِيتُ الثَّانِيَةَ قَالَ بَعُدَ مَنْ ذُكِرْتَ عِنْدَهُ لَمْ يُصَلِّ عَلَيْكَ فَقُلْتُ (آمِينَ) فَلَمَّا رَقِيتُ الثَّالِثَةَ قَالَ بَعُدَ مَنْ أَدْرَكَ أَبَوَيْهِ الْكِبَرُ عِنْدَهُ أَوْ أَحَدَهُمَا فَلَمْ يُدْخِلَاهُ الْجَنَّةَ قُلْتُ (آمِينَ)". رواه الحاكم**

కాబ్ బిన్ ఉజ్రా (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని వేదిక (మింబర్)ను సిద్ధపరచమని ఆదేశించారు. మేము ఆయన కొరకు వేదికను తెచ్చిపెట్టాం. ఆయన దానిపైకి ఎక్కటానికి మొదటి మెట్టుమీద కాలుపెట్టగానే "ఆమీన్" అని అన్నారు.

---

★ *అల్‌బానీగారి సహీహ సునన ఇబ్నెమాజా - మొదటి సంపుటి 1333వ హదీసు.*

https://teluguislam.net



తర్వాత రెండవ మెట్టుపైకెక్కి మళ్లీ "ఆమీన్" అని అన్నారు. ఆ తర్వాత మూడో మెట్టుపైకి ఎక్కినప్పుడు కూడా "ఆమీన్" అని అన్నారు. (అది విని మేము చాలా ఆశ్చర్యపోయాం. ప్రసంగం ముగిసిన తర్వాత ఆయన క్రిందికి దిగి రాగానే) మేమంతా కలిసి "దైవప్రవక్తా! ఈ రోజు మేము మీ నోటి నుండి ఇంతకు ముందెన్నడూ వినని పలుకులు విన్నాం. (ఏమిటీ విశేషం)?" అని ప్రశ్నించాం. అందుకాయన మాకు ఈ విధంగా వివరించారు: ఇందాక జిబ్రయీల్ దూత నా దగ్గరికి వచ్చి, "రమజాన్ మాసాన్ని పొంది కూడా తన పాపాలను ప్రక్షాళనం చేయించుకోలేకపోయినవాడు నాశనమయిపోతాడు" అని శపించారు. దానికి సమాధానంగా నేను "ఆమీన్" (తథాస్తు) అని అన్నాను. తర్వాత నేను రెండో మెట్టు ఎక్కినప్పుడు ఆయన మళ్లీ (నా దగ్గరకు వచ్చి) "తన ముందు మీ (అంటే దైవప్రవక్త) ప్రస్తావన వచ్చినప్పటికీ మీపై దరూద్ పఠించనివాడు నాశనమయిపోతాడు" అని శపించారు. దానికి నేను "ఆమీన్" అని అన్నాను. ఆ తర్వాత మూడో మెట్టు ఎక్కుతున్నప్పుడు ఆయన మళ్లీ "తల్లిదండ్రుల్ని-లేక వారిద్దరిలో ఏ ఒక్కర్ని అయినా సేవించుకునే అవకాశం లభించినప్పటికీ వారికి సేవ చేసి స్వర్గాన్ని పొందలేకపోయినవాడు నాశనమయి పోతాడు" అని శపించారు. దానికి కూడా నేను "ఆమీన్" అని అన్నాను. *(హాకిమ్)*★

## 12వ అంశం:

**وَعَنْ أَبِي أُمَامَةَ الْبَاهِلِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ: "بَيْنَمَا أَنَا نَائِمٌ أَتَانِي رَجُلَانِ فَأَخَذَا بِضَبْعَيَّ فَأَتَيَابِيْ جَبَلاً وَعْرًا فَقَالَا: اصْعَدْ فَقُلْتُ: إِنِّيْ لَا أُطِيْقُهُ، فَقَالَا: إِنَّا سَنُسَهِّلُهُ لَكَ فَصَعِدْتُ حَتَّى إِذَا كُنْتُ فِيْ سَوَاءِ الْجَبَلِ إِذَا بِأَصْوَاتٍ شَدِيْدَةٍ، قُلْتُ: مَا هٰذِهِ الْأَصْوَاتُ؟ قَالُوْا: هٰذَا عَوَاءُ أَهْلِ النَّارِ، ثُمَّ انْطَلَقَ بِيْ فَإِذَا أَنَا بِقَوْمٍ مُعَلَّقِيْنَ بِعَرَاقِيْبِهِمْ مُشَقَّقَةٍ أَشْدَاقُهُمْ تَسِيْلُ أَشْدَاقُهُمْ دَمًا، قَالَ قُلْتُ: مَنْ هٰؤُلَاءِ؟ قَالَ: الَّذِيْنَ يُفْطِرُوْنَ قَبْلَ تَحِلَّةِ صَوْمِهِمْ ......"** . الحديث رواه ابن خزيمة وابن حبان (صحيح)

దైవప్రవక్త (సల్లం) ఇలా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అబూ ఉమామా బాహిలీ (రజి) తెలియజేశారు : నేను నిద్రపోతుండగా నా దగ్గరికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. వారిరువురూ నా భుజాలు పట్టుకొని నన్ను ఓ కొండ దగ్గరికి తీసుకొని వెళ్ళి, "ఈ కొండెక్కండి" అని అన్నారు. ఆ కొండ ఎక్కటం చాలా కష్టం. అందుకని 'నేను ఎక్కలేను' అన్నాను. అందుకు వారు "మేము మీకు సౌలభ్యాన్ని కలుగజేస్తాం ఎక్కండి అన్నారు". అప్పుడు నేను (కాస్త ధైర్యం తెచ్చుకొని) కొండ పైకెక్కి శిఖరం వరకూ చేరుకున్నాను. అక్కడ ఏవో భయంకరమైన అరుపులు, ఆర్తనాదాలు వినిపించ సాగాయి. నేను వారిద్దరితో

★ *అల్బానీగారి సహీహ్ అత్తర్గీబ్ వత్తర్హీబ్ మొదటి సంపుటి 985వ హదీసు*

https://teluguislam.net



"ఈ అరుపులు ఏమిటీ?" అని అడిగాను. "ఇవి నరకవాసుల అరుపులు" అని చెప్పారు వారు. ఆ తర్వాత వారు నన్ను వెంటబెట్టుకొని ఇంకాస్త ముందుకు వెళ్ళారు. అక్కడ నేను కొంతమందిని చూశాను. వారు తలక్రిందులుగా వ్రేలాడబడి ఉన్నారు. వారి ముఖాలు చీల్చబడి ఉన్నాయి. వాటి నుండి రక్తం కారుతూ ఉంది. "వీళ్ళెవరు?" అని అడిగాను. దానికి ఆ ఇద్దరు వ్యక్తులు సమాధానమిస్తూ; "వీళ్ల వేళకు ముందే ఉపవాసాన్ని విరమించుకునేవారు" అని చెప్పారు. (ఇబ్నెఖుజైమ్మా, ఇబ్నెహిబ్బాన్-సహీహ్)★

★ అల్‌బానీగారి సహీహ్ అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ మొదటి సంపుటి 995వ హదీసు

https://teluguislam.net



# దివ్యఖురాన్‌లో ఉపవాసాల ప్రస్తావన

**13వ అంశం:** ఉపవాసం, ఐదు ఇస్లామీయ విధుల్లోని ఒక విధి.

**14వ అంశం:** ఉపవాసం పూర్వపు సమాజాలపై కూడా విధిగా ఉండేది.

**15వ అంశం:** పాపాలకు దూరంగా ఉండి మంచి పనులు చేసేందుకు శిక్షణ నివ్వటమే ఉపవాసాల లక్ష్యం.

﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِينَ مِن قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴾ (١٨٣:٢)

విశ్వసించిన ఓ ప్రజలారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది. ఇది మీకు పూర్వం ప్రవక్తలను అనుసరించే వారికి కూడా విధించబడింది. దీని ద్వారా మీలో భయభక్తులు జనిస్తాయని ఆశించబడుతుంది. *( అల్‌బఖర:183 )*

**16వ అంశం :** రమజాన్ నెలలో బ్రతికుండే ప్రతి ముస్లిం ఆ నెల సాంతం ఉపవాసం పాటించటం విధి

**17వ అంశం :** ప్రయాణీకులకు, వ్యాధిగ్రస్తులకు ఉపవాసం విషయంలో రాయితీ ఉంది. అయితే వారు ఆ ఉపవాసాలను రమజాన్ తర్వాత తప్పకుండా పూర్తి చేసుకోవాలి.

**18వ అంశం:** వ్యాధిగ్రస్తులు, ప్రయాణీకులు ఉపవాసం పాటించనందుకు ఎలాంటి పరిహారం చెల్లించనవసరం లేదు.

**19వ అంశం:** రమజాన్ మాసం ప్రత్యేక దైవారాధన, దైవస్తోత్రం చేయవలసిన మాసం

﴿ شَهْرُ رَمَضَانَ الَّذِي أُنزِلَ فِيهِ الْقُرْآنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنَاتٍ مِّنَ الْهُدَىٰ وَالْفُرْقَانِ فَمَن شَهِدَ مِنكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ وَمَن كَانَ مَرِيضًا أَوْ عَلَىٰ سَفَرٍ فَعِدَّةٌ مِّنْ أَيَّامٍ أُخَرَ يُرِيدُ اللَّهُ بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيدُ بِكُمُ الْعُسْرَ وَلِتُكْمِلُوا الْعِدَّةَ وَلِتُكَبِّرُوا اللَّهَ عَلَىٰ مَا هَدَاكُمْ وَلَعَلَّكُمْ تَشْكُرُونَ ﴾ (١٨٥:٢)

పవిత్ర ఖురాను అవతరించిన నెల రమజాన్ నెల. ఈ గ్రంథం మానవులందరికీ మార్గదర్శకం. రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు ఇందులో ఉన్నాయి. కనుక ఇక నుండి ఎవరయితే రమజాన్ నెలను చూస్తారో వారు ఆ

https://teluguislam.net

https://teluguislam.net



నెల సాంతం ఉపవాసం పాటించాలి. అయితే వ్యాధిగ్రస్తులయిన వారు లేదా ప్రయాణంలో ఉన్నవారు ఆ ఉపవాస దినాలను వేరే దినాలలో పూర్తి చేసుకోవచ్చు. అల్లాహ్ మీకు సౌలభ్యం కలుగజేయాలనే అభిలషిస్తున్నాడు. మిమ్మల్ని కష్టపెట్టాలనే తలంపు ఆయనకు లేదు. మీరు ఉపవాస దినాల సంఖ్యను పూర్తి చేయగలగటానికి అల్లాహ్ మీకు ప్రసాదించిన మహోపదేశానికి మీరు అల్లాహ్ ఔన్నత్యాన్ని కొనియాడటానికీ, ఆయనకు మీరు కృతజ్ఞతలు తెలుపుకోవటానికీ ఈ పద్ధతి తెలుపబడుతోంది. *(అల్‌బఖర:185)*

**20వ అంశం :** రమజాన్ మాసంలో రాత్రిపూట భార్యతో సంభోగించటం ధర్మ సమ్మతమే

**21వ అంశం :** ఇఫ్తార్ నుండి ఉషోదయం వరకు ఉపవాసానికి సంబంధించిన ఆంక్షలేవీ వర్తించవు

**22వ అంశం :** ఏతెకాఫ్ పాటించినప్పుడు రాత్రిపూట భార్యతో సంభోగించ రాదు.

﴿ أُحِلَّ لَكُمْ لَيْلَةَ الصِّيَامِ الرَّفَثُ إِلَىٰ نِسَائِكُمْ هُنَّ لِبَاسٌ لَّكُمْ وَأَنتُمْ لِبَاسٌ لَّهُنَّ
عَلِمَ اللَّهُ أَنَّكُمْ كُنتُمْ تَخْتَانُونَ أَنفُسَكُمْ فَتَابَ عَلَيْكُمْ وَعَفَا عَنكُمْ فَالْآنَ بَاشِرُوهُنَّ
وَابْتَغُوا مَا كَتَبَ اللَّهُ لَكُمْ وَكُلُوا وَاشْرَبُوا حَتَّىٰ يَتَبَيَّنَ لَكُمُ الْخَيْطُ الْأَبْيَضُ مِنَ
الْخَيْطِ الْأَسْوَدِ مِنَ الْفَجْرِ ثُمَّ أَتِمُّوا الصِّيَامَ إِلَى اللَّيْلِ وَلَا تُبَاشِرُوهُنَّ وَأَنتُمْ
عَاكِفُونَ فِي الْمَسَاجِدِ تِلْكَ حُدُودُ اللَّهِ فَلَا تَقْرَبُوهَا كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ آيَاتِهِ
لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَّقُونَ ﴾ (٢-١٨٧)

ఉపవాస కాలంలో రాత్రి సమయాలలో మీరు మీ భార్యల వద్దకు పోవటం మీ కొరకు ధర్మసమ్మతం చెయ్యబడింది. వారు మీకు దుస్తులు, మీరు వారికి దుస్తులు. మీరు రహస్యంగా ఆత్మద్రోహానికి పాల్పడుతున్నారనే విషయం అల్లాహ్‌కు తెలిసిపోయింది. అయినప్పటికీ ఆయన మీ అపరాధాన్ని క్షమించాడు, మిమ్మల్ని మన్నించాడు. ఇక నుండి మీరు మీ భార్యలతో సంభోగం చేయవచ్చు. అల్లాహ్ మీ కొరకు ధర్మసమ్మతం చేసిన సుఖానుభవాన్ని పొందండి. ఇంకా రాత్రి నలుపు రేఖల నుండి ఉషోదయపు ధవళరేఖలు ప్రస్ఫుటమయ్యే వరకు, మీరు తినండి, త్రాగండి. ఆ తర్వాత వీటన్నింటినీ త్యజించి చీకటి పడే వరకు మీ ఉపవాసం పూర్తి చెయ్యండి. కాని మస్జిదులలో "ఏతెకాఫ్" పాటించేటప్పుడు మీరు మీ భార్యలతో సంభోగించకండి. ఇవి అల్లాహ్ ఏర్పరచిన హద్దులు. వీటి దరిదాపులకు కూడా పోకండి. ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను ప్రజలకు స్పష్టం చేస్తాడు. తప్పుడు మార్గాల నుండి వారు తమను తాము రక్షించుకుంటారని ఆశించ బడుతోంది. *(అల్‌బఖర : 187)*

https://teluguislam.net

https://teluguislam.net



# నెలవంక దర్శనం

**23వ అంశం :** రమజాన్ నెలవంకను చూసి ఉపవాసవ్రతం ప్రారంభించాలి.

**24వ అంశం :** ఒకవేళ షాబాన్ నెల 29వ తేదీన ఆకాశం మేఘావృతమై ఉండి నెలవంక కనిపించకపోతే షాబాన్ మాసపు 30 రోజులు పూర్తి చేసుకోవాలి. అలాగే రమజాన్ మాసపు 29వ తేదీన ఆకాశం మేఘావృతమై ఉంటే రమజాన్ మాసపు 30 రోజులూ పూర్తి చేసుకోవాలి.

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنهُمَا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ "لَا تَصُوْمُوْا حَتّٰى تَرَوُا الْهِلَالَ وَلَا تُفْطِرُوْا حَتّٰى تَرَوْهُ فَإِنْ غُمَّ عَلَيْكُمْ فَاقْدُرُوْا لَهُ" متفق عليه[1]

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు : నెలవంకను చూడనంత వరకూ ఉపవాసాలు ప్రారంభించకండి. అలాగే (షవ్వాల్) నెలవంకను చూడనంత వరకూ ఉపవాసాలు ముగించకండి. ఒకవేళ ఆకాశం మేఘావృతమై ఉంటే ఆ నెల ముప్పై రోజులుగా లెక్కించుకోండి. (బుఖారీ-ముస్లిం)[1]

**25వ అంశం :** ఒక ముస్లిం వ్యక్తి సాక్ష్యంతో ఉపవాసాలు ప్రారంభించవచ్చు.

وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنهُمَا قَالَ: تَرَآى النَّاسُ الْهِلَالَ فَأَخْبَرْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِنِّي رَأَيْتُهُ فَصَامَ وَأَمَرَ النَّاسَ بِصِيَامِهِ. رواه ابوداود[2] (صحيح)

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: ప్రజలు నెలవంకను చూశారు. నేను దైవప్రవక్త (సల్లం)తో "నేను కూడా నెలవంకను చూశాన"ని చెప్పాను. అప్పుడు దైవప్రవక్త (సల్లం) స్వయంగా ఉపవాసం ఉండటమే గాక ప్రజల్ని కూడా ఉపవాసం పాటించమని ఆదేశించారు. (అబూదావూద్-సహీహ్)[2]

**26వ అంశం :** రమజాన్ మాసపు ఒకటో తేదీన చంద్రుడు చిన్నగా లేక పెద్దగా కనిపించినంత మాత్రాన సందేహంలో పడిపోరాదు.

عَنْ أَبِي الْبُخْتَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: خَرَجْنَا لِلْعُمْرَةِ فَلَمَّا نَزَلْنَا بِبَطْنِ نَخْلَةَ تَرَاءَيْنَا الْهِلَالَ، فَقَالَ بَعْضُ الْقَوْمِ: هُوَ ابْنُ ثَلَاثٍ، وَقَالَ بَعْضُ الْقَوْمِ: هُوَ ابْنُ لَيْلَتَيْنِ، قَالَ: فَلَقِيْنَا ابْنَ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنهُمَا فَقُلْنَا: إِنَّا رَأَيْنَا الْهِلَالَ، فَقَالَ بَعْضُ الْقَوْمِ: هُوَ ابْنُ ثَلَاثٍ، وَقَالَ بَعْضُ الْقَوْمِ هُوَ ابْنُ لَيْلَتَيْنِ، فَقَالَ: أَيَّ لَيْلَةٍ رَأَيْتُمُوْهُ؟ قَالَ قُلْنَا: لَيْلَةَ كَذَا وَكَذَا، فَقَالَ ابْنِ عَبَّاسٍ رَضِىَ اللهُ عَنْهُ إِنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: إِنَّ اللهَ مَدَّهُ لِلرُّوْيَةِ فَهُوَ لِلَيْلَةٍ رَأَيْتُمُوْهُ. رواه مسلم[1]

---

1) అల్లూలు వల్ మర్జాన్, మొదటి సంపుటి 653వ హదీసు

2) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2052వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ అబుల్ బుఖ్తరీ (రజి) కథనం : మేమొకసారి ఉమ్రా చేసే ఉద్దేశ్యంతో (మదీనా నుండి బయలుదేరాం. మేము నఖ్లా ప్రాంతానికి చేరుకున్నప్పుడు మా అందరికీ నెలవంక దర్శనమిచ్చింది. దాన్ని చూసి కొంతమంది "ఇది మూడో రోజు నెలవంక లాగుంది (అందుకే పెద్దదిగా కనిపిస్తుంది)" అని అన్నారు. మరి కొంతమంది "కాదు, రెండో రాత్రి నెలవంక లాగుంది" అని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత మేము ఇబ్నె అబ్బాస్ (రజి)ని కలుసుకున్నప్పుడు (ఈ విషయం ఆయన ముందుంచాం.) "మేము నెలవంకను చూశాం. మాలో కొందరు అది మూడ్రోజుల చంద్రుడు అనీ, మరికొందరు రెండ్రోజుల చంద్రుడు అని అభిప్రాయపడుతున్నారు. (దీని గురించి మీకేమయినా తెలిస్తే చెప్పండి)" అని ఆయన్ని అడిగాం. అందుకాయన మమ్మల్ని "మీరు ఏ రోజు రాత్రి చంద్రుడ్ని చూశారు?" అని ప్రశ్నించారు. మేము ఫలానా రాత్రి చూశామని చెప్పాం. అప్పుడాయన దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారని చెప్పారు : దేవుడు దాన్ని (అంటే నెలవంకను) మీకు కనపడటం కోసం పెద్దగా చేస్తాడు. కనుక మీరు ఏ రాత్రిన నెలవంకను చూశారో, అది ఆ రాత్రి నెలవంకే. (అందులో సందేహించాల్సిన విషయమేమీ లేదు). (ముస్లిం)[1]

**27వ అంశం : కొత్త నెలవంకను చూసినప్పుడు ఈ దుఆ పఠించటం సంప్రదాయం**

**عَنْ طَلْحَةَ بْنِ عُبَيْدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ إِذَا رَأَى الْهِلَالَ قَالَ: "اللّٰهُمَّ أَهِلَّهُ عَلَيْنَا بِالْيُمْنِ وَالْإِيْمَانِ وَالسَّلَامَةِ وَالْإِسْلَامِ، رَبِّيْ وَرَبُّكَ اللهُ". رواه الترمذي (صحيح)**

హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ (రజి)కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) నెలవంకను చూసినప్పుడు ఈ విధంగా ప్రార్థించేవారు :

"అల్లాహుమ్మ అహిల్లహూ అలైనా బిల్ యుమ్ని వల్ ఈమాని వస్సలామతి వల్ ఇస్లామి రబ్బీ వ రబ్బుకల్లాహ్"

దేవా! ఈ నెలవంకను మా కొరకు సుఖశాంతుల్ని, విశ్వాసాన్ని తెచ్చేదిగా చెయ్యి. (ఓ చంద్రరేఖా!) నాకూ నీకూ ప్రభువు - అల్లాహ్‌యే". *(తిర్మిజీ-సహీహ్)*[2]

**28వ అంశం :**

**నెలవంకను చూసి ఉపవాసం ప్రారంభించటంలో, అలాగే నెలవంకను చూసి ఉపవాసాలు ముగించటంలో చుట్టుప్రక్కల ప్రాంతాలను, పొరుగు దేశాలను అనుసరించాలి.**

---

*1) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం సంక్షిప్తం 577వ హదీసు*

*2) అల్‌బానీ గారి సహీహ్ సుననె తిర్మిజీ, మూడో సంపుటి 2745వ హదీసు.*

https://teluguislam.net



**29వ అంశం :** రమజాన్ మాసంలో ఒక దేశం నుండి మరొక దేశానికి ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు దేశాంతరంలో ప్రయాణీకుని ఉపవాసాల సంఖ్య రమజాన్ మాసపు ఉపవాసాల సంఖ్య కంటే మించి పోతున్నట్లయితే అదనపు ఉపవాసాలను వదలి వేయాలి లేదా నఫిల్ ఉపవాసాల సంకల్పంతో పాటించాలి. ఒకవేళ ఉపవాసాల సంఖ్య తగ్గినట్లయితే పండుగ తర్వాత మిగతా ఉపవాసాలను పూర్తి చేసుకోవాలి.

عَنْ كُرَيْبٍ مَوْلَى ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ أُمَّ الْفَضْلِ بَعَثَتْهُ إِلَى مُعَاوِيَةَ بِالشَّامِ، فَقَالَ: فَقَدِمْتُ الشَّامَ، فَقَضَيْتُ حَاجَتَهَا وَاسْتُهِلَّ عَلَيَّ رَمَضَانُ وَأَنَا بِالشَّامِ، فَرَأَيْتُ الْهِلَالَ لَيْلَةَ الْجُمُعَةِ ثُمَّ قَدِمْتُ الْمَدِيْنَةَ فِيْ آخِرِ الشَّهْرِ فَسَأَلَنِيْ عَبْدُ اللهِ بْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا ثُمَّ ذَكَرَ الْهِلَالَ فَقَالَ: مَتَى رَأَيْتُمُ الْهِلَالَ؟ فَقُلْتُ: رَأَيْنَاهُ لَيْلَةَ الْجُمُعَةِ، فَقَالَ: أَنْتَ رَأَيْتَهُ؟ قُلْتُ: نَعَمْ! وَرَآهُ النَّاسُ وَصَامُوْا وَصَامَ مَعَهُ مُعَاوِيَةُ فَقَالَ: لَكِنَّا رَأَيْنَاهُ لَيْلَةَ السَّبْتِ فَلَا نَزَالُ نَصُوْمُ حَتَّى نُكْمِلَ ثَلَاثِيْنَ أَوْنَرَاهُ فَقُلْتُ أَفَلَا تَكْتَفِيْ بِرُؤْيَةِ مُعَاوِيَةَ وَصِيَامِهِ؟ فَقَالَ لَا هٰكَذَا أَمَرَنَا رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ. رواه احمد و مسلم وابوداؤد والنسائی

(ఇబ్నె అబ్బాస్ (రజి) గారి బానిస అయిన) హజ్రత్ కురైబ్ (రజి) కథనం: (ఇబ్నె అబ్బాస్ (రజి) గారి భార్య) ఉమ్మె ఫజల్ (రజి.అన్హా) నన్ను (ఏదో పని మీద) సిరియాలో ఉండే ముఆవియా (రజి) దగ్గరికి పంపారు. నేను సిరియా వెళ్ళి ఆమె పని పూర్తి చేశాను. నేను సిరియాలో ఉండగానే రమజాన్ మాసపు చంద్రుడు కనిపించాడు. నేను స్వయంగా జుమా నాటి రాత్రి నెలవంకను చూశాను. ఆ తర్వాత రమజాన్ నెల చివర్లో నేను అక్కణ్ణుంచి (మదీనాకు) తిరిగి వచ్చేశాను. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) నన్ను నెలవంక సాక్షాత్కారం గురించి అడుగుతూ, "మీరక్కడ నెలవంక ఎప్పుడు చూశారు?" అని ప్రశ్నించారు. అందుకు నేను "మేము జుమానాటి రాత్రి నెలవంకను చూశాం" అని చెప్పాను. ఆయన మళ్ళీ అడిగారు, "నువ్వు కూడా చూశావా?" అని. దానికి నేను "ఔను! నేనొక్కణ్ణే కాదు, ఇంకా చాలామంది చూశారు. వారంతా ముఆవియా (రజి)తో పాటు (మరునాడు అంటే శనివారం నుండి) ఉపవాసం మొదలుపెట్టారు" అని చెప్పాను. అది విని ఆయన, "మాకయితే శనివారం రోజు నెలవంక కనిపించింది. కనుక ముప్పైరోజులు పూర్తయ్యేవరకూ లేదా మళ్ళీ నెలవంక కనిపించేంత వరకూ మేము ఆ లెక్క ప్రకారమే ఉపవాసాలు పాటిస్తాం' ' అని అన్నారు. అందుకు నేను సందేహపడుతూ, "అంటే మీరు ముఆవియా (రజి) నెలవంక దర్శనాన్ని, ఆయన ఉపవాసాన్ని పరిగణనలోకి తీసుకోరా?" అని అడిగాను.

https://teluguislam.net



అందుకాయన "తీసుకోము! ఎందుకంటే దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని ఇలాగే చేయమని ఆదేశించారు" అని చెప్పారు.

*(అహ్మద్, ముస్లిం, అబూదావూద్, నసాయి)*★

**30వ అంశం:** ఆకాశం మేఘావృతమై ఉండటం వల్ల చంద్రుడు కనిపించకుండా మరునాడు ఉపవాసం మొదలుపెట్టిన తర్వాత చంద్రుడు కనిపించాడని తెలిస్తే అప్పటికప్పుడు ఉపవాసాన్ని విరమించాలి.

వివరాల కోసం 178వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

---

★ *అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం సంక్షిప్తం - 578వ హదీసు*

https://teluguislam.net



# సంకల్పం (నియ్యత్) గురించిన వివరాలు

**31వ అంశం :** సంకల్పానికి అనుగుణంగా కర్మలకు ప్రతిఫలం లభిస్తుంది

عَنْ عُمَرَبْنِ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ: "إِنَّمَا الْأَعْمَالُ بِالنِّيَّاتِ وَإِنَّمَا لِكُلِّ امْرِىءٍ مَّانَوَى فَمَنْ كَانَتْ هِجْرَتُهُ إِلَى دُنْيَا يُصِيْبُهَا أَوْ إِلَى امْرَأَةٍ يَنْكِحُهَا فَهِجْرَتُهُ إِلَى مَا هَاجَرَ إِلَيْهِ" رواه البخاري[1]

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) తెలియజేశారు: ఆచరణలు సంకల్పంపై ఆధారపడి ఉంటాయి. ప్రతి మనిషికి అతను సంకల్పించుకున్నదే లభిస్తుంది. ఎవరయితే ప్రాపంచిక సంపదను కూడబెట్టుకోవటానికి లేదా ఏ స్త్రీనయినా వివాహమాడటానికి ప్రస్థానం (హిజ్రత్) చేస్తే అతను దాని కోసమే ప్రస్థానం చేసినట్లుగా పరిగణించబడుతుంది. *(బుఖారీ)*[1]

**32వ అంశం :** ఇతరులకు చూపించటం కోసం ఉపవాసముంటే షిర్క్ (బహు దైవారాధన)కు పాల్పడినట్లే.

عَنْ شَدَّادِ بْنِ أَوْسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ: مَنْ صَلَّى يُرَائِي فَقَدْ أَشْرَكَ وَمَنْ صَامَ يُرَائِي فَقَدْ أَشْرَكَ وَمَنْ تَصَدَّقَ يُرَائِي فَقَدْ أَشْرَكَ. رواه احمد[2] (حسن)

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ షద్దాద్ బిన్ ఔస్ (రజి) తెలియజేశారు : ప్రదర్శనాబుద్ధితో నమాజ్ చేసినవాడు బహుదైవారాధనకు ఒడిగట్టినట్లే. ప్రదర్శనాబుద్ధితో ఉపవాసమున్నవాడూ బహుదైవారాధనకు ఒడిగట్టినట్లే. అలాగే ప్రదర్శనాబుద్ధితో దానధర్మాలు చేసినవాడు కూడా బహుదైవారాధనకు ఒడిగట్టినట్లే. *(అహ్మద్-హసన్)*[2]

**33వ అంశం :** ఉపవాసం ఉంటున్నానని మనసులో అనుకోవటమే సంకల్పం. పోతే నేడు బహుళ ప్రచారంలో ఉన్న "వ బిసౌమి గదిన్ నవైతు" లాంటి పదాలన్నీ నిరాధారమైనవే.

---

1) *జుబైదీగారి సహీహ్ బుఖారీ సంక్షిప్తం -1వ హదీసు*

2) *షైఖ్ ముహియుద్దీన్ గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ గ్రంథం మొదటి సంపుటి 43వ హదీసు*

https://teluguislam.net



**34వ అంశం:** విధి (ఫర్జ్) ఉపవాసానికి సంబంధించి ఉషోదయానికి పూర్వమే సంకల్పం చేసుకోవటం అవసరం

**عَنْ حَفْصَةَ رَضِيَ اللهُ عَنهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: "مَنْ لَّمْ يَجْمَعِ الصِّيَامَ قَبْلَ الْفَجْرِ فَلاَ صِيَامَ لَـهُ". رواه ابوداؤد والترمذى**[1]

హజ్రత్ హఫ్సా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఉషోదయానికి పూర్వం ఉపవాసం ఉంటున్నామని సంకల్పించుకోని వారి ఉపవాసం నెరవేరదు. (అబూదావూద్, తిర్మిజీ)[1]

**35వ అంశం :** నఫిల్ ఉపవాసాల సంకల్పం పగటిపూట సూర్యుడు నెత్తి నుండి వాలకముందు ఎప్పుడైనా చేసుకోవచ్చు.

**36వ అంశం:** నఫిల్ ఉపవాసాన్ని ఎప్పుడైనా, ఏ కారణం చేతనయినా విరమించ వచ్చు

**عَنْ عَائِشَةَ أُمِّ الْمُؤْمِنِيْنَ رَضِيَ اللهُ عَنهَا قَالَتْ: دَخَلَ عَلَي النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ ذَاتَ يَوْمٍ، فَقَالَ: هَلْ عِنْدَكُمْ شَيْءٌ؟ فَقُلْنَا: لاَ. قَالَ: فَإِنِّي إِذَنْ صَائِمٌ، ثُمَّ أَتَانَا يَوْمًا آخَرَ فَقُلْنَا يَارَسُوْلَ اللهِ! أُهْدِيَ لَنَا حَيْسٌ فَقَالَ: أَرِنِيْهِ فَلَقَدْ أَصْبَحْتُ صَائِمًا فَأَكَلَ. رواه مسلم**[2]

విశ్వాసుల మాతృమూర్తి హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : ఒకరోజు దైవప్రవక్త (సల్లం) మా ఇంటికొచ్చి "మీ దగ్గర (తినడానికి) ఏమయినా ఉందా?" అని అడిగారు. మేము ఏమీలేదని చెప్పాం. అందుకాయన, "సరే, అయితే నేను ఈ రోజు ఉపవాసం ఉంటాను" అని అన్నారు. అలాగే మరో రోజు ఆయన మా ఇంటికొచ్చినప్పుడు మేము "దైవప్రవక్తా! మనకు హల్వా కానుకగా వచ్చింది" అని చెప్పాం. అది విని ఆయన (ఆతురతతో) "ఏదీ, ఇలా తీసుకురండి, నేను ప్రొద్దున్నుంచి ఉపవాసంతో ఉన్నాను" అంటూ దాన్ని తీసుకొని తిన్నారు. *(ముస్లిం)*[2]

---

*1) అల్‌బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 583వ హదీసు*

*2) అల్‌బానీగారి సహీహ్ ముస్లిం సంక్షిప్తం 630వ హదీసు*

https://teluguislam.net



# సహ్‌రీ మరియు ఇఫ్తార్

**37వ అంశం :** సహ్‌రీ భుజించటంలో శుభం ఉంది.

**38వ అంశం :** నిద్ర మేల్కొన్న తర్వాత ఉద్దేశ్యపూర్వకంగా సహ్‌రీ భోజనం వదలి పెట్టకూడదు

عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: " تَسَحَّرُوْا فَإِنَّ فِي السُّحُوْرِ بَرَكَةً ". متفق عليه[1]

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: సహ్‌రీ భుజించండి. నిశ్చయంగా సహ్‌రీ భోజనంలో శుభం ఉంది. *(బుఖారీ-ముస్లిం)*[1]

**39వ అంశం :** రమజాన్ మాసంలో ఫజ్ర్ అజాన్‌కు ముందు సహ్‌రీ కోసం అజాన్ ఇవ్వటం సంప్రదాయం

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّ بِلَالًا كَانَ يُؤَذِّنُ بِلَيْلٍ، فَقَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: "كُلُوْا وَاشْرَبُوْا حَتّٰى يُؤَذِّنَ ابْنُ أُمِّ مَكْتُوْمٍ فَإِنَّهُ لَا يُؤَذِّنُ حَتّٰى يَطْلُعَ الْفَجْرُ". متفق عليه[2]

హజ్రత్ ఆయిషా (రజి అన్హా) కథనం : హజ్రత్ బిలాల్ (రజి) రాత్రి మిగిలుండగానే అజాన్ ఇచ్చేసేవారు. అందుకే దైవప్రవక్త (సల్లం) "ఇబ్నె ఉమ్మె మక్తూమ్ అజాన్ ఇచ్చేవరకూ (నిస్సంకోచంగా) తినండి, త్రాగండి. ఎందుకంటే ఉషోదయం అయితేగాని ఆయన అజాన్ ఇవ్వరు" అని ఉపదేశించారు. *(బుఖారీ-ముస్లిం)*[2]

**40వ అంశం :** ఇఫ్తార్‌లో త్వరపడటం, ఆలస్యంగా సహ్‌రీ చేయుటం దైవప్రవక్తల విధానం.

عَنْ أَبِي الدَّرْدَاءِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ ثَلَاثٌ مِنْ أَخْلَاقِ النُّبُوَّةِ تَعْجِيْلُ الْإِفْطَارِ وَتَاخِيْرُ السُّحُوْرِ وَوَضْعُ الْيَمِيْنِ عَلَى الشِّمَالِ فِي الصَّلَاةِ. رواه الطبراني[3] (صحيح)

హజ్రత్ అబుదర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: (1) త్వరగా ఇఫ్తార్ (ఉపవాస విరమణ) చేయటం (2) ఆలస్యంగా సహ్‌రీ భుజించటం (3) నమాజులో ఎడమ చేతిమీద కుడిచేయి పెట్టుకోవటం- ఈ మూడూ దైవప్రవక్తల నడవడికలు. *(తబ్రానీ-సహీహ్)*[3]

---

1) *అల్లులు వల్ మర్జాన్ మొదటి సంపుటి 665వ హదీసు*

2) *అల్లులు వల్ మర్జాన్ మొదటి సంపుటి 663వ హదీసు*

3) *అల్‌బానీగారి సహీహ్ జామే సగీర్ మూడోభాగం 3034వ హదీసు*

**41వ అంశం :** సహ్‌రీ తిన్నప్పుడు అజాన్ మొదలయితే వెంటనే అన్నం వదలి పెట్టకుండా త్వరత్వరగా తినేయాలి

عَنْ أَبِى هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (إِذَاسَمِعَ أَحَدُكُمُ النِّدَاءَ وَالْإِنَاءُ عَلَى يَدِهِ فَلَا يَضَعْهُ حَتَّى يَقْضِىَ حَاجَتَهُ مِنْهُ)

رواه أبوداود[2] (حسن)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : పానీయ పాత్ర చేత్తో పట్టుకొని (తాగుతూ) ఉన్నప్పుడే అజాన్ మొదలయితే వెంటనే దాన్ని వదలిపెట్టనక్కర్లేదు. అవసరాన్ని పూర్తి చేసుకున్న తర్వాతే వదలిపెట్టాలి.

(అబూదావూద్-హసన్)[1]

**42వ అంశం :** సూర్యుడు అస్తమించిన తర్వాతే ఉపవాసాన్ని విరమించాలి (ఇఫ్తార్ చేయాలి)

عَنْ عُمَرَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: (إِذَا أَقْبَلَ اللَّيْلُ مِنْ هٰهُنَا وَأَدْبَرَ النَّهَارُ مِنْ هٰهُنَا وَغَرَبَتِ الشَّمْسُ فَقَدْ أَفْطَرَ الصَّائِمُ) متفق عليه[1]

హజ్రత్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఇటు నుంచి రాత్రి కమ్ముకొని వచ్చి, పగలు అటువైపు వెళ్ళిపోయి సూర్యుడు అస్తమించగానే ఉపవాసి తన ఉపవాసాన్ని విరమించుకోవాలి. (బుఖారీ-ముస్లిం)[2]

గమనిక : విమానంలో ప్రయాణం చేస్తున్నప్పుడు ఇఫ్తార్ సమయానికి ఇంకా పదిహేను నిముషాలే ఉన్నా, విమానం ఎగురుతున్న ఎత్తులో ఉన్నవారికి సూర్యుడు ఒక గంట తర్వాత అస్తమించే సూచనలున్నప్పుడు విమానంలో ఉన్నవారు ఒక గంట తర్వాత (అంటే సూర్యాస్తమయం తర్వాతే) ఉపవాసం విరమించాలి. అదే విధంగా సహ్‌రీ సమయాన్ని కూడా సమకాలీన పరిస్థితి, ప్రదేశానికనుగుణంగానే నిర్ణయించటం జరుగుతుంది. వాస్తవం దేవునికే బాగా తెలుసు.

**43వ అంశం :** ఖర్జూర పండ్లు లేదా ఎండు ఖర్జూర్లు లేదా నీళ్లతో ఇఫ్తార్ చేయుటం సంప్రదాయం

**44వ అంశం :** ఉప్పుతో ఇఫ్తార్ చేయటం దైవప్రవక్త విధానం కాదు

---

*1) అల్‌బానీగారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2060వ హదీసు*

*2) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 668వ హదీసు*

https://teluguislam.net



عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُفْطِرُ عَلَى رُطَبَاتٍ قَبْلَ أَنْ يُصَلِّيَ فَإِنْ لَمْ تَكُنْ رُطَبَاتٍ فَعَلَى تَمَرَاتٌ فَإِنْ لَمْ تَكُنْ حَسَا حَسَوَاتٍ مِنْ مَاءٍ. رواه أبوداود والترمذي[2] (حسن)

హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) (మగ్రిబ్) నమాజుకు ముందు ఖర్జూర పండ్లతో ఉపవాసాన్ని విరమించేవారు. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించకపోతే ఎండు ఖర్జూర్లతో విరమించేవారు. అవీ లభించని పక్షంలో కాసిన్ని నీళ్లతో ఉపవాసం విరమించే వారు. (అబూదావూద్, తిర్మిజీ-హసన్)[1]

**45వ అంశం:** ఉపవాస విరమణ సమయంలో ఈ క్రింది విధంగా ప్రార్థించటం సంప్రదాయం

عَنْ مُعَاذِ بْنِ زُهْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: إِنَّ النَّبِيَّ ﷺ كَانَ إِذَا أَفْطَرَ قَالَ: اَللّٰهُمَّ لَكَ صُمْتُ وَعَلٰى رِزْقِكَ أَفْطَرْتُ. رَوَاهُ أَبُوْدَاوُدَ.

1) హజ్రత్ ముఆజ్ బిన్ జుహరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఉపవాస విరమణ సమయంలో ఈ విధంగా పలికేవారు : اَللّٰهُمَّ لَكَ صُمْتُ وَعَلٰى رِزْقِكَ أَفْطَرْتُ

"అల్లాహుమ్మ లకాసుంతు వఅలా రిజ్ఖిక అఫ్తర్తు"

ఓ అల్లా నేను నీ కొరకు ఉపవాసం వున్నాను మరియు నీవు సమకూర్చిన ఆహారంతోనే ఉపవాసాన్ని విరమిస్తున్నాను. (అబూదావూద్ - హసన్)[2]

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا أَفْطَرَ قَالَ: (ذَهَبَ الظَّمَأُ وَابْتَلَّتِ الْعُرُوْقُ وَثَبَتَ الْأَجْرُ إِنْ شَآءَ اللهُ). رواه أبوداود[1] (حسن)

2) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఉపవాస విరమణ సమయంలో ఈ విధంగా పలికేవారు :

"జహబజ్జమ్వు వబ్తల్లతిల్ ఉరూఖు వ సబ్బతిల్ అజ్రు ఇన్షాఅల్లాహ్"

దాహం తీరింది, నరాలు తడి ఆరగించాయి. దైవం తలిస్తే పుణ్యం కూడా ఖాయమే. (అబూదావూద్-హసన్)[3]

**46వ అంశం :** ఇఫ్తార్ చేయించేవారికి ఇఫ్తార్ చేసినవారికి లభించినంత పుణ్యం లభిస్తుంది

---

1) అల్బానీ గారి సహీహ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2065వ హదీసు
2) అల్బానీ గారి మిష్కాతుల్ మసాబీహ్ 1994వ హదీసు
3) అల్బానీ గారి సహీహ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2066వ హదీసు

https://teluguislam.net



عَنْ زَيْدِ بْنِ خَالِدِ الْجُهَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ فَطَّرَ صَائِمًا كَانَ لَهُ مِثْلُ أَجْرِهِ غَيْرَ أَنَّهُ لَا يَنْقُصُ مِنْ أَجْرِ الصَّائِمِ شَيْئًا.

رواه الترمذی[1] (صحیح)

హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ జుహనీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఉపవాసికి ఇఫ్తార్ చేయించినవారికి కూడా ఉపవాసికి లభించినంత పుణ్యం లభిస్తుంది. దానివల్ల ఉపవాసి పుణ్యంలో ఎలాంటి లోటూ రాదు.

(తిర్మిజీ-సహీహ్)[1]

**47వ అంశం :** ఇఫ్తార్ చేయించిన వారిని ఈ క్రింది విధంగా దీవించాలి

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا أَفْطَرَ عِنْدَ قَوْمٍ قَالَ: أَفْطَرَ عِنْدَكُمُ الصَّائِمُوْنَ وَأَكَلَ طَعَامَكُمُ الْأَبْرَارُ وَتَنَزَّلَتْ عَلَيْكُمُ الْمَلَائِكَةُ. رواه احمد[2] (صحیح)

హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఎవరి దగ్గరయినా ఇఫ్తార్ (ఉపవాస విరమణ) చేస్తే వారిని ఈ విధంగా దీవించేవారు.

"అఫ్తర ఇందకు ముస్సాయిమూన వ అకల తఆమకుముల్
అబ్రారు వ తనజ్జలత్ అలైకుముల్ మలాయికతు".

ఉపవాసులు మీ ఇంట్లో ఉపవాసాన్ని విరమించారు. సజ్జనులు మీ భోజనం తిన్నారు. దైవదూతలు మీ కోసం కారుణ్య ప్రార్థనలు చేయుదురు గాక!

(అహ్మద్-సహీహ్)[2]

---

1) అల్‌బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 647వ హదీసు

2) అల్‌బానీగారి సహీహ్ జామే సగీర్ నాల్గో సంపుటి 4553వ హదీసు

https://teluguislam.net



# తరావీహ్ నమాజు

**48వ అంశం:** తరావీహ్ నమాజు గతంలో జరిగిన చిన్నపాటి పాపాల మన్నింపుకు దోహదపడుతుంది.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَنْ قَامَ رَمَضَانَ إِيمَانًا إِحْتِسَابًا غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ رواه البخاري[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే రమజాన్ మాసంలో విశ్వాసంతో, పుణ్యాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో (నఫిల్) నమాజులు చేస్తాడో అతని వెనకటి పాపాలన్నీ మన్నించ బడతాయి. (బుఖారీ)[1]

**49వ అంశం:** ఖియామె రమజాన్ లేక తరావీహ్ నమాజులనేవి ఇతర నెల ల్లోని తహజ్జుద్ లేక ఖియాముల్లైల్‌కు మారుపేర్లు

**50వ అంశం:** నమాజె తరావీహ్ (లేక తహజ్జుద్)లో మస్నూన్ రకాతులు ఎనిమిది మాత్రమే, మస్నూన్ కాని (నఫిల్) రకాతులకు ఓ పరిమితి అంటూ లేదు, అవి ఎన్నయినా చేసుకోవచ్చు!

عَنْ أَبِي سَلَمَةَ بْنِ عَبْدِ الرَّحْمٰنِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَأَلَ عَائِشَةَ؟ كَيْفَ كَانَتْ صَلَاةُ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِي رَمَضَانَ؟ فَقَالَتْ: مَا كَانَ يَزِيدُ فِي رَمَضَانَ وَلَا فِي غَيْرِهِ عَلَى إِحْدَى عَشَرَةَ رَكْعَةً يُصَلِّي أَرْبَعًا فَلَا تَسْأَلْ عَنْ حُسْنِهِنَّ وَطُوْلِهِنَّ ثُمَّ يُصَلِّي أَرْبَعًا فَلَا تَسْأَلْ عَنْ حُسْنِهِنَّ وَطُوْلِهِنَّ ثُمَّ يُصَلِّي ثَلَاثًا متفق عليه[2]

హజ్రత్ అబూ సల్మా బిన్ అబ్దుర్రహ్మాన్ (రజి) ఆయిషా (రజి. అన్హా)ను "రమజాన్ నెలలో రాత్రిపూట దైవప్రవక్త (సల్లం) ఎన్ని రకాతుల నమాజు చేసేవారు?" అని అడిగారు. అందుకామె సమాధానమిస్తూ, "దైవప్రవక్త (సల్లం) రమజాన్‌లో గాని, ఇతర నెలల్లో గాని రాత్రిపూట నమాజు పదకొండు రకాతుల కంటే ఎక్కువ చేసేవారు కాదు. ముందు నాలుగు రకాతులు చేసేవారు. వాటిని చెప్పలేనంత సుదీర్ఘంగా, చక్కగా నెరవేర్చేవారు. తర్వాత మళ్ళీ నాలుగు రకాతులు చెప్పలేనంత సుదీర్ఘంగా, సుందరంగా చేసేవారు. తర్వాత (చివర్లో) మూడు రకాతులు విత్ర్ చేసుకునేవారు. (బుఖారీ-ముస్లిం)[2]

1) జుబైదీగారి సహీహ్ బుఖారీ సంక్షిప్తం 35వ హదీసు

2) అల్లూలు వల్ మర్జాన్, మొదటి సంపుటి 426వ హదీసు

https://teluguislam.net



**51వ అంశం:** తరావీహ్ నమాజు సమయం ఇషా తర్వాత నుండి ఉషోదయం వరకూ ఉంటుంది

**52వ అంశం :** తరావీహ్ నమాజు రెండేసి రకాతుల చొప్పున చేయటం శ్రేష్ఠమైన పద్ధతి

**53వ అంశం:** ఒకే ఒక రకాత్ విత్ర్ నమాజ్ చేయటం కూడా మస్నూన్ పద్ధతే.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يُصَلِّيَ فِيمَا بَيْنَ أَنْ يَّفْرُغَ مِنْ صَلاةِ الْعِشَاءِ إِلَى الْفَجْرِ إِحْدَى عَشْرَةَ رَكْعَةً يُسَلِّمُ مِنْ كُلِّ رَكْعَتَيْنِ وَيُوْتِرُ بِوَاحِدَةٍ ۔ مُتَّفَقٌ عَلَيْهِ

హజ్రత్ అయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ఇషా నమాజు ముగించుకున్న తర్వాత నుంచి ఉషోదయం వరకు మధ్యలో పదకొండు రకాతుల నమాజ్ చేసేవారు. ప్రతి రెండు రకాతుల తర్వాత సలాం చేసి నమాజ్ ముగించేవారు. ఆ తర్వాత పూర్తి నమాజును ఒక రకాత్‌తో విత్ర్ (బేసి) చేసేవారు. *(బుఖారీ-ముస్లిం)*★

**54వ అంశం :** దైవప్రవక్త (సల్లం) తన అనుచరులకు కేవలం మూడు రోజులు మాత్రమే సామూహికంగా తరావీహ్ నమాజు చేయించారు.

**55వ అంశం:** స్త్రీలు కూడా మస్జిద్‌కు వెళ్ళి తరావీహ్ నమాజు చేయవచ్చు

عَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: صُمْنَا مَعَ رَسُوْلِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَلَمْ يُصَلِّ بِنَا حَتَّى بَقِيَ سَبْعٌ مِنَ الشَّهْرِ فَقَامَ بِنَا حَتَّى ذَهَبَ ثُلُثُ اللَّيْلِ ثُمَّ لَمْ يَقُمْ بِنَا فِي السَّادِسَةِ وَقَامَ بِنَا فِي الْخَامِسَةِ حَتَّى ذَهَبَ شَطْرُ اللَّيْلِ فَقُلْنَا: يَارَسُوْلَ اللّٰهِ! لَوْ نَفَلْتَنَا بَقِيَّةَ لَيْلَتِنَا هٰذِهٖ؟ فَقَالَ: إِنَّهُ مَنْ قَامَ مَعَ الْإِمَامِ حَتَّى يَنْصَرِفَ كُتِبَ لَهُ قِيَامُ لَيْلَةٍ ثُمَّ لَمْ يُصَلِّ بِنَا حَتَّى بَقِيَ ثَلَاثٌ مِنَ الشَّهْرِ فَصَلِّى بِنَا فِي الثَّالِثَةِ وَدَعَا أَهْلَهُ وَنِسَاءَهُ فَقَامَ بِنَا حَتَّى تَخَوَّفْنَا الْفَلَاحَ، قُلْتُ لَهُ: وَمَا الْفَلَاحُ؟ قَالَ السُّحُوْرُ. رواه الترمذى (صحيح)

హజ్రత్ అబూ జర్ (రజి) కథనం : (రమజాన్ నెల ప్రారంభం కాగానే) మేము దైవప్రవక్త (సల్లం)తో పాటు ఉపవాసమున్నాం. మొదట్లో ఆయన మాకు తరావీహ్ నమాజు చేయించలేదు. ఆఖరికి రమజాన్ మాసంలో ఇంకా ఏడు రోజులు మిగిలి ఉండగా 23వ

---

★ సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం

https://teluguislam.net



తేదీన మూడోవంతు రాత్రి గడచిపోయిన తర్వాత ఆయన మాకు తరావీహ్ నమాజు చేయించారు. 24వ తేదీ రాత్రి దైవప్రవక్త (సల్లం) తరావీహ్ చదివించలేదు. 25వ తేదీన అర్ధరాత్రి దాటిన తర్వాత తరావీహ్ నమాజు చేయించారు. అప్పుడు మేము ఆయనకు "దైవప్రవక్తా! రమజాన్ మాసపు ఇతర రాత్రుల్లో కూడా మీరు మాకు నఫిల్ నమాజు చేయిస్తే బాగుంటుంది" అని విన్నవించుకున్నాం. అందుకాయన "ఎవరయితే ఇమాము నమాజు ముగించేవరకూ అతనితో పాటు నమాజు చేస్తారో (అంటే సామూహికంగా తరావీహ్ నమాజు చేస్తారో) వారి కొరకు ఆ రాత్రంతా నమాజు చేసినంత పుణ్యం (లభించినట్లు) నమోదు చేయబడుతుంది" అని చెప్పారు.

ఆ తర్వాత ఆయన మాకు తరావీహ్ నమాజు చేయించలేదు. ఆఖరికి మూడు రోజులు మిగిలి ఉండగా ఆయన మూడోసారి ఇరవై ఏడో తేదీ రాత్రి మాకు తిరిగి తరావీహ్ నమాజు చేయించారు. ఈసారి ఆయన తన ఇంటి వారిని, తన సతీమణుల్ని కూడా పిలుచు కొని వచ్చారు. ఆ రోజు నమాజు చేస్తున్నప్పుడు మాకు 'సాఫల్యం' అయిపోతుందేమోనన్న భయం కలిగింది.

నేను సందేహపడుతూ అబూజర్ర్ గారిని "సాఫల్యం అంటే ఏమిటి?" అని అడిగాను. అందుకాయన "సహ్రీ (వేళ)" అని చెప్పారు. *(తిర్మిజీ-సహీహ్)*[1]

**56వ అంశం :** ఒకటి, మూడు, ఐదు రకాతుల విత్ర్ నమాజు చేయటం మస్నూన్ పద్ధతి

عَنْ أَبِىْ أَيُّوْبَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (اَلْوِتْرُ حَقٌّ عَلَى كُلِّ مُسْلِمٍ فَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِخَمْسٍ فَلْيَفْعَلْ وَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِثَلَاثٍ فَلْيَفْعَلْ، وَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِوَاحِدَةٍ فَلْيَفْعَلْ) رواه ابوداؤد والنسائى وابن ماجه[2]

హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విత్ర్ నమాజ్ చేయటం ప్రతి ముస్లిం బాధ్యత. ఇష్టమయిన వాళ్లు ఆ నమాజు ఐదు రకాతులు చేసుకోవచ్చు లేదా మూడు రకాతులు చేసుకోవచ్చు లేదా ఒక్క రకాతు అయినా చేసుకోవచ్చు. *(అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా)*[2]

**57వ అంశం :** ఒకేసారి చివర్లో తషహ్హుద్, సలామ్‌లతో మూడు రకాతులు విత్ర్ నమాజ్ చేయటం మస్నూన్ (దైవప్రవక్త సంప్రదాయం)

**58వ అంశం** మొదటి రకాతులో 'ఆలా' సూరా, రెండో రకాతులో 'కాఫిరూన్' సూరా, మూడో రకాతులో 'ఇఖ్లాస్' సూరా పఠించటం సంప్రదాయం.

---

*1) అల్‌బానీ గారి సహీహ్ సునన్ తిర్మిజీ గ్రంథం మొదటి సంపుటి 646వ హదీసు*

*2) అల్‌బానీ గారి సహీహ్ సునన్ అబూదావూద్ మొదటి సంపుటి 1260వ హదీసు*

https://teluguislam.net



وعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ يَقْرَأُ فِي الْوِتْرِ بِسَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى، وَفِي الرَّكْعَةِ الثَّانِيَةِ: قُلْ يَاأَيُّهَا الْكَافِرُونَ، وَفِي الثَّالِثَةِ: قُلْ هُوَ اللّٰهُ أَحَدٌ، وَلَا يُسَلِّمُ إِلَّا فِي آخِرِهِنَّ. رواه النسائي[1] (صحيح)

హ|జత్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) విత్ర్ నమాజులోని మొదటి రకాతులో 'సబ్బిహిస్మ రబ్బికల్ ఆలా' సూరా, రెండో రకాతులో "ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్" సూరా, మూడో రకాతులో 'ఖుల్ హువల్లాహు అహద్' సూరా పఠించేవారు. (మూడో రకాత్) చివర్లోనే సలాం చేసి నమాజ్ ముగించేవారు.

(నసాయి-సహీహ్)[1]

**59వ అంశం:** విత్ర్ నమాజును మగ్రిబ్ నమాజు మాదిరిగా రెండు తషహ్హుద్‌లు చేసి చివర్లో సలాంతో నమాజ్ ముగించటం సరైన పద్ధతి కాదు

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: لَا تُوتِرُوا بِثَلَاثٍ أَوْتِرُوا بِخَمْسٍ أَوْ بِسَبْعٍ وَلَا تَشَبَّهُوا بِصَلَاةِ الْمَغْرِبِ. رواه الدارقطني[2]

హ|జత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: విత్ర్ నమాజును (మగ్రిబ్ నమాజు మాదిరిగా) మూడు రకాతులు చేయకండి. దానికి బదులు ఐదు లేక ఏడు రకాతులు చేయండి. విత్ర్ నమాజు మగ్రిబ్ నమాజును పోలినట్లు (రెండు తషహ్హుద్‌లతో) చేయకండి. (దారెఖుత్నీ)[2]

**60వ అంశం:** విత్ర్ నమాజుల్లో ఖునూత్ ప్రార్థన - రుకూకు ముందు లేదా రుకూ చేసిన తర్వాత - రెండు విధాలుగానూ చేయవచ్చు

سُئِلَ أَنَسُ بْنُ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ الْقُنُوتِ فَقَالَ: قَنَتَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ بَعْدَ الرُّكُوعِ، وَفِي رِوَايَةٍ: قَبْلَ الرُّكُوعِ وَبَعْدَهُ، رواه ابن ماجه[1] (صحيح)

హ|జత్ అనస్ బిన్ మాలిక్ (రజి)ని ఖునూత్ ప్రార్థన గురించి విచారించటం జరిగింది. అందుకాయన "దైవప్రవక్త (సల్లం) రుకూ తర్వాత ఖునూత్ ప్రార్థన చేశారని" చెప్పారు. వేరొక ఉల్లేఖనంలో ఆయన "దైవప్రవక్త (సల్లం) (ఖునూత్ ప్రార్థన) రుకూకు ముందు మరియు రుకూ తర్వాత - రెండు విధాలుగానూ చేశారని చెప్పారు.

(ఇబ్నెమాజా-సహీహ్)[3]

---

1) అల్‌బానీగారి సహీహ్ సుననె నసాయి మొదటి సంపుటి 1606
2) అత్తాలీఖుల్ ముగ్నీ రెండో సంపుటి 25వ పుట
3) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 971వ హదీసు

https://teluguislam.net



**61వ అంశం:** దైవప్రవక్త (సల్లం) హసన్ బిన్ అలీ (రజి)కు విత్ర్ నమాజులో పఠించే నిమిత్తం నేర్పించిన ఖునూత్ ప్రార్థన ఇది

عَنِ الْحَسَنِ بْنِ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: عَلَّمَنِي رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَلِمَاتٍ أَقُوْلُهُنَّ فِي قُنُوْتِ الْوِتْرِ (اَللّٰهُمَّ اهْدِنِيْ فِيْمَنْ هَدَيْتَ، وَعَافِنِيْ فِيْمَنْ عَافَيْتَ، وَتَوَلَّنِيْ فِيْمَنْ تَوَلَّيْتَ، وَبَارِكْ لِيْ فِيْمَا أَعْطَيْتَ، وَقِنِيْ شَرَّ مَاقَضَيْتَ فَإِنَّكَ تَقْضِيْ وَلَا يُقْضٰى عَلَيْكَ، إِنَّهُ لَا يَذِلُّ مَنْ وَّالَيْتَ، وَلَا يَعِزُّ مَنْ عَادَيْتَ، تَبَارَكْتَ رَبَّنَا وَتَعَالَيْتَ) رواه الترمذی وابوداود والنسائی وابن ماجة والدارمی[۲] (صحیح)

హజ్రత్ హసన్ బిన్ అలీ (రజి) కథనం : విత్ర్ నమాజుల్లో పఠించే నిమిత్తం దైవప్రవక్త (సల్లం) నాకు ఈ ఖునూత్ ప్రార్థన నేర్పించారు.

"అల్లాహుమ్మహ్‌దినీ ఫీమన్ హదైత్, వ ఆఫినీ ఫీమన్ ఆఫైత్,
వ తవల్లనీ ఫీమన్ తవల్లైత్, వ బారిక్‌లీ ఫీమా ఆతైత్,
వఖినీ షర్రమా ఖజైత్, ఫ ఇన్నక తుఖ్‌జీ వలా
యుఖ్‌జా అలైక, ఇన్నహూ లాయుజిల్లు మన్ వాలైత్
వలా యయిజ్జు మన్ ఆదైత్, తబారక్‌త రబ్బనా వతఆలైత్".

దేవా! నాకు సన్మార్గాన్ని చూపించు. సన్మార్గంపై నడిచిన వారిలో చేర్చు. నాకు క్షేమాన్ని ప్రసాదించు. నీవు క్షేమం ప్రసాదించిన వారిలో నన్ను కూడా చేర్చు. నన్ను నీ మిత్రునిగా చేసుకొని నీ మిత్రవర్గంలో చేర్చు. నీవు అనుగ్రహించిన వరాలలో శుభాన్ని ప్రసాదించు. నీవు నిర్ణయించిన కీడు నుండి నన్ను కాపాడు. నిర్ణయం తీసుకునేవాడివి నీవే. నీకు వ్యతిరేకంగా నిర్ణయం గైకొనటం జరగదు. నీవు నీ మిత్రునిగా చేసుకున్నవాడు ఇక ఎన్నటికీ అవమానం పాలుకాడు. నీవు ద్వేషించిన వానికి ఎవరూ గౌరవాన్ని ప్రసాదించలేరు. మా ప్రభూ! నీవు శుభవంతుడవు. మహోన్నతుడవు.

*(తిర్మిజీ, అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా దారిమి-సహీహ్)*★

**62వ అంశం:** మరో మస్నూన్ ఖునూత్ ప్రార్థన ఇది :

عَنْ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ قَنَتَ فَقَالَ: اَللّٰهُمَّ إِنَّا نَسْتَعِيْنُكَ وَنَسْتَغْفِرُكَ وَنُثْنِيْ عَلَيْكَ الْخَيْرَ كُلَّهُ وَنَشْكُرُكَ وَلَا نَكْفُرُكَ، وَنَخْلَعُ وَنَتْرُكُ مَنْ يَّفْجُرُكَ. اَللّٰهُمَّ إِيَّاكَ نَعْبُدُ وَلَكَ نُصَلِّيْ وَنَسْجُدُ وَإِلَيْكَ نَسْعٰى وَنَحْفِدُ، نَرْجُوْ رَحْمَتَكَ وَنَخْشٰى عَذَابَكَ، إِنَّ عَذَابَكَ بِالْكُفَّارِ مُلْحِقٌ. رواه الطحاوی[۱] (صحیح)

---

★ అల్‌బానీగారి సహీహ్ సునసె ఇబ్నెమాజా మొదటి సంపుటి 967వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ ఉమర్ (రజి) ఖునూత్ ప్రార్థన ఈ విధంగా చేసేవారు :
"అల్లాహుమ్మ ఇన్నా నస్తయీనుక వ నస్తగ్ఫిరుక వనుస్నీ అలైకల్ ఖైర కుల్లహూ వ నష్కురుక వలా నక్ఫురుక్, వ నఖ్లవు వ నత్ రుకు మన్ యఫ్జురుక్. అల్లాహుమ్మ ఇయ్యాక నాబుదు వలక నుసల్లీ వ నస్జుదు వ ఇలైక నస్ఆ వ నహ్ఫిదు, నర్జూ రహ్మతక వ నఖ్షా అజాబక, ఇన్న అజాబక బిల్ కుప్ఫారి ముల్హిఖ్."

దేవా! మేము సహాయం కొరకు నిన్నే అర్థిస్తున్నాం. పాపాల్ల క్షమాపణ కోసం నిన్నే వేడుకుంటున్నాం. అన్ని విధాలా అత్యుత్తమ రీతిలో నిన్ను స్తుతిస్తున్నాం. నీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. మేము నీకు కృతఘ్నులం కాము. నీ పట్ల కృతఘ్నతా వైఖరికి పాల్పడే వారితో మేము సంబంధం పెట్టుకోము. వారిని వదలి వేస్తాము. దేవా! మేము నిన్నే ఆరాధిస్తున్నాం. నీ కొరకే నమాజ్ చేస్తున్నాం. నీ సన్నిధిలోనే మోకరిల్లుతున్నాం. కేవలం నీ మార్గంలోనే కృషి చేస్తున్నాం. నీ (ప్రసన్నత) కోసమే ఆరాటపడుతున్నాం. నీ కారుణ్యాన్ని ఆశిస్తున్నాం. నీ శిక్షకు భయపడు తున్నాం. నిశ్చయంగా నీ శిక్ష సత్య తిరస్కారుల మీద విరుచుకు పడి తీరుతుంది. (తహావీ-సహీహ్)[1]

## 63వ అంశం: మూడు రాత్రుల కంటే తక్కువ సమయంలో ఖురాన్ పారాయణం పూర్తి చేయటం అవాంఛనీయమైన విషయం

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (لَمْ يَفْقَهْ مَنْ قَرَأَ الْقُرْآنَ فِي أَقَلَّ مِنْ ثَـلاثٍ) رواه ابوداؤد[2] (صحيح)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : మూడు రాత్రుల కంటే తక్కువ సమయంలో ఖురాన్ పారాయణం పూర్తి చేసేవాడు ఖురాన్‌ను అర్థం చేసుకోలేడు. (అబుదావూద్-సహీహ్)[2]

## 64వ అంశం: ఒకే ఒక రాత్రిలో మొత్తం ఖురాన్ పారాయణం చేయటం సంప్రదాయ విరుద్ధమైన పని

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: لَا أَعْلَمُ نَبِيَّ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَرَءَ الْقُرْآنَ كُلَّهُ حَتَّى الصَّبَاحِ. رواه ابن ماجه[1] (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) (ఒకే రాత్రిలో) తెల్లవారే లోగా పూర్తి ఖురాన్ పారాయణం చేసినట్లు నాకయితే తెలియదు. (ఇబ్నెమాజా-సహీహ్)[3]

---

1) అల్‌బానీ గారి ఇర్‌వావుల్ గలీల్ రెండో సంపుటి 163-165 పుటలు

2) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ మొదటి సంపుటి 1242వ హదీసు

3). అల్‌బానీ గారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1108వ హదీసు

https://teluguislam.net



**65వ అంశం :** దివ్యఖురాన్ పారాయణపు సజ్దాలో ఈ మస్నూన్ ప్రార్థనా వచనాలు పఠించాలి

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ فِي سُجُودِ الْقُرْآنِ بِاللَّيْلِ (سَجَدَ وَجْهِيَ لِلَّذِي خَلَقَهُ وَشَقَّ سَمْعَهُ وَبَصَرَهُ بِحَوْلِهِ وَقُوَّتِهِ) رواه أبوداؤد والترمذي والنسائي[1] (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట నమాజు చేసినప్పుడు సజ్దాలో ఈ విధంగా ప్రార్థించేవారు:

"సజద వజ్హియ లిల్లజీ ఖలఖహూ వషఖ్ఖ సమ్అహూ వ బసరహూ బి హౌలిహీ వ ఖువ్వతిహీ".

నా ముఖారవిందం తనను పుట్టించి తన శక్తి సామర్థ్యాలతో తనలో చెవులనూ, ముక్కుని తీర్చిదిద్దిన వాని ముందు మోకరిల్లింది.

(అబూదావూద్, తిర్మిజీ, నసాయి-సహీహ్)[1]

**66వ అంశం:** ఫర్జ్ నమాజులు మినహా ఇతర నఫిల్ నమాజుల్లో దివ్య ఖురాన్‌ను చూసి పారాయణం చేయవచ్చు

كَانَتْ عَائِشَةُ رَضِيَ اللهُ عَنْهَا يَؤُمُّهَا عَبْدُهَا ذَكْوَانُ مِنَ الْمُصْحَفِ. رواه البخاري[3]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) బానిస గారయిన జక్వాన్ (రజి) ఖురాన్ చూసి చదువుతూ ఆమెకు ఇమామత్ చేసేవారు. (బుఖారీ)[2]

**67వ అంశం :** శ్రద్ధాసక్తులు ఉన్న మేరకు నఫిల్ నమాజులు చేయాలి, ఇబ్బంది లేక అలసట అనిపిస్తే వాటిని ఆపేయాలి

**68వ అంశం :** ఆరాధనల్లో సమతూకాన్ని పాటించాలి.

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (لِيُصَلِّ أَحَدُكُمْ نَشَاطَهُ وَإِذَا فَتَرَ فَلْيَقْعُدْ) متفق عليه[1]

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు నఫిల్ నమాజుల్ని ఉత్సాహంగా ఉన్నప్పుడే చేయండి. అలసట కలిగితే (నమాజు ఆపి) కూర్చోండి. (బుఖారీ-ముస్లిం)[3]

---

1) అల్బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ మొదటి సంపుటి 1255వ హదీసు

2) కితాబుల్ అజాన్

3) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 448వ హదీసు

https://teluguislam.net



عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (خُذُوْا مِنَ الْأَعْمَالِ مَا تُطِيْقُوْنَ فَإِنَّ اللهَ لَا يَمَلُّ حَتَّى تَمَلُّوْا) متفق عليه

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీ శక్తి సామర్థ్యాల మేరకే ఆరాధనలు చేయండి. ఎందుకంటే ఆరాధనలు చేసి చేసి మీరు అలసిపోతారేమోగాని ప్రతిఫలం ఇచ్చే విషయంలో దేవుడు మాత్రం అలసిపోడు. *(బుఖారీ-ముస్లిం)*[1]

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (يَا عَبْدَ اللهِ لَا تَكُنْ مِثْلَ فُلَانٍ كَانَ يَقُوْمُ اللَّيْلَ فَتَرَكَ قِيَامَ اللَّيْلِ) متفق عليه

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తనకు ఈ విధంగా ఉపదేశించారు : అబ్దుల్లాహ్ ! నువ్వు ఫలానా మనిషి మాదిరిగా అయిపోకు. అతను (ఆరాధన నిమిత్తం) రాత్రిళ్లు నిద్రలేచేవాడు. ఆ తర్వాత అసలు నిద్రలేవటమే మానుకున్నాడు. *(బుఖారీ-ముస్లిం)*[2]



*1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 812వ హదీసు*

*2) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 717వ హదీసు*

https://teluguislam.net



# ఉపవాసం విషయంలో కొన్ని రాయితీలు

**69వ అంశం:** ప్రయాణావస్థలో ఉన్నప్పుడు ఉపవాసం పాటించవచ్చు లేదా మానుకోవచ్చు

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ: إِنَّ حَمْزَةَ بْنَ عَمْرٍو الْأَسْلَمِيَّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ لِلنَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ أَأَصُومُ فِي السَّفَرِ؟ وَكَانَ كَثِيرَ الصِّيَامِ فَقَالَ: (إِنْ شِئْتَ فَصُمْ وَإِنْ شِئْتَ فَأَفْطِرْ) متفق عليه[1]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : హమ్జా బిన్ అమ్ర్ అస్లమీ (రజి) చాలా ఎక్కువగా ఉపవాసాలు పాటిస్తూ ఉండేవారు. ఆయనొకసారి దైవప్రవక్త (సల్లం)ను "ప్రయాణావస్థలో నేను ఉపవాసం ఉండవచ్చా?" అని అడిగారు. అందుకాయన "ఇష్టమయితే ఉండు లేదంటే మానుకో" అని చెప్పారు. (బుఖారీ-ముస్లిం)[1]

عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: غَزَوْنَا مَعَ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ لِسِتَّ عَشْرَةَ مَضَتْ مِنْ رَمَضَانَ فَمِنَّا مَنْ صَامَ وَمِنَّا مَنْ أَفْطَرَ فَلَمْ يَعِبِ الصَّائِمُ عَلَى الْمُفْطِرِ وَلَا الْمُفْطِرُ عَلَى الصَّائِمِ. رواه مسلم[2]

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : ఓ సంవత్సరం రమజాన్ మాసంలోని పదహారవ ఉపవాసం నాడు మేము దైవప్రవక్త (సల్లం) వెంట యుద్ధానికి బయలుదేరాం. ఆ సమయంలో మాలో కొందరు ఉపవాసం పాటించారు. మరికొందరు ఉపవాసం మాను కున్నారు. అయితే ఉపవాసమున్న వారు ఉపవాసం లేనివారి పట్ల గాని లేదా ఉపవాసం లేనివారు ఉపవాసమున్న వారి పట్ల గాని ఎలాంటి అభ్యంతరం తెలుపలేదు. (ముస్లిం)[2]

**70వ అంశం:** బహిష్టు, పురిటి రక్తస్రావానికి లోనైఉన్న స్త్రీలు ఆయా కాలాల్లో ఉపవాసం పాటించరాదు, వేరే దినాల్లో వాటిని ఖజా (పూర్తి) చేసుకోవాలి

**71వ అంశం :** బాలింతలు, గర్భిణీ స్త్రీలు ఉపవాసం పాటించకపోయినా ఫర్వాలేదు, వారు ఆ ఉపవాసాలను వేరే దినాల్లో పూర్తి చేసుకుంటే చాలు

عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ (أَلَيْسَ إِذَا حَاضَتْ لَمْ تُصَلِّ وَلَمْ تَصُمْ. فَذٰلِكَ مِنْ نُقْصَانِ دِينِهَا) رواه البخاري[1]

---

1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 684వ హదీసు
2) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 599వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : స్త్రీ బహిష్టు కాలంలో నమాజు చేయదు. ఉపవాసం కూడా పాటించదు. స్త్రీ ధర్మాచరణా లోపం అంటే అదే. (బుఖారీ)[1]

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ الْكَعْبِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (إِنَّ اللهَ وَضَعَ عَنِ الْمُسَافِرِ الصَّوْمَ وَشَطْرَ الصَّلَاةِ وَعَنِ الْحُبْلَى وَالْمُرْضِعِ الصَّوْمَ) رواه احمد وابوداؤد والنسائی والترمذی وابن ماجه[2] (حسن)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ కాబీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుడు ప్రయాణీకునికి ఉపవాసం వాయిదా వేసుకునేందుకు, సగం నమాజు చేసుకునేందుకు వీలు కల్పించాడు. గర్భిణీకి, బాలింతరాలికి కూడా ఉపవాసాన్ని వాయిదా వేసుకునే వెసులుబాటును కల్పించాడు.

(అహ్మద్, అబూదావూద్, నసాయి, తిర్మిజీ, ఇబ్నెమాజా-హసన్)[2]

قَالَ أَبُو الزِّنَادِ: أَنَّ السُّنَنَ وَوُجُوهَ الْحَقِّ لَتَأْتِي كَثِيرًا عَلَى خِلَافِ الرَّأْيِ فَلَا يَجِدُ الْمُسْلِمُونَ بُدًّا مِنْ إِتِّبَاعِهَا مِنْ ذَلِكَ أَنَّ الْحَائِضَ تَقْضِي الصِّيَامَ وَلَا تَقْضِي الصَّلَاةَ . رواه البخاری[3]

అబూజినాద్ ఇలా అంటున్నారు: షరీఅత్ పరమైన, సంప్రదాయబద్ధమైన (మస్నూన్) ఆదేశాలు కొన్ని మన ఆలోచనలకు భిన్నంగా ఉంటాయి. అయినప్పటికీ ముస్లింలు అలాంటి ఆదేశాలను తప్పకుండా ఆచరించవలసి ఉంటుంది. అలాంటి వాటిల్లో ఒకదానికి ఉదాహరణ, బహిష్టు స్త్రీ తప్పిపోయిన ఉపవాసాలను తిరిగి పూర్తి చేసుకుంటుంది. కాని తప్పిపోయిన నమాజులను మాత్రం ఆమె తిరిగి పూర్తి చేసుకోవాల్సిన అవసరం లేదు.

(బుఖారీ)[3]

**72వ అంశం:** ప్రయాణావస్థలో లేక యుద్ధ సందర్భాల్లో కలిగే ఇబ్బందుల దృష్ట్యా ఉపవాసం మానుకోవచ్చు. ఒకవేళ ఉపవాసం మొదలు పెట్టి వున్నట్లయితే దాన్ని విరమించుకోనూవచ్చు. దానికిగాను పరిహారం చెల్లించ నవసరం లేదు. కేవలం ఆయా ఉపవాసాలు ఖజా (పూర్తి) చేసుకుంటే చాలు

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ خَرَجَ إِلَى مَكَّةَ فِي رَمَضَانَ، فَصَامَ حَتَّى بَلَغَ الْكَدِيدَ، أَفْطَرَ، فَأَفْطَرَ النَّاسُ . متفق علیه[1]

---

1) కితాబుస్సౌమ్
2) అల్‌బానీ గారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 575వ హదీసు
3) కితాబుస్సౌమ్

https://teluguislam.net



హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఓ యేడు రమజాన్ మాసంలో ఉపవాస స్థితిలోనే (యుద్ధం చేసే ఉద్దేశ్యంతో) మక్కా వైపుకు బయలుదేరారు. అయితే కదీద్ ప్రాంతానికి చేరుకున్నాక ఆయన ఉపవాసం విరమించారు. ఆయనతో పాటు ప్రజలు కూడా ఉపవాసం విరమించారు. *(బుఖారీ-ముస్లిం)*[1]

**73వ అంశం :** ముసలితనం, నయమయ్యే సూచనల్లేని వ్యాధి మూలంగా ఉపవాసం ఉండలేకపోతే ఫిద్యా చెల్లించవచ్చు. ఒక ఉపవాసానికి ఫిద్యాగా ఓ నిరుపేదకు రెండు పూటల కడుపునిండా అన్నం పెట్టాలి.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِىَ اللهُ عَنْهُمَا قَالَ: رُخِّصَ لِلشَّيْخِ الْكَبِيْرِ أَنْ يُّفْطِرَ وَيُطْعِمَ عَنْ كُلِّ يَوْمٍ مِسْكِيْنًا وَلَاقَضَاءَ عَلَيْهِ. رواه الدارقطنى والحاكم[2] (صحيح)

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం : కురువృద్ధులకు ఉపవాసం విషయంలో రాయితీ ఇవ్వబడింది. వారు ఉపవాసం మానుకోవచ్చు. అయితే అలాంటి వారు ఒకరోజు ఉపవాసానికి బదులు ఓ నిరుపేదకు రెండుపూటల (కడుపు నిండా) అన్నం తినిపించాలి. దాన్ని తిరిగి పూర్తి చేయవలసిన అవసరం లేదు. *(దారెఖుత్నీ, హాకిమ్-సహీహ్)*[2]

**74వ అంశం :** వ్యాధిగ్రస్తులు, ప్రయాణీకులు, వృద్ధులు, ధర్మయోధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మొదలగువారు ఉపవాసం విషయంలో తమకు రాయితీ ఇవ్వబడినప్పటికీ ఆసక్తి మేరకు ఉపవాసముండి ఆ తర్వాత దాన్ని పాటించలేకపోతే మధ్యలో ఉపవాసాన్ని విరమించుకోవాలి, అలాంటప్పుడు ఆ ఉపవాసాన్ని వేరే దినాల్లో పూర్తి చేసుకుంటే చాలు. (పరిహారం చెల్లించ నక్కర్లేదు).

عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللهِ رَضِىَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِى سَفَرٍ فَرَأَى زِحَامًا وَرَجُلاً قَدْ ظُلِّلَ عَلَيْهِ فقَالَ: مَا هٰذَا؟ فَقَالُوْا: صَائِمٌ فَقَالَ: لَيْسَ مِنَ الْبِرِّ الصَّوْمُ فِى السَّفَرِ. متفق عليه[1]

హజ్రత్ జాబిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఒకసారి ప్రయాణం చేస్తుండగా (దారిలో ఒకచోట) జనం గుమిగూడి ఉండటం చూశారు. అక్కడ కొంతమంది ఒక వ్యక్తికి నీడ కల్పిస్తున్నారు. అది చూసి ఆయన "ఏమయింది (ఇతనికి)?" అని అడిగారు. అక్కడున్న జనం "ఇతను ఉపవాసం ఉండి ప్రయాణ బడలిక ఓర్చుకోలేక సొమ్మసిల్లి పోయాడని" చెప్పారు. అందుకు దైవప్రవక్త (సల్లం) "ప్రయాణావస్థలో (శక్తి లేనప్పుడు) ఉపవాస ముండటం సత్కార్యం కాదు" అని అన్నారు. *(బుఖారీ-ముస్లిం)*[3]

---

*1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 680వ హదీసు*

*2) నైలుల్ అవ్తార్ గ్రంథంలోని ఉపవాసాల ప్రకరణం*

*3) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 681వ హదీసు*

# ఖజా ఉపవాసాలు

**75వ అంశం :** ఒక రమజాన్‌లో ఉండలేకపోయిన ఉపవాసాలను మళ్లీ రమజాన్ మాసం రాకముందు ఎప్పుడయినా పూర్తి చేసుకోవచ్చు.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ يَكُوْنُ عَلَيَّ الصَّوْمُ مِنْ رَمَضَانَ فَمَا أَسْتَطِيْعُ أَنْ أَقْضِيَ إِلَّا فِيْ شَعْبَانَ. متفق عليه[1] (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : రమజాన్ మాసంలో నేను కొన్ని ఉపవాసాలు పాటించలేకపోయేదాన్ని. మళ్లీ షాబాన్ మాసం వస్తే గాని ఆ ఉపవాసాలను పూర్తి చేసుకోవటానికి నాకు అవకాశం దొరికేది కాదు. *(బుఖారీ-ముస్లిం)*[1]

**76వ అంశం:** తప్పిపోయిన ఫర్జ్ ఉపవాసాలను (వేరే దినాల్లో) నిరంతరాయంగానయినా పాటించవచ్చు లేదా విడివిడిగానయినా పాటించవచ్చు.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: نَزَلَتْ فَعِدَّةٌ مِنْ أَيَّامٍ أُخَرَ مُتَتَابِعَاتٌ فَسَقَطَتْ مُتَتَابِعَاتٍ. رواه دار قطني[2] (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) ఇలా అంటున్నారు: ఉపవాసం విషయంలో ముందుగా (రమజాన్ మాసంలో ఉండలేకపోయిన) ఉపవాసాలను వేరే దినాల్లో నిరంతరాయంగా పాటించాలి" అనే ఆజ్ఞ అవతరించింది. కాని ఆ తర్వాత ఆ ఆజ్ఞ రద్దయింది. *(దారెఖుత్నీ-సహీహ్)*[2]

قَالَ ابْنُ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا: لَابَأْسَ أَنْ يُفَرِّقَ لِقَوْلِ اللهِ تَعَالَى: فَعِدَّةٌ مِنْ أَيَّامٍ أُخَرَ رواه البخاري[3]

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా అంటున్నారు: (రమజాన్ మాసంలో ఉండలేకపోయిన ఉపవాసాలను వేరే దినాల్లో) విడివిడిగానయినా పాటించవచ్చు. ఎందుకంటే దేవుడు, "వాటి సంఖ్యను వేరే దినాల్లో పూర్తి చేసుకోవాలి'' అని అంటున్నాడు. *(బుఖారీ)*[3]

**77వ అంశం:** చనిపోయిన వ్యక్తి ఫర్జ్ ఉపవాసాలు ఖజా (పూర్తి) చేయవలసి ఉంటే వాటిని అతని వారసులు పూర్తి చేయాలి.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (مَنْ مَاتَ وَعَلَيْهِ صِيَامٌ صَامَ عَنْهُ وَلِيُّهُ) متفق عليه[1]

---

*1) అల్లులు వల్ మర్జాన్ మొదటి సంపుటి 703వ హదీసు*

*2) నైలుల్ అవ్‌తార్ గ్రంథంలోని ఉపవాసాల ప్రకరణం*

*3) ఉపవాసాల ప్రకరణం*

https://teluguislam.net



హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా ఖజా ఉపవాసాలు పూర్తి చేయకుండా చనిపోతే (అతని తరఫున) అతని వారసుడు వాటిని పూర్తి చేయాలి.

(బుఖారీ-ముస్లిం)[1]

**78వ అంశం:** నఫిల్ ఉపవాసాలను మధ్యలో విరమిస్తే వాటిని తిరిగి పూర్తి చేసుకోవలసిన అవసరం లేదు

**عَنْ أُمِّ هَانِئٍ قَالَتْ: لَمَّا كَانَ يَوْمُ الْفَتْحِ - فَتْحِ مَكَّةَ - جَاءَتْ فَاطِمَةُ فَجَلَسَتْ عَنْ يَسَارِ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَأُمُّ هَانِئٍ عَنْ يَمِيْنِهِ قَالَتْ: فَجَاءَتِ الْوَلِيْدَةُ بِإِنَاءٍ فِيْهِ شَرَابٌ فَنَاوَلَتْهُ فَشَرِبَ مِنْهُ ثُمَّ نَاوَلَهُ أُمَّ هَانِئٍ فَشَرِبَتْ مِنْهُ فَقَالَتْ: يَا رَسُوْلَ اللهِ! لَقَدْ أَفْطَرْتُ وَكُنْتُ صَائِمَةً، فَقَالَ لَهَا: (أَكُنْتِ تَقْضِيْنَ شَيْئًا؟ قَالَتْ: لَا، قَالَ: فَلَا يَضُرُّكِ إِنْ كَانَ تَطَوُّعًا) رواه ابوداود[2] (صحيح)**

హజ్రత్ ఉమ్మె హానీ (రజి) కథనం : విజయం నాడు అంటే మక్కా విజయం నాడు ఫాతిమా (రజి.అన్హా) వచ్చి దైవప్రవక్త (సల్లం)కు ఎడమప్రక్కన కూర్చున్నారు. నేను (ఉమ్మెహానీని) ఆయనకు కుడిప్రక్కన కూర్చున్నాను. ఇంతలో ఓ బానిసరాలు పానీయం నిండి ఉన్న పాత్ర తీసుకొని వచ్చి దైవప్రవక్త(సల్లం)కు ఇచ్చింది. ఆయన ఆ పానీయం కాస్త త్రాగి మిగిలింది నాకిచ్చారు. నేను దాన్ని తీసుకొని త్రాగి "దైవప్రవక్తా! ఈ రోజు నేను ఉపవాసమున్నాను. (మీ ప్రసాదం త్రాగేందుకు) నేను దాన్ని విరమించేశాను" అని చెప్పాను.

అందుకాయన "నువ్వు ఖజా ఉపవాసం ఉన్నావా?" అని అడిగారు. నేను కాదన్నాను. అప్పుడాయన "ఒకవేళ అది నఫిల్ ఉపవాసమయితే (దాన్ని విరమించటంలో) ఎలాంటి తప్పులేదు" అని అన్నారు.

(అబూదావూద్)[2]

**79వ అంశం :** ఎవరయినా ఇఫ్తార్‌వేళ ఆకాశం మేఘావృతమై ఉండటం వల్ల ఇఫ్తార్ సమయం అయిందనుకొని ఇఫ్తార్ చేసిన తర్వాత సూర్యుడు ఇంకా అస్తమించనే లేదని తెలిస్తే ఆ రోజు ఉపవాసాన్ని తిరిగి పాటించవలసి ఉంటుంది. అదే విధంగా సహ్రీ చేసిన తర్వాత తాము సహ్రీ చేస్తున్నప్పటికే ఉషోదయం అయిపోయిందని తెలిస్తే ఆ రోజు ఉపవాసాన్ని కూడా తిరిగి పాటించవలసి ఉంటుంది. అయితే పై రెండు పరిస్థితుల్లోనూ కఫ్ఫారా (పరిహారం) చెల్లించవలసిన అవసరం లేదు.

---

1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 704 వ హదీసు

2) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2145వ హదీసు

https://teluguislam.net



عَنْ أَسْمَاءَ بِنْتِ أَبِي بَكْرٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَتْ: أَفْطَرْنَا عَلَى عَهْدِ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِي يَوْمِ غَيْمٍ ثُمَّ طَلَعَتِ الشَّمْسُ، قُلْتُ لِهِشَامٍ: أُمِرُوا بِالْقَضَاءِ؟ قَالَ: فَلَا بُدَّ مِنْ ذٰلِكَ. رواه ابن ماجه (صحيح)

హజ్రత్ అస్మా బిన్తె అబూబక్ర్ (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) కాలంలో ఓ రోజు మేము ఆకాశం మేఘావృతమై ఉండటం మూలంగా (వేళ అయిందని భావించి) ఇఫ్తార్ చేసుకున్నాము. తర్వాత కాసేపటికి మళ్లీ సూర్యుడు కనిపించాడు.

(ఈ హదీసు ఉల్లేఖకుల్లో ఒకరైన ఉసామా ఇలా అంటున్నారు:) నేను హిషామ్ గారిని అడిగాను, "మరి దీనిమూలంగా ఆ ఉపవాసాన్ని తిరిగి పాటించాలని ప్రజలకు ఆదేశించబడిందా?"అని. అందుకాయన "తిరిగి పాటించటం తప్ప గత్యంతరం ఏముంది?" అని అన్నారు.

*(ఇబ్నెమాజా-సహీహ్)*★

---

★ *అల్‌బానీగారి సహీహ్ సునన్ ఇబ్నెమాజా మొదటి సంపుటి 1358వ హదీసు*

https://teluguislam.net



# ఉపవాసం భంగంకాని పరిస్థితులు

**80వ అంశం:** మరిచిపోయి, పొరబాటున ఏదన్నా తినటం, త్రాగటం వల్ల ఉపవాసం భంగం కాదు, పైగా దానివల్ల ఉపవాసానికి ఎలాంటి దోషం కూడా రాదు.

عَنْ أَبِىْ هُرَيْرَةَ رَضِــىَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (إِذَا نَسِىَ فَأَكَلَ وَشَرِبَ فَلْيُتِمَّ صَوْمَهُ فَإِنَّمَا أَطْعَمَهُ اللّٰهُ وَسَقَاهُ) رواه البخاري[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఎవరయినా మరిచిపోయి ఏదన్నా తింటే త్రాగితే, వారు తమ ఉపవాసాన్ని కొనసాగించాలి. ఎందుకంటే దేవుడే వారికి తినిపించాడు, త్రాపించాడు. *(బుఖారీ)*[1]

**81వ అంశం:** మిస్వాక్ చేయటం వల్ల ఉపవాసానికి ఎలాంటి దోషం కలగదు.

عَنْ عَامِرِ بْنِ رَبِيْعَةَ رَضِىَ اللّٰهُ عَنْهُ قَالَ: رَأَيْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَسْتَاكُ وَهُوَ صَائِمٌ مَالَا أُحْصِى أَوْ أَعُدُّ. رواه البخاري[2]

హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ (రజి) కథనం : దైవప్రవక్త(సల్లం) ఉపవాస స్థితిలో లెక్కలేనన్ని సార్లు మిస్వాక్ చేయటం నేను చూశాను. *(బుఖారీ)*[2]

**82వ అంశం :** ఎండ తీవ్రత వల్ల ఉపవాసి తలపై నీళ్లు పోసుకోవచ్చు. దాని వల్ల ఉపవాసంలో ఎలాంటి లోపం రాదు.

عَنْ اَبِىْ بَكْرِ بْنِ عَبْدِ الرَّحْمٰنِ رَحِمَهُ اللّٰهُ عَنْ رَجُلٍ مِنْ اَصْحَابِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: أَرَأَيْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ بِالْعَرْجِ يَصُبُّ عَلَى رَأْسِهِ الْمَاءَ وَهُوَ صَائِمٌ مِنَ الْعَطَشِ أَوْ مِنَ الْحَرِّ. رواه ابوداؤد[1] (صحيح)

హజ్రత్ అబూబక్ర్ బిన్ అబ్దుర్రహ్మాన్ (రహ్మలై) కథనం ప్రకారం దైవప్రవక్త అనుచరుల్లో ఒకాయన ఇలా తెలియజేశారు : దైవప్రవక్త (సల్లం) ఉపవాస స్థితిలో ఎండతీవ్రత లేక దాహం మూలంగా తలపై నీళ్లు పోసుకుంటుండగా నేను చూశాను.
*(అబూదావూద్-సహీహ్)*[3]

**83వ అంశం :** ఉపవాస స్థితిలో మర్మాంగం నుండి మజీ (చిక్కటి జిగట పదార్థం) వెలువడటం వల్ల లేక నిద్రలో వీర్యస్ఖలనం జరగటం వల్ల ఉపవాసం భంగం కాదు. దానివల్ల ఉపవాసానికి ఎలాంటి దోషం రాదు.

---

1) జుబైదీగారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం - 940 వ హదీసు
2) ఉపవాస ప్రకరణం
3) అల్‌బానీగారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2072వ హదీసు

https://teluguislam.net



قَالَ ابْنُ عَبَّاسٍ وَعِكْرِمَةُ رَضِيَ اللهُ عَنْهُمْ: أَلصَّوْمُ مِمَّا دَخَلَ وَلَيْسَ مِمَّا خَرَجَ رواه البخاري

ఇబ్నె అబ్బాస్ మరియు ఇక్రిమా (రజి)లు ఇలా అంటున్నారు: ఉపవాసం ఏదయినా వస్తువు శరీరంలోకి ప్రవేశించటం మూలంగా భంగమవుతుంది. అంతేగాని బయటికి రావటం మూలంగా కాదు. *(బుఖారీ)*[1]

**84వ అంశం :** తలకు నూనె రాసుకోవటం వల్ల, తల దువ్వుకోవటం వల్ల, కళ్లకు సుర్మా పూసుకోవటం వల్ల ఉపవాసానికి ఎలాంటి దోషం ఉండదు.

**85వ అంశం :** కూరల రుచి చూడటం వల్ల, ఉమ్మిని మింగటం వల్ల ఉపవాసంలో ఎలాంటి లోపం ఏర్పడదు.

**86వ అంశం :** దోమ, ఈగలాంటివి గొంతులోకి వెళ్ళిపోవటం వల్ల లేక వాటిని బయటికి తీయటం వల్ల ఉపవాసంలో ఎలాంటి లోపం ఏర్పడదు.

قَالَ ابْنُ مَسْعُوْدٍ رَضِيَ اللهُ عَنْهُ: إِذَا كَانَ صَوْمُ أَحَدِكُمْ فَلْيُصْبِحْ دَهِينًا مُتَرَجِّلاً قَالَ الْحَسَنُ: لَابَأْسَ بِالسَّعُوْطِ لِلصَّائِمِ إِنْ لَمْ يَصِلْ إِلَى حَلْقِهِ وَيَكْتَحِلُ قَالَ ابْنُ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا: لَا بَأْسَ أَنْ يَتَطَعَّمَ الْقِدْرَ أَوِ الشَّيْءَ قَالَ عَطَاءٌ يَبْتَلِعُ رِيقَهُ قَالَ الْحَسَنُ: إِنْ دَخَلَ حَلْقَهُ الذُّبَابُ فَلَا شَيْءَ عَلَيْهِ

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) ఇలా అంటున్నారు : "మీలో ఎవరైనా ఉపవాసముంటే వారు తలకు నూనె రాసుకొని తలదువ్వుకోవాలి".[1]

హజ్రత్ హసన్ (రజి) ఇలా అంటున్నారు : ఉపవాసి ముక్కులో మందు పోసుకోవటంలో ఎలాంటి తప్పు లేదు. అయితే ఆ మందు గొంతులోకి దిగకూడదు. అదే విధంగా ఉపవాసి కళ్లకు సుర్మా కూడా పూసుకోవచ్చు.[2]

ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా అంటున్నారు : ఉపవాసి కూర లేక మరేదయినా వస్తువు రుచి చూస్తే తప్పు లేదు.[3]

అతా (రహ్మాలై) ఇలా అంటున్నారు : ఉపవాసి ఉమ్మిని మింగవచ్చు.[4]

హసన్ (రజి) ఇలా అంటున్నారు : ఉపవాసి గొంతులోకి ఈగ వెళ్ళిపోతే దానివల్ల అతని ఉపవాసానికి నష్టమేమీ ఉండదు.[5]

**87వ అంశం :** ఎవరికయినా గుస్ల్ (స్నానం) చేయవలసిన అవసరమై ఉండి అలస్యంగా నిద్రలేస్తే వారు ముందుగా సహరీ భుజించి ఆ తర్వాత స్నానం చేయవచ్చు. అయితే సహరీ (అన్నం) తినే ముందు వుజూ చేసుకోవాలి.

---

*1) ఉపవాస ప్రకరణం*

*1, 2, 3, 4, 5 అన్నీ బుఖారీలోని ఉపవాస ప్రకరణంలోనివి.*

https://teluguislam.net



عَنْ اَبِى بَكْرِ بْنِ عَبْدِ الرَّحْمٰنِ رَحِمَهُ اللّٰهُ قَالَ: كُنْتُ أَنَا وَأَبِى فَذَهَبْتُ مَعَهُ حَتَّى دَخَلْنَا عَلَى عَائِشَةَ رَضِىَ اللّٰهُ عَنْهَا قَالَتْ: أَشْهَدُ عَلَى رَسُوْلِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِنْ كَانَ لَيُصْبِحُ جُنُبًا مِنْ جِمَاعٍ غَيْرِ احْتِلَامٍ ثُمَّ يَصُوْمُهُ ثُمَّ دَخَلْنَا عَلَى أُمِّ سَلْمَةَ فَقَالَتْ مِثْلَ ذٰلِكَ. رواه البخاری

హజ్రత్ అబూబక్ర్ బిన్ అబ్దుర్రహ్మాన్ (రహ్మాలై) కథనం : ఓ రోజు నేను మరియు మా నాన్న ఇద్దరం హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) ఇంటికి వెళ్ళాం. అప్పుడామె ఇలా వివరించారు : దైవప్రవక్త (సల్లం) ఒక్కోసారి నిద్రలో వీర్య స్ఖలనం మూలంగా కాకుండా సంభోగం మూలంగా కలిగే లైంగిక అశుద్ధావస్థలో నిద్రలేస్తే (స్నానం చేయకుండా) ఆయన అలాగే ఉపవాసముండేవారు. (ఆ తర్వాత ఫజ్ర్ నమాజ్‌కు ముందు స్నానం చేసేవారు.)

అక్కణ్ణుంచి మేమిద్దరం ఉమ్మె సలమా (రజి.అన్హా) ఇంటికి వెళ్లాం. అప్పుడు ఆమె కూడా అదే మాట అన్నారు. *(బుఖారీ)*[1]

عَنْ عَائِشَةَ رَضِىَ اللّٰهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا كَانَ جُنُبًا فَأَرَادَ أَنْ يَأْكُلَ أَوْ يَنَامَ تَوَضَّأَ وَضُوْءَهُ لِلصَّلَاةِ. رواه مسلم[2]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) లైంగిక అశుద్ధావస్థలో అన్నం తినాలనుకుంటే లేదా పడుకోవాలంటే ముందుగా నమాజుకు మాదిరి వుజూ చేసుకునేవారు. *(ముస్లిం)*[2]

**88వ అంశం:** భావోద్రేకాలు అదుపులో ఉంటాయన్న నమ్మకముంటే ఉపవాస స్థితిలో భార్యను ముద్దు కూడా పెట్టుకోవచ్చు.

**89వ అంశం :** ఎండ తీవ్రత మూలంగా ఉపవాసి స్నానం చేయటం, పుక్కిలించటం చేయవచ్చు.

عَنْ عُمَرَ رَضِىَ اللّٰهُ عَنْهُ قَالَ: هَشَشْتُ فَقَبَّلْتُ وَأَنَا صَائِمٌ فَقُلْتُ: يَارَسُوْلَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ صَنَعْتُ الْيَوْمَ أَمْرًا عَظِيْمًا قَبَّلْتُ وَأَنَا صَائِمٌ. فَقَالَ: أَرَأَيْتَ لَوْمَضْمَضْتَ مِنَ الْمَاءِ وَأَنْتَ صَائِمٌ. قُلْتُ: لَا بَأْسَ بِهِ، فَقَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَمَهْ؟ رواه احمد وابوداود[3] (صحيح)

---

1) *ఉపవాస ప్రకరణం* 2) *అల్‌బానీగారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 162వ హదీసు*

https://teluguislam.net



హజ్రత్ ఉమర్ (రజి) కథనం : ఓ రోజు నా మనసులో కోరిక పుట్టింది. ఉపవాస స్థితిలోనే నేను నా భార్యను ముద్దుపెట్టుకున్నాను. ఆ తర్వాత (కంగారు పడుతూ) దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి "దైవప్రవక్తా! ఈ రోజు నేను చాలా పెద్ద (తప్పు) పని చేశాను. ఉపవాస స్థితిలో (భార్యను) ముద్దుపెట్టుకున్నాను" అని చెప్పాను. అందుకాయన "అలాగా, అయితే ఉపవాస స్థితిలో నోటిలోకి నీళ్లు తీసుకొని పుక్కిలించటం (కూడా తప్పేనంటావా)?" అని అడిగారు. నేను "అది తప్పు కాద"న్నాను. ఆ మాట విని ఆయన "మరి అందులో మాత్రం తప్పేముంది?" అని అన్నారు. *(అహ్మద్, అబూదావూద్-సహీహ్)*[1]

**90వ అంశం: ఉపవాస స్థితిలో శరీరం నుండి చెడు రక్తం తీయించుకోవచ్చు.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: أَحْتَجَمَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَهُوَ صَائِمٌ. رواه البخاري[2]

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఉపవాస స్థితిలో శస్త్ర చికిత్స ద్వారా శరీరం నుండి చెడు రక్తం తీయించుకున్నారు. *(బుఖారీ)*[2]

గమనిక : చికిత్స నిమిత్తం సూది, బ్లేడు, కత్తి మొదలగు వాటి ద్వారా శరీర భాగాలను, గాయపరచి చెడు రక్తాన్ని బయటికి తీస్తారు. దీన్ని అరబీలో "ఇహ్తిజామ్" అని అంటారు.



---

*1) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2089వ హదీసు*

*2) జుబైదీ గారి సహీహ్ బుఖారీ -సంక్షిప్తం-942వ హదీసు*

https://teluguislam.net

# ఉపవాస స్థితిలో ధర్మసమ్మతం కాని పనులు

**91వ అంశం:** ఒకర్ని పరోక్షంగా నిందించటం, అబద్ధం చెప్పటం, తిట్టడం, కొట్లాటలు పెట్టుకోవటం ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్మసమ్మతం కావు. ఉపవాస స్థితిలోనయితే ఈ పనులు ఇంకా చెడ్డవిగా పరిగణించబడతాయి.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (مَنْ لَمْ يَدَعْ قَوْلَ الزُّوْرِ وَالْعَمَلَ بِهِ فَلَيْسَ لِلّٰهِ حَاجَةٌ فِي أَنْ يَدَعَ طَعَامَهُ وَشَرَابَهُ) رواه البخاري[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా (ఉపవాసముండి కూడా) అబద్ధం చెప్పటం, దాన్ని అచరించటం వదలిపెట్టకపోతే అలాంటి వారు అన్న పానీయాలు మానుకొని ఉండటం పట్ల దేవునికి ఎలాంటి ఆసక్తి ఉండదు. (బుఖారీ)[1]

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (الصِّيَامُ جُنَّةٌ وَإِذَا كَانَ يَوْمُ صَوْمِ أَحَدِكُمْ فَلَا يَرْفُثْ وَلَا يَصْخَبْ فَإِنْ سَابَّهُ أَحَدٌ أَوْ قَاتَلَهُ فَلْيَقُلْ إِنِّي امْرُءٌ صَائِمٌ) رواه البخاري[2]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఉపవాసం డాలు వంటిది. కనుక మీలో ఎవరైనా ఉపవాసముంటే ఆ రోజువారు అశ్లీలపు మాటలు మాట్లాడరాదు. గలాటా చేయరాదు. ఎవరయినా తమను తిడితే లేక తమతో పోట్లాటకు దిగితే తాము ఉపవాసంలో ఉన్నామని వారితో చెప్పేయాలి. (బుఖారీ)[2]

**92వ అంశం :** ఉపవాస స్థితిలో దుర్భాషలాడరాదు, అజ్ఞానంతో కూడిన మాటలకు, పనులకు పాల్పడరాదు

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (لَيْسَ الصِّيَامُ مِنَ الْأَكْلِ وَالشُّرْبِ إِنَّمَا الصِّيَامُ مِنَ اللَّغْوِ وَالرَّفَثِ فَإِنْ سَابَّكَ أَحَدٌ أَوْ جَهِلَ عَلَيْكَ فَلْتَقُلْ إِنِّي صَائِمٌ) رواه ابن خزيمة[1] (صحيح)

1) జుబైదీగారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం - 925వ హదీసు
2) ఉపవాస ప్రకరణం

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : కేవలం అన్నపానీయాలకు దూరంగా ఉండటమే ఉపవాసం కాదు. వ్యర్థమైన, అశ్లీల పనులకు దూరంగా ఉండటమే అసలు ఉపవాసం. కనుక ఎవరయినా ఉపవాసిని తిడితే లేక అజ్ఞానంగా ప్రవర్తిస్తే తాను ఉపవాసమున్నాననీ (మీ పోట్లాటకు జవాబు చెప్పలేనని) అతను వారితో చెప్పేయాలి. *(ఇబ్నె ఖుజైమా-సహీహ్)*[1]

عَنْ أَبِى هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ : لَا تُسَابَّ وَأَنْتَ صَائِمٌ فَإِنْ سَابَّكَ أَحَدٌ فَقُلْ إِنِّى صَائِمٌ وَإِنْ كُنْتَ قَائِمًا فَاجْلِسْ رواه ابن خزيمه[2] (صحيح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఉపవాస స్థితిలో మీరు ఎవరినీ తిట్టకండి. ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని తిడితే మీరు ఉపవాసమున్న సంగతి వారితో చెప్పేయండి. ఆ సమయంలో మీరు నించోని ఉంటే (వెంటనే) కూర్చోండి. *(ఇబ్నె ఖుజైమా-సహీహ్)*[2]

**93 వఅంశం :** భావోద్రేకాలు అదుపులో ఉంటాయన్న నమ్మకమున్న వ్యక్తి భార్యను కౌగిలించుకోవటం లేదా ముద్దు పెట్టుకోవటం చేయవచ్చు.

عَنْ عَائِشَةَ رَضِىَ اللهُ عَنْهَا قَالَتْ : كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُقَبِّلُ وَيُبَاشِرُ وَهُوَ صَائِمٌ وَكَانَ أَمْلَكَكُمْ لِإِرْبِهِ. رواه البخاري[3]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ఉపవాస స్థితిలో (భార్యను) ముద్దుపెట్టుకునేవారు, కౌగిలించుకునేవారు. అయితే ఆయన అందరి కన్నా ఎక్కువగా భావోద్రేకాల్ని అదుపులో ఉంచుకునే మనిషి. *(బుఖారీ)*[3]

عَنْ أَبِى هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ أَنَّ رَجُلاً سَأَلَ النَّبِىَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنِ الْمُبَاشَرَةِ لِلصَّائِمِ فَرَخَّصَ لَهُ، وَأَتَاهُ آخَرُ فَنَهَاهُ فَإِذَا الَّذِى رَخَّصَ لَهُ شَيْخٌ وَإِذَا الَّذِى نَهَاهُ شَابٌّ . رواه ابوداود[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి "నేను ఉపవాస స్థితిలో భార్యను కౌగిలించుకోగలనా?" అని అడిగాడు. దైవప్రవక్త (సల్లం) అతనికి ఆ విషయంలో అనుమతినిచ్చారు. తర్వాత ఇంకో వ్యక్తి వచ్చి అదే ప్రశ్న వేశాడు. కాని ఆయన అతన్ని అలా చేయవద్దని వారించారు.

---

1) డా. ముహమ్మద్ ముస్తఫా అజమీగారి 'ఇబ్నెఖుజైమా' గ్రంథం మూడో సంపుటి 1996వ హదీసు
2) డా. ముహమ్మద్ ముస్తఫా అజమీ గారి ఇబ్నె ఖుజైమా గ్రంథం మూడో సంపుటి 1994వ హదీసు
3) జుబైదీ గారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం - 939వ హదీసు

https://teluguislam.net



అబూదావూద్ (రజి) ఇలా అంటున్నారు: అసలు విషయం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం) అనుమతి ప్రసాదించిన వ్యక్తి ముసలివాడు. ఆ తర్వాత వచ్చిన వ్యక్తి యువకుడు.

*(అబూదావూద్)*[1]

**94వ అంశం:** ఉపవాస స్థితిలో గొంతులోకి దిగే విధంగా ముక్కులోకి నీళ్లు ఎక్కించకూడదు.

**عَنْ لَقِيطِ بْنِ صَبْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ: يَا رَسُوْلَ اللهِ! أَخْبِرْنِيْ عَنِ الْوُضُوْءِ؟ قَالَ: (أَسْبِغِ الْوُضُوْءَ وَخَلِّلْ بَيْنَ الْأَصَابِعِ وَبَالِغْ فِي الاِسْتِنْشَاقِ إِلَّا أَنْ تَكُوْنَ صَائِمًا)** رواه أبوداود والترمذي[2] (صحيح)

హజ్రత్ లఖీత్ బిన్ సబురా (రజి) కథనం : నేనొకసారి దైవప్రవక్త (సల్లం)ను "నాకు వుజూ గురించి తెలియజేయ"మని అడిగాను. అందుకాయన "బాగా వుజూ చెయ్యి, వ్రేళ్ల మధ్య ఖిలాల్ చెయ్యి. ముక్కులోకి నీళ్లు, బాగా ఎక్కించు. ఒకవేళ ఉపవాసం ఉంటే మాత్రం అలా ఎక్కించవద్దు" అని ఉపదేశించారు.

*(అబూదావూద్,తిర్మిజీ-సహీహ్)*[2]

---

*1) సహీహ్ సునసె అబూదావూద్ - రెండో సంపుటి 2090వ హదీసు*

*2) సహీహ్ సునసె తిర్మిజీ మొదటి సంపుటి 631వ హదీసు*

https://teluguislam.net



# ఉపవాసాన్ని భంగపరచే విషయాలు

**95వ అంశం :** ఉపవాస స్థితిలో సంభోగిస్తే దానివల్ల ఉపవాసం భంగమయి పోతుంది. అందుకుగాను కఫ్ఫారా (పరిహారం) చెల్లించటంతో పాటు ఆ ఉపవాసాన్ని తిరిగి పాటించవలసి ఉంటుంది.

**96వ అంశం :** పరిహారం ఏమిటంటే ఒక బానిసను విముక్తి చేయాలి లేదా రెండు నెలల పాటు నిరంతరాయంగా ఉపవాసం పాటించాలి లేదా అరవైమంది నిరుపేదలకు అన్నం తినిపించాలి.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: بَيْنَمَا نَحْنُ جُلُوسٌ عِنْدَ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذْ جَاءَهُ رَجُلٌ فَقَالَ: يَا رَسُولَ اللهِ! هَلَكْتُ قَالَ: مَالَكَ قَالَ: وَقَعْتُ عَلَى امْرَأَتِي وَأَنَا صَائِمٌ، فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ هَلْ تَجِدُ رَقَبَةً تُعْتِقُهَا؟ قَالَ:لَا. قَالَ: فَهَلْ تَسْتَطِيعُ أَنْ تَصُومَ شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ ؟ قَالَ:لَا، قَالَ: هَلْ تَجِدُ إِطْعَامَ سِتِّينَ مِسْكِينًا؟ قَالَ:لَا، قَالَ: اجْلِسْ، وَمَكَثَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَبَيْنَمَا نَحْنُ عَلَى ذٰلِكَ أُتِيَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِعَرَقٍ فِيْهِ تَمْرٌ - وَالْعَرَقُ الْمِكْتَلُ الضَّخْمُ . قَالَ أَيْنَ السَّائِلُ؟ قَالَ:أَنَا، قَالَ: خُذْ هٰذَا فَتَصَدَّقْ بِهِ، فَقَالَ الرَّجُلُ: أَعَلَى أَفْقَرَ مِنِّي يَارَسُولَ اللهِ؟ فَوَاللهِ مَابَيْنَ لَا بَتَيْهَا يُرِيدُ الْحُرَّتَيْنِ أَهْلُ بَيْتٍ أَفْقَرَ مِنْ أَهْلِ بَيْتِي، فَضَحِكَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ حَتَّى بَدَتْ أَنْيَابُهُ ثُمَّ قَالَ: أَطْعِمْهُ أَهْلَكَ. متفق عليه

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : ఓ రోజు మేము దైవప్రవక్త (సల్లం) దగ్గర కూర్చొని ఉండగా ఒకతను వచ్చి "దైవప్రవక్తా! నేను నాశనమయ్యాను" అంటూ గగ్గోలు పెట్టసాగాడు. "ఏమయింది నీకు?" అని అడిగారు ప్రవక్త (సల్లం). దానికతను, "నేను ఉపవాసం ఉండి భార్యతో సంభోగించాను" అని చెప్పాడు.

ఆ మాట విని ప్రవక్త (సల్లం) "అయితే నువ్వు ఒక బానిసకు స్వేచ్ఛ నివ్వగలవా?" అని అడిగారు. దానికా వ్యక్తి 'ఇవ్వలేన'న్నాడు. "పోనీ, రెండు మాసాల పాటు ఎడతెగకుండా ఉపవాసం ఉండగలవా?" అని అడిగారు దైవప్రవక్త (సల్లం). దానికీ అతను "ఉండలేను" అని సమాధానమిచ్చాడు. "పోనీ, కనీసం అరవైమంది నిరుపేదలకు అన్నమయినా పెట్టగలవా?" అని దైవప్రవక్త (సల్లం) అడిగారు. "అదీ నా వల్ల కాదు" అన్నాడా వ్యక్తి. ఆయన అతణ్ణి కాసేపు కూర్చోమని చెప్పారు.

https://teluguislam.net


మేము అలాగే కూర్చొని ఉండగా దైవప్రవక్త (సల్లం) దగ్గరికి ఓ ఖర్జూర పండ్ల తట్ట వచ్చింది. అప్పుడు ఆయన "ఇందాక ప్రశ్న అడిగిన వ్యక్తి ఏడి?" అని అడిగారు. ఆ వ్యక్తి లేచి "ఇక్కడున్నాను" అన్నాడు. ఆయన ఆ తట్టవైపు చూపిస్తూ, "ఇదిగో, వీటిని తీసుకెళ్ళి పేదలకు పంచిపెట్టు" అని ఆదేశించారు. అందుకా వ్యక్తి, "నా కంటే ఎక్కువ నిరుపేదకు దానం చెయ్యమంటారా? అల్లాహ్ తోడు ! మొత్తం మదీనా వాళ్ళలో మా కన్నా దరిద్రులు మరెవరూ లేరు" అని అన్నాడు. ఆ జవాబు విని దైవప్రవక్త (సల్లం) ఎంత పెద్దగా నవ్వారంటే ఆయన నవ్వుతుంటే మాకు ఆయన దవడలు కనిపించాయి. తర్వాత ఆయన అతన్ని పిలిచి, "వెళ్లు. ఇవి నీ ఇంటివారికే తినిపించుకో" అని చెప్పి పంపించారు.

(బుఖారీ-ముస్లిం)[1]

عَنْ سَعِيدِ بْنِ الْمُسَيَّبِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: إِنِّي أَفْطَرْتُ يَوْمًا مِنْ رَمَضَانَ فَقَالَ لَهُ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ (تَصَدَّقْ وَاسْتَغْفِرِ اللّٰهَ وَصُمْ يَوْمًا مَكَانَهُ) رواه ابن ابی شیبة فی المصنف[1]

హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యిబ్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరకు వచ్చి "నేను రమజాన్‌లో ఒకరోజు ఉపవాసాన్ని భంగం చేశాను" అని చెప్పాడు. అందుకాయన అతనికి "దానం చెయ్యి, దైవాన్ని క్షమాపణలు వేడుకో, ఆ ఉపవాసాన్ని తిరిగి పాటించు" అని బోధించారు. (ఇబ్నె అబీషైబా దీన్ని 'ముసన్నఫ్'లో పేర్కొన్నారు)[2]

గమనిక : ఈ రోజుల్లో కూడా ఎవరికయినా అలాంటి పరిస్థితి ఆసన్నమయి ఈ మూడు పనుల్లో ఒక్కటీ చేసే శక్తి వారికి లేకపోతే వారు తమ శక్తి మేరకే దానధర్మాలు చేయాలి. అయితే ఒకవేళ ఈ మూడు పనుల్లో ఏ ఒక్క పని చేసే స్తోమత అయినా వారికి కలిగితే అలాంటప్పుడు వారు తప్పకుండా కప్ఫారా (పరిహారం) చెల్లించాలి. వాస్తవం దేవునికే బాగా తెలుసు.

(ఇబనే అబీ షయబా)[2]

**97వ అంశం :** ఉద్దేశ్యపూర్వకంగా వాంతి చేసుకోవటం వల్ల ఉపవాసం భంగమవుతుంది. ఆ ఉపవాసాన్ని తిరిగి తప్పకుండా పూర్తి చేయవలసి ఉంటుంది.

**98వ అంశం :** వాంతి దానంతట అదే వస్తే మాత్రం ఉపవాసం భంగం కాదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ ذَرَعَهُ قَيْءٌ وَهُوَ صَائِمٌ فَلَيْسَ عَلَيْهِ قَضَاءٌ وَإِنِ اسْتَقَاءَ فَلْيَقْضِ رواه ابوداؤد وابن ماجة[1] (صحیح)

1) అల్‌బానీ గారి మిష్కాతుల్ మసాబీహ్ మొదటి సంపుటి 2004వ హదీసు
2) అల్‌బానీ గారి ఇర్వావుల్ గలీల్ 4/92

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఉపవాసికి వాంతి దానంతట అదే వస్తే (ఉపవాసం భంగం కాదు. అందువల్ల) ఆ ఉపవాసాన్ని తిరిగి పాటించనవసరం లేదు. అయితే ఉద్దేశ్యపూర్వకంగా వాంతి చేసుకునే ఉపవాసి ఆ ఉపవాసాన్ని తిరిగి పాటించవలసి ఉంటుంది.

*(అబూదావూద్, ఇబ్నెమాజా-సహీహ్)*[1]

**99వ అంశం :** బహిష్టు, పురిటి రక్తస్రావాల మూలంగా స్త్రీల ఉపవాసం భంగమయి పోతుంది. వారు ఆ ఉపవాసాలను వేరే దినాల్లో పాటించాలి. అయితే ఆ గడువులో చేయలేకపోయిన నమాజులను మాత్రం తిరిగి చేయవలసిన అవసరం లేదు.

عَنْ أَبِی سَعِيْدِ الْخُدْرِیِّ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِیُّ صَلَّی اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ (أَلَيْسَ إِذَا حَاضَتْ لَمْ تُصَلِّ وَلَمْ تَصُمْ فَذَلِکَ مِنْ نُقْصَانِ دِيْنِهَا) رواه البخاری ۲

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : స్త్రీ బహిష్టు కాలంలో నమాజు చేయదు. ఉపవాసం కూడా పాటించదు. స్త్రీ ధర్మాచరణా లోపం అంటే అదే. *(బుఖారీ)*[2]

قَالَ أَبُو الزِّنَادِ أَنَّ السُّنَنَ وَوُجُوْهَ الْحَقِّ لَتَأْتِی كَثِيْرًا عَلَی خِلَافِ الرَّأْیِ فَلَا يَجِدُ الْمُسْلِمُوْنَ بُدًّا مِنْ إِتِّبَاعِهَا مِنْ ذَلِکَ أَنَّ الْحَائِضَ تَقْضِی الصِّيَامَ وَلَا تَقْضِی الصَّلَاةَ. رواه البخاری ۳

అబూజినాద్ ఇలా అంటున్నారు: షరీఅత్ పరమైన, సంప్రదాయబద్ధమైన (మస్నూన్) ఆదేశాలు కొన్ని మన ఆలోచనలకు భిన్నంగా ఉంటాయి. అయినప్పటికీ ముస్లింలు అలాంటి ఆదేశాలను తప్పకుండా ఆచరించాలి. అలాంటి వాటిల్లో ఒకదానికి ఉదాహరణ:- బహిష్టు స్త్రీ తప్పిపోయిన ఉపవాసాలను తిరిగి పూర్తి చేసుకుంటుంది. కాని తప్పిపోయిన నమాజులను మాత్రం ఆమె తిరిగి పూర్తి చేయవలసిన అవసరం లేదు. *(బుఖారీ)*[3]

---

1) సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2084వ హదీసు

2) ఉపవాస ప్రకరణం

3) ఉపవాస ప్రకరణం

# నఫిల్ ఉపవాసాలు

**100వ అంశం :** నఫిల్ ఉపవాసాల ఘనత

عَنْ أَبِي سَعِيدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ مَنْ صَامَ يَوْمًا فِي سَبِيلِ اللهِ بَعَّدَ اللهُ وَجْهَهُ عَنِ النَّارِ سَبْعِينَ خَرِيفًا. متفق عليه[1]

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ సయీద్ (రజి) తెలియజేశారు: ఎవరయినా దైవమార్గంలో ఒకరోజు ఉపవాసముంటే దేవుడు అతణ్ణి నరకాగ్నికి డెబ్భై సంవత్సరాల దూరంలో ఉంచుతాడు. *(బుఖారీ-ముస్లిం)*[1]

**101వ అంశం :** ప్రతి సంవత్సరం షవ్వాల్ మాసంలో ఆరు రోజులు ఉపవాసముంటే జీవితాంతం ఉపవాసమున్నంత పుణ్యం లభిస్తుంది.

عَنْ أَبِي أَيُّوبَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَنْ صَامَ رَمَضَانَ ثُمَّ أَتْبَعَهُ بِسِتٍّ مِنْ شَوَّالٍ فَكَأَنَّمَا صَامَ الدَّهْرَ .

హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఎవరయితే (ప్రతి సంవత్సరం) రమజాన్ ఉపవాసాలతో పాటు షవ్వాల్ మాసంలో ఆరు రోజులు ఉపవాసాలుంటారో వారికి జీవితాంతం ఉపవాసమున్నంత పుణ్యం లభిస్తుంది. *(ముస్లిం, అబూదావూద్, నసాయి, తిర్మిజీ, ఇబ్నెమాజా-సహీహ్)*[2]

సూచన : 30+6=36×10 = 360. (ప్రతి సత్కార్యానికి పదిరెట్ల పుణ్యం లభిస్తుందనే సూత్రం ఆధారంగా)

ఈ విధంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా రమజాన్ ఉపవాసాలతో పాటు షవ్వాల్ మాసంలో ఆరు రోజులు ఉపవాసం పాటిస్తూ పోతే జీవితాంతం ఉపవాసం పాటించినంత పుణ్యం లభిస్తుంది.

**102వ అంశం :** పున్నమి రోజుల్లో (అంటే చాంద్రమానం ప్రకారం 13, 14, 15 తారీకుల్లో) ఉపవాసాలుంటే జీవితాంతం ఉపవాసమున్నంత పుణ్యం లభిస్తుంది.

عَنْ أَبِي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ ثَلَاثٌ مِنْ كُلِّ شَهْرٍ وَرَمَضَانُ إِلَى رَمَضَانَ فَهَذَا صِيَامُ الدَّهْرِ كُلِّهِ. رواه مسلم[1]

---

*1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 709వ హదీసు*

*2) సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2125వ హదీసు*

https://teluguislam.net



హజ్రత్ అబూఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక రమజాన్ నుంచి మరో రమజాన్ వరకు మధ్య కాలంలో - ప్రతి మాసం లోని మూడు (పున్నమి) రోజుల్లో ఉపవాసం పాటిస్తే జీవితాంతం ఉపవాసం పాటించినట్లే. (ముస్లిం)[1]

సూచన : 3×12 = 36×10 = 360 ఉపవాసాలు

**103వ అంశం :** ప్రయాణంలో నఫిల్ ఉపవాసం పాటించవచ్చు.

عَنْ حَمْزَةَ بْنِ عَمْرٍو الْأَسْلَمِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَأَلَ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَصُوْمُ فِي السَّفَرِ؟ قَالَ: إِنْ شِئْتَ فَصُمْ وَإِنْ شِئْتَ فَأَفْطِرْ. رواه النسائي[2] (صحيح)

హజ్రత్ హమ్‌జా బిన్ అమ్ర్ అస్లమీ (రజి) కథనం ప్రకారం తాను దైవప్రవక్త (సల్లం)ను "నేను ప్రయాణంలో ఉపవాసం ఉండవచ్చా?" అని అడిగారు. అందుకాయన సమాధానమిస్తూ, "ఇష్టమయితే ఉండు. లేదనుకుంటే మానుకో" అని చెప్పారు. (నసాయి-సహీహ్)[2]

**104వ అంశం :** జిహాద్ కోసం చేసే ప్రయాణంలో ఉపవాసముండే వ్యక్తిని దేవుడు నరకాగ్నికి డెబ్బై సంవత్సరాల దూరం ఉంచుతాడు.

100వ అంశం క్రింది హదీసు చూడండి.

**105వ అంశం :** సోమ, గురు వారాల్లో ఉపవాసముండటం దైవప్రవక్త (సల్లం)కు ఇష్టం

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (تُعْرَضُ الْأَعْمَالُ يَوْمَ الْاِثْنَيْنِ وَالْخَمِيْسِ فَأُحِبُّ أَنْ يُعْرَضَ عَمَلِيْ وَأَنَا صَائِمٌ) رواه الترمذي[3] (صحيح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : సోమ, గురువారాల్లో ప్రజల ఆచరణలు దేవుని సన్నిధికి చేరుకుంటాయి. కనుక నేను ఉపవాసమున్న స్థితిలో నా ఆచరణలు దైవసన్నిధికి చేరటం నాకిష్టం. (తిర్మిజీ-సహీహ్)[3]

**106వ అంశం :** అరఫా రోజు (అంటే జుల్ హిజ్జా మాసపు తొమ్మిదో తేదీ)న పాటించబడే ఉపవాసం వెనకటి ఒక సంవత్సరం మరియు రాబోయే ఒక సంవత్సరపు (చిన్న) పాపాలను తుడిచిపెట్టేస్తుంది. పోతే ఆషూరా (అంటే ముహర్రమ్ నెల పదో తేదీ నాటి) ఉపవాసం వెనకటి ఒక సంవత్సరపు పాపాలను తుడిచి పెట్టేస్తుంది.

---

*1) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 620వ హదీసు*

*2) అల్‌బానీగారి సహీహ్ సుననె నసాయి రెండో సంపుటి 2170వ హదీసు*

*3) అల్‌బానీ గారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 596వ హదీసు*

https://teluguislam.net

عَنْ قَتَادَةَ رَضِىَ اللهُ عَنْهُ أَنَّ النَّبِىَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: صِيَامُ يَوْمِ عَرَفَةَ أَحْتَسِبُ عَلَى اللهِ أَنْ يُكَفِّرَ السَّنَةَ الَّتِى قَبْلَهُ وَالسَّنَةَ الَّتِى بَعْدَهُ وَصِيَامُ يَوْمِ عَاشُوْرَاءَ أَحْتَسِبُ عَلَى اللهِ أَنْ يُكَفِّرَ السَّنَةَ الَّتِى قَبْلَهُ. رواه مسلم[1]

హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అరఫా నాటి ఉపవాసానికి బదులుగా దేవుడు గత యేడాది మరియు వచ్చే ఏడాది పాపాలను మన్నిస్తాడనీ, ఆషూరా ఉపవాసానికి బదులుగా గత యేడాది పాపాలను మన్నిస్తాడని నేను ఆశిస్తున్నాను. (ముస్లిం)[1]

**107వ అంశం :** కేవలం ఆషూరా రోజు మాత్రమే ఉపవాసం పాటించటం అవాంఛనీయం.

130వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**108వ అంశం :** దైవప్రవక్త (సల్లం) ఇతర నెలలన్నిటికన్నా షాబాన్ మాసంలో అతి ఎక్కువగా ఉపవాసాలు పాటించేవారు.

عَنْ عَائِشَةَ رَضِىَ اللهُ عَنْهَا قَالَتْ : مَا رَأَيْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ اسْتَكْمَلَ صِيَامَ شَهْرٍ إِلَّا رَمَضَانَ، وَمَا رَأَيْتُهُ أَكْثَرَ صِيَامًا مِنْهُ فِىْ شَعْبَانَ۔ متفق عليه[1]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : రమజాన్ నెలలో తప్ప దైవప్రవక్త (సల్లం) ఇతర ఏ నెలలోనూ నెలసాంతం ఉపవాసం పాటించటం నేను చూడలేదు. అదే విధంగా ఆయన షాబాన్ నెలలో తప్ప మరే నెలలో కూడా ఎక్కువ (నఫిల్) ఉపవాసాలు పాటించటం నేను చూడలేదు. (బుఖారీ-ముస్లిం)[2]

గమనిక: ప్రత్యేకంగా షాబాన్ మాసపు 15వ తేదీనాడే ఉపవాసం పాటించాలనే విషయానికి సంబంధించిన హదీసులన్నీ కూడా విశ్వసనీయమైనవి కావు. ఈ మాసానికి సంబంధించి దైవప్రవక్త (సల్లం) ఈ మాసంలో అతి ఎక్కువగా ఉపవాసాలు పాటించేవారన్న విషయం మాత్రం వాస్తవమే. ప్రామాణిక హదీసుల ద్వారా అంతకన్నా ఎక్కువ ఏమీ బోధపడటం లేదు. వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు.

**109వ అంశం:** నఫిల్ ఉపవాసాల విషయంలో ఒక రోజు విడిచిపెట్టి మరోరోజు ఉపవాసముండటం అన్నింటికన్నా మంచి పద్ధతి.

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو رَضِىَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (صُمْ فِىْ كُلِّ شَهْرٍ ثَلاثَةَ أَيَّامٍ، قُلْتُ: إِنِّىْ أَقْوَى مِنْ ذٰلِكَ فَلَمْ يَزَلْ يَرْفَعُنِىْ حَتّٰى قَالَ: صُمْ يَوْمًا وَأَفْطِرْ يَوْمًا فَإِنَّهُ أَفْضَلُ الصِّيَامِ وَهُوَ صَوْمُ أَخِىْ دَاوُدَ عَلَيْهِ السَّلَامُ) متفق عليه[2]

---

1) అల్‌బానీగారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 620వ హదీసు

2) అల్లులు వల్ మర్జాన్ మొదటి సంపుటి 711వ హదీసు

https://teluguislam.net

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) "ప్రతి నెలా మూడు రోజులు ఉపవాసముండు" అని ఉపదేశించారు. అందుకు నేను "నాలో అంతకన్నా ఎక్కువ శక్తి ఉంది" అని అన్నాను.

ఆ విధంగా ఆయన నాకు ఎక్కువ ఉపవాసాలు ఉండటానికి అనుమతినిస్తూ పోయారు. చివరికి ఆయన "ఒకరోజు ఉపవాసముంటే మరో రోజు ఉపవాసం మానుకో ఉపవాసం పాటించే విషయంలో ఇదే అత్యుత్తమ పద్ధతి. నా సోదరులు దావూద్ (అలైహి) కూడా ఈ పద్ధతినే పాటించేవారు" అని చెప్పారు. (బుఖారీ-ముస్లిం)[1]

**110వ అంశం :** ముహర్రమ్ మాసంలో ఉండే ఉపవాసాల ఘనత

عَنْ أَبِى هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (أَفْضَلُ الصِّيَامِ بَعْدَ رَمَضَانَ شَهْرُ اللهِ الْمُحَرَّمُ وَأَفْضَلُ الصَّلاةِ بَعْدَ الْفَرِيْضَةِ صَلاةُ اللَّيْلِ) رواه مسلم[1]

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ ఉపవాసాల తర్వాత దేవుని మాసమయిన ముహర్రమ్ ఉపవాసాలు అత్యంత శ్రేష్ఠమైనవి. ఫర్జ్ నమాజ్ తర్వాత రాత్రి పూట చేయబడే నమాజు అత్యంత శ్రేష్ఠమైనది. (ముస్లిం)[2]

**111వ అంశం :** సోమవారం నాడు పాటించే ఉపవాసం ఘనత

عَنْ أَبِى قَتَادَةَ قَالَ: سُئِلَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنْ صَوْمِ يَوْمِ الاِثْنَيْنِ فَقَالَ: (فِيْهِ وُلِدْتُ وَفِيْهِ أُنْزِلَ عَلَىَّ) رواه مسلم[2]

హజ్రత్ అబూఖతాదా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం)ను సోమవారం నాటి ఉపవాసం గురించి విచారించటం జరిగింది. అందుకాయన సమాధానమిస్తూ, "ఆ రోజే నేను పుట్టాను. అదే రోజున నాపై ఖురాన్ అవతరణ ప్రారంభమయింది" అని చెప్పారు. (ముస్లిం)[3]

**112వ అంశం :** జిల్ హిజ్జా మాసంలో మొదటి తొమ్మిది రోజులు ఉపవాసాలు పాటించటం అభిలషణీయం.

**113వ అంశం :** ప్రతి నెలలో ఏవయినా మూడు రోజులు ఉపవాసముండటం అభిలషణీయం.

**114వ అంశం :** ప్రతి నెలలో తొలి సోమవారం నాడు మరియు తొలి రెండు గురువారాల్లో ఉపవాసాలుండటం దైవప్రవక్త విధానం.

---

1) ముంతఖల్ అఖ్బార్ రెండో భాగం 2248వ హదీసు

2) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 210వ హదీసు

3) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 624వ హదీసు

https://teluguislam.net



عَنْ بَعْضِ أَزْوَاجِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ يَصُومُ تِسْعًا مِنْ ذِي الْحِجَّةِ وَيَوْمَ عَاشُورَاءَ وَثَلاثَةَ أَيَّامٍ مِنْ كُلِّ شَهْرٍ أَوَّلَ اثْنَيْنِ مِنَ الشَّهْرِ وَخَمِيسَيْنِ . رواه النسائي (صحيح)

దైవప్రవక్తగారి ఒకానొక సతీమణి కథనం ప్రకారం ఆయన జిల్‌హిజ్జా మాసంలో (మొదటి) తొమ్మిది రోజులు, ముహర్రమ్ మాసపు పదో తేదీన ఉపవాసం పాటించేవారు. ఇంకా ప్రతి నెలలో మూడు రోజులు - ప్రతి నెలలోని మొదటి సోమవారం మరియు మొదటి రెండు గురువారాల్లో కూడా ఉపవాసముండేవారు.

(నసాయి-సహీహ్)★

**115వ అంశం:** ఏమీ తినకుండా త్రాగకుండా ఉంటే సూర్యుడు నెత్తి నుండి వాలక ముందు వరకు ఎప్పుడయినా నఫిల్ ఉపవాసానికి సంబంధించి సంకల్పం చేసుకోవచ్చు.

35వ అంశం క్రింది హదీసు చూడండి.

**116వ అంశం:** నఫిల్ ఉపవాసాలను మధ్యలో విరమించినా వాటిని తిరిగి ఖజా (పూర్తి) చేయవలసిన అవసరం లేదు.

78వ అంశం క్రింది హదీసు చూడండి.

**117వ అంశం:** నఫిల్ ఆరాధనల విషయంలో మధ్యే మార్గాన్ని అవలంబించటం ఉత్తమం

68వ అంశం క్రింది హదీసు చూడండి.

**118వ అంశం:** ఎడతెరిపి లేకుండా నలభై రోజులు ఉపవాసం పాటించే పద్ధతికి దైవప్రవక్త విధానంలో ఎలాంటి నిదర్శనం లభించదు.

---

★ అల్‌బానీ గారి సహీహ్ సుననె నసాయి రెండో సంపుటి 2274వ హదీసు

# నిషిద్ధమైన, అయిష్టకరమైన ఉపవాసాలు

**119వ అంశం:** బక్రీద్, రమజాన్ పండుగ రోజుల్లో ఉపవాసం పాటించరాదు.

عَنْ أَبِي عُبَيْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: شَهِدْتُ الْعِيدَ مَعَ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ فَقَالَ: هٰذَانِ يَوْمَانِ نَهَى رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنْ صِيَامِهِمَا يَوْمُ فِطْرِكُمْ مِنْ صِيَامِكُمْ وَالْيَوْمُ الْاٰخَرُ تَأْكُلُوْنَ فِيهِ مِنْ نُسُكِكُمْ. رواه البخاري

హజ్రత్ అబూ ఉబైద్ (రజి) కథనం : నేను ఉమర్ (రజి) వెంట పండుగ నమాజ్ చేశాను. ఆ సందర్భంగా ఆయన ఇలా అన్నారు: ఈ రెండు రోజుల్లో ఉపవాసం ఉండటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు. ఒకటోది : ఉపవాసాలు పూర్తయిన తర్వాత (పండుగ)రోజు, రెండోది : మీరు ఖుర్బానీ మాంసం తినే రోజు. (బుఖారీ)[1]

**120వ అంశం:** ప్రత్యేకంగా శుక్రవారం నాడే ఉపవాసం పాటిస్తూ ఉండటం అవాంఛనీయం.

**121వ అంశం:** ఏవరయినా తన ఆనవాయితీ ప్రకారం శుక్రవారం రోజు ఉపవాసం పాటించటంలో తప్పులేదు. ఉదాహరణకు ఒక వ్యక్తి రెండు రోజులకోసారి లేక మూడు రోజులకోసారి ఆనవాయితీగా ఉపవాసం పాటిస్తున్నాడనుకోండి. మధ్యలో ఏదయినా రోజు శుక్రవారం వస్తే ఆ రోజు అతను ఉపవాసం పాటించవచ్చు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (لَاتَخْتَصُّوا لَيْلَةَ الْجُمُعَةِ بِقِيَامٍ مِنْ بَيْنِ اللَّيَالِي، وَلَاتَخُصُّوا يَوْمَ الْجُمُعَةِ بِصِيَامٍ مِنْ بَيْنِ الْأَيَّامِ إِلَّا أَنْ يَكُوْنَ فِي صَوْمٍ يَصُوْمُهُ أَحَدُكُمْ ) رواه مسلم

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : శుక్రవారం నాటి రాత్రి (అంటే గురు శుక్రవారాల మధ్య ఉండే రాత్రి)ని ఆరాధన కోసం ప్రత్యేకించుకోకండి. అదేవిధంగా శుక్రవారం రోజుని కూడా ఉపవాసం కోసం ప్రత్యేకించుకోకండి. ఒకవేళ ఎవరికయినా తమ ఆనవాయితీ ప్రకారం ఆ రోజు ఉపవాసం పాటించవలసి వస్తే వారు పాటించవచ్చు. (ముస్లిం)[2]

1) ఉపవాస ప్రకరణం

2) అల్‌బానీగారి సహీహ్ ముస్లిం-సంక్షిప్తం - 626వ హదీసు

https://teluguislam.net



عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: لَا يَصُومُ أَحَدُكُمْ يَوْمَ الْجُمُعَةِ إِلَّا يَوْمًا قَبْلَهُ أَوْ بَعْدَهُ . رواه البخاري[1]

దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు: మీలో ఎవరూ కూడా ప్రత్యేకంగా శుక్రవారం రోజు ఉపవాసం పాటించకండి. ఒకవేళ ఆ రోజు ఉపవాసం ఉండదలిస్తే దాని ముందటి లేదా తరువాతి రోజున (అంటే గురు లేక శని వారం రోజు) కూడా ఉపవాసం పాటించండి. *(బుఖారీ)*[1]

**122వ అంశం:** సౌమె విసాల్ (అంటే ఉపవాసముండి సాయంత్రం ఇఫ్తార్ వేళ ఏమీ తినకుండా త్రాగకుండా మరునాడు కూడా ఉపవాసం కొనసాగించటం) అయిష్టకరం

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهَى رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنِ الْوِصَالِ، فَقَالَ رَجُلٌ مِنَ الْمُسْلِمِينَ فَإِنَّكَ تُوَاصِلُ يَا رَسُولَ اللهِ، فَقَالَ: وَأَيُّكُمْ مِثْلِي إِنِّي أَبِيتُ يُطْعِمُنِي رَبِّي وَيَسْقِينِي. متفق عليه[3]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : ఓ రోజు దైవప్రవక్త (సల్లం) ప్రజలకు హితబోధ చేస్తూ విసాల్ ఉపవాసాలు పాటించకూడదని అన్నారు.

అంతలో ఒక వ్యక్తి సందేహపడుతూ "దైవప్రవక్తా! మరి తమరు విసాల్ ఉపవాసాలు పాటిస్తారు కదా!" అని అడిగాడు. అందుకాయన సమాధానమిస్తూ "మీలో నాలాంటి వాడు ఎవరున్నారు చెప్పండి. దేవుడు నాకు రాత్రిపూట తిని పిస్తుంటాడు, త్రాపిస్తుంటాడు. (ఆ విధంగా నేను ఆధ్యాత్మిక శక్తిని పొందుతూ ఉంటాను)" అని అన్నారు. *(బుఖారీ-ముస్లిం)*[2]

**123వ అంశం:** రమజాన్ నెల మొదలుకాక ముందు ఆ నెలను స్వాగతించే ఉద్దేశ్యంతో ఉపవాసాలు పాటించరాదు

**124వ అంశం:** ఎవరికయినా తమ ఆనవాయితీ ప్రకారం రమజాన్ నెలకు ఒకటి రెండు రోజుల ముందు ఉపవాసం ఉండవలసి వస్తే వారు ఆ రోజు ఉపవాసం పాటించవచ్చు. అందులో ఎలాంటి తప్పు లేదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (لَا يَتَقَدَّمَنَّ أَحَدُكُمْ رَمَضَانَ بِصَوْمِ يَوْمٍ أَوْ يَوْمَيْنِ إِلَّا أَنْ يَكُونَ رَجُلٌ كَانَ يَصُومُ صَوْمَهُ فَلْيَصُمْ ذٰلِكَ الْيَوْمَ) متفق عليه[1]

---

*1) ఉపవాస ప్రకరణం*

*2 అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 671వ హదీసు*

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : రమజాన్ నెలకు ఒకటి రెండు రోజుల ముందు మీలో ఎవరూ ఉపవాసం పాటించరాదు. ఒకవేళ ఎవరికయినా తమ ఆనవాయితీ ప్రకారం ఆ రోజుల్లో ఉపవాసం ఉండవలసి వస్తే వారు ఉండవచ్చు. (బుఖారీ-ముస్లిం)[1]

**125వ అంశం :** నిరంతరాయంగా (ప్రతి రోజూ) ఉపవాసాలు పాటించరాదు.

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ لِي رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (يَا عَبْدَ اللهِ أَلَمْ أُخْبَرْ أَنَّكَ تَصُوْمُ النَّهَارَ تَقُوْمُ اللَّيْلَ، فَقُلْتُ بَلَى يَارَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: فَلَا تَفْعَلْ صُمْ وَأَفْطِرْ وَقُمْ وَنَمْ فَإِنَّ لِجَسَدِكَ عَلَيْكَ حَقًّا وَإِنَّ لِعَيْنِكَ عَلَيْكَ حَقًّا وَإِنَّ لِزَوْجِكَ عَلَيْكَ حَقًّا، وَإِنَّ لِزَوْرِكَ عَلَيْكَ حَقًّا لَا صَامَ مَنْ صَامَ الدَّهْرَ متفق عليه[2]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) నన్ను "అబ్దుల్లాహ్! నువ్వు రోజూ పగలు ఉపవాసం ఉంటున్నావట, రాత్రి పూట నమాజులు చేస్తున్నావట" నిజమేనా? అని అడిగారు. "నిజమే దైవప్రవక్తా! నేను అలాగే చేస్తున్నాను" అని అన్నాను నేను. అందుకాయన నన్ను వారిస్తూ", అలా చేయకు. నువ్వు (ఒకరోజు) ఉపవాసం ఉండు. (మరో రోజు) మానుకో. (రాత్రివేళ మేల్కొని) నమాజు చెయ్యి. దాంతోపాటు కాసేపు నిద్ర కూడాపో. ఎందుకంటే నీ మీద నీ శరీరానికి హక్కుంది. నీ కళ్లకు నీ మీద హక్కుంది. నీ భార్యకు నీ మీద హక్కుంది. నీ అతిథికి నీ మీద హక్కుంది. కనుక ప్రతి రోజూ ఉపవాసం పాటిస్తే అసలు ఉపవాసం పాటించినట్లే కాదు. (బుఖారీ-ముస్లిం)[2]

**126వ అంశం :** తష్రీఖ్ దినాల్లో (అంటే జిల్‌హిజ్జా మాసపు 11, 12, 13 తేదీల్లో) ఉపవాసం పాటించరాదు. అయితే ఖుర్బానీ ఇవ్వలేకపోయిన హజ్ యాత్రికుడు మాత్రం మినాలో ఉన్నప్పుడు ఈ దినాల్లో ఉపవాసం పాటించవచ్చు.

عَنْ عَائِشَةَ وَابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَا: لَمْ يُرَخَّصْ فِي أَيَّامِ التَّشْرِيْقِ أَنْ يُصَمْنَ إِلَّا لِمَنْ لَمْ يَجِدِ الْهَدْيَ. رواه البخاری[1]

హజ్రత్ ఆయిషా మరియు ఇబ్నె ఉమర్ (రజి)ల కథనం : ఖుర్బానీ ఇచ్చే స్తోమత లేని హజ్ యాత్రికునికి తప్ప మరెవరికీనూ తష్‌రీఖ్ దినాల్లో ఉపవాసం పాటించటానికి అనుమతించబడలేదు. (బుఖారీ)[3]

---

*1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 657వ హదీసు*

*2) అల్‌బానీ గారి మిష్కాతుల్ మసాబీహ్ మొదటి సంపుటి 2054వ హదీసు*

*3) ఉపవాస ప్రకరణం*

https://teluguislam.net


**127వ అంశం :** హజ్ యాత్రికుడు జుల్‌హిజ్జా మాసపు తొమ్మిదో తేదీన అర్‌ఫాత్ మైదానంలో ఉన్నప్పుడు ఉపవాసం పాటించరాదు.

عَنْ مَيْمُونَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّاسَ شَكُّوا فِي صِيَامِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمَ عَرَفَةَ فَأَرْسَلَتْ إِلَيْهِ بِحِلَابٍ، وَهُوَ وَاقِفٌ فِي الْمَوْقِفِ، فَشَرِبَ مِنْهُ وَالنَّاسُ يَنْظُرُونَ . متفق عليه[1]

హజ్రత్ మైమూన (రజి.అన్‌హా) కథనం ప్రకారం అరఫా రోజు ప్రజలకు దైవప్రవక్త (సల్లం) ఉపవాసం ఉన్నారో లేదోనన్న అనుమానం వచ్చింది.

అప్పుడామె (అంటే మైమూన (రజి.అన్‌హా) (ఆ అనుమానం తీర్చడానికి) ఆయనకు ఓ గిన్నెడు పాలు పంపారు. ఆ సమయంలో ఆయన అరఫాత్ మైదానంలో నించొని ఉన్నారు. ఆయన ఆ పాలను ప్రజల సమక్షంలోనే త్రాగారు. *(బుఖారీ-ముస్లిం)*[1]

**128వ అంశం :** షాబాన్ మాసం సగం దాటిన తర్వాత ఉపవాసాలు ఉండరాదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (إِذَا بَقِيَ نِصْفُ شَعْبَانَ فَلَا تَصُومُوا) رواه الترمذي[1] (صحيح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: షాబాన్ మాసం ఇంకా సగం మిగిలి ఉందనగా (అంటే రమజాన్‌కు పదిహేను రోజుల ముందు నుంచి) ఉపవాసాలు ఉండటం మానుకోండి. *(తిర్మిజీ-సహీహ్)*[2]

**129వ అంశం :** స్త్రీ తన భర్త అనుమతి లేకుండా నఫిల్ ఉపవాసాలు పాటించరాదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (لَا يَحِلُّ لِلْمَرْأَةِ أَنْ تَصُومَ وَزَوْجُهَا شَاهِدٌ إِلَّا بِإِذْنِهِ) رواه البخاري[2]

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: భర్త (ఇంట్లో) ఉండగా ఏ స్త్రీ కూడా తన భర్త అనుమతి లేకుండా ఉపవాసాలు పాటించకూడదు. *(బుఖారీ)*[3]

**130వ అంశం :** కేవలం ఆషూరా రోజు (ముహర్రమ్ నెల పదో తేదీన) మాత్రమే ఉపవాసం ఉండటం అయిష్టకరం. ఒకవేళ ఆ రోజు ఉపవాసం పాటించదలిస్తే ఒకరోజు అటో ఇటో కలుపుకొని ఉపవాసముండాలి.

---

*1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 687వ హదీసు*

*2) అల్‌బానీ గారి సహీహ్ సునన తిర్మిజీ మొదటి సంపుటి 590వ హదీసు*

*3) జుబైదీ గారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం - 1860వ హదీసు*

عَنْ عَبْدِ اللهِ بْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا يَقُوْلُ: حِيْنَ صَامَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمَ عَاشُوْرَاءَ وَأَمَرَ بِصِيَامِ قَالُوْا: يَارَسُوْلَ اللهِ إِنَّهُ يَوْمٌ يُعَظِّمُهُ الْيَهُوْدُ وَالنَّصَارَى فَقَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (فَإِذَا كَانَ الْعَامُ الْمُقْبِلُ إِنْ شَاءَ اللهُ صُمْنَا الْيَوْمَ التَّاسِعَ، قَالَ: فَلَمْ يَأْتِ الْعَامُ الْمُقْبِلُ حَتَّى تُوَفِّيَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ رواه مسلم[1]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఆషూరా రోజు స్వయంగా ఉపవాసం పాటించటంతో పాటు తన అనుచరులకు కూడా అలా చేయమని ఆజ్ఞాపించారు. అప్పుడు కొంతమంది "దైవప్రవక్తా! అది యూదులకు, నస్రానీలకు గౌరవప్రదమైన రోజు కదా!" అని సందేహపడగా, అందుకాయన "సరే, అయితే వచ్చే యేడు మనం (ఆషూరా దినంతో పాటు) తొమ్మిదో తేదీన కూడా ఉపవాసం పాటిద్దాం" అని అన్నారు. కాని వచ్చే యేడు రాకముందే ఆయన ఇహలోకం వీడిపోయారు. *(ముస్లిం)*[1]

గమనిక : ఆషూరా దినానికి ఆ ప్రాముఖ్యత ఎలా వచ్చిందంటే దైవప్రవక్త (సల్లం) మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళినప్పుడు అక్కడి యూదులు ముహర్రమ్ నెల పదో తేదీన ఉపవాసం పాటించటం ఆయన చూశారు. ఆ రోజు ఉపవాసం పాటించటానికి గల కారణ మేమిటని ఆయన వారిని అడిగారు. అందుకు వారు ఆ రోజు దేవుడు మూసా ప్రవక్తకు ఫిరౌన్ మీద ఆధిక్యతను ప్రసాదించాడనీ, దానికి కృతజ్ఞతగా తాము ఉపవాసం పాటిస్తున్నామని చెప్పారు. అది విని ఆయన "మూసాకు యూదుల కన్నా మేమెక్కువ సన్నిహితులం" అని చెప్పి ఆ రోజు ఉపవాసం పాటించమని ముస్లింలను ఆదేశించారు. అయితే రమజాన్ ఉపవాసాలు విధించబడిన తర్వాత ఆయన "ఇక ఆషూరా రోజు ఇష్టమున్నవారు ఉపవాసం పాటించవచ్చు లేదంటే మానుకోవచ్చు". అని అన్నారు.

**131వ అంశం :** ప్రత్యేకంగా శనివారం రోజు ఉపవాసముండటం అయిష్టకరం.

عَنْ عَبْدِ اللهِ بْنِ بُسْرٍ رَضِيَ اللهُ عَنْهُ أُخْتِهِ الصَّمَّاءِ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: لَا تَصُوْمُوْا يَوْمَ السَّبْتِ إِلَّا فِيْمَا افْتُرِضَ عَلَيْكُمْ فَإِنْ لَّمْ يَجِدْ أَحَدُكُمْ إِلَّا عُوْدَ عِنَبَةٍ أَوْلِحَاءَ شَجَرَةٍ فَلْيَمْضَغْهَا. رواه ابن خزيمة[2]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (రజి) తన సోదరి సమ్మా (రజి.అన్హా) నుండి చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : విధిగా పాటించబడే ఉపవాసం తప్ప (ఇతర దినాల్లో కేవలం) శనివారం రోజు మాత్రమే ఉపవాసం పాటించకండి. ఒకవేళ తినడానికి ఏమీ లభించకపోతే ద్రాక్ష చెక్కలు, చెట్టు బెరడ్లనయినా నమలండి. *(ఇబ్నెఖుజైమా)*[2]

గమనిక : శనివారం యూదులకు పండుగ రోజు. వారి పట్ల వ్యతిరేక ధోరణి అనుసరించా లన్న ఉద్దేశ్యంతో దైవప్రవక్త (సల్లం) శనివారంతో పాటు శుక్ర లేక ఆదివారాల్లో కూడా ఉపవాసం పాటించమని ఆదేశించారు.

---

1) *ఉపవాస ప్రకరణం, ఆషూరా ఉపవాస అధ్యాయం*

2) *డా. ముహమ్మద్ ముస్తఫా ఆజమీ గారి ఇబ్నెఖుజైమా నాల్గో సంపుటి 2164వ హదీసు*

https://teluguislam.net



# ఏతెకాఫ్‌కు సంబంధించిన విషయాలు

**132వ అంశం :** ఏతెకాఫ్ సున్నతె ముఅక్కదా కిఫాయ (అంటే తాకీదు చేయబడిన సామూహిక సంప్రదాయం). దీని గడువు పదిరోజులు.

**133వ అంశం :** రమజాన్ మాసంలో ప్రతి ముస్లిం కనీసం ఒకసారయినా మొత్తం ఖురాన్ పారాయణం చేయాలి.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ يُعْرَضُ عَلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ الْقُرْآنُ كُلَّ عَامٍ مَرَّةً فَعُرِضَ عَلَيْهِ مَرَّتَيْنِ فِي الْعَامِ الَّذِي قُبِضَ وَكَانَ يَعْتَكِفُ كُلَّ عَامٍ عَشْرًا فَاعْتَكَفَ عِشْرِيْنَ فِي الْعَامِ الَّذِي قُبِضَ. رواه البخاري[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : ప్రతి సంవత్సరం (రమజాన్ నెలలో) దైవప్రవక్త (సల్లం) ముందు పూర్తి ఖురాన్ ఒకసారి పారాయణం చేయబడేది. ఆయన మరణించిన సంవత్సరంలోనయితే ఆయనకు రెండుసార్లు మొత్తం ఖురాన్ వినిపించబడింది. అదే విధంగా ప్రతి సంవత్సరం ఆయన పదిరోజులు ఏతెకాఫ్ పాటించేవారు. అయితే తను మరణించిన సంవత్సరంలో ఆయన ఇరవై రోజులు ఏతెకాఫ్ పాటించారు. *(బుఖారీ)*[1]

**134వ అంశం :** ఏతెకాఫ్ పాటించదలచుకున్నప్పుడు ఫజ్ర్ నమాజ్ తర్వాత దాని స్థలంలోకి వెళ్ళిపోవటం మస్నూన్ (సంప్రదాయం).

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا أَرَادَ أَنْ يَعْتَكِفَ صَلَّى الْفَجْرَ ثُمَّ دَخَلَ فِي مُعْتَكِفِهِ. رواه ابوداؤد وابن ماجه[2] (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ఏతెకాఫ్ చేయదలచుకున్నప్పుడు ఫజ్ర్ నమాజ్ చేసుకొని ఆ తర్వాత ఏతెకాఫ్ స్థలంలోకి వెళ్ళిపోయేవారు.

*(అబూదావూద్, ఇబ్నెమాజా-సహీహ్)*[2]

**135వ అంశం :** ఏతెకాఫ్ పాటిస్తున్న తన భర్తను కలుసుకోవటానికి భార్య వెళ్ళవచ్చు. అదే విధంగా ఏతెకాఫ్ పాటిస్తున్న వ్యక్తి తన భార్యను ఇంటి దగ్గర వదలి పెట్టిరావటానికి మస్జిద్ బయటకు వెళ్ళవచ్చు.

عَنْ صَفِيَّةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ مُعْتَكِفًا فَأَتَيْتُهُ أَزُوْرُهُ لَيْلاً فَحَدَّثْتُهُ ثُمَّ قُمْتُ لأَنْقَلِبَ فَقَامَ مَعِيَ لِيَقْلِبَنِي. متفق عليه[1]

---

*1) అల్‌బానీ గారి మిష్కాతుల్ మసాబీహ్ గ్రంథం మొదటి సంపుటి 2152వ హదీసు*

*2) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ మొదటి సంపుటి 2152వ హదీసు*

https://teluguislam.net


హజ్రత్ సఫియ్యా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ఏతెకాఫ్ పాటిస్తున్నప్పుడు ఓ రోజు రాత్రి నేనాయన్ని కలవటానికి వెళ్ళాను. కాసేపు ఆయన దగ్గరే మాట్లాడుతూ కూర్చున్నాను. ఆ తర్వాత తిరిగి వెళ్ళిపోదామని లేచి నించోగానే దైవప్రవక్త (సల్లం) కూడా నన్ను వదలిపెట్టి రావటానికి లేచి నించున్నారు. *(బుఖారీ-ముస్లిం)*[1]

**136వ అంశం :** పురుషులు ఏతెకాఫ్ మస్జిద్‌లోనే పాటించాలి.

**137వ అంశం :** రమజాన్‌లో ఏతెకాఫ్ పాటించటానికి ఉపవాసం ఉండటం తప్పనిసరి.

**138వ అంశం :** ఏతెకాఫ్ స్థితిలో వ్యాధిగ్రస్తుల్ని పరామర్శించటానికి వెళ్ళటం, జనాజాలో పాల్గొనటం, భార్యతో సంభోగించటం, మానవ అవసరాల కోసం కాకుండా అనవసరంగా బయటికి వెళ్ళటం చేయరాదు.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنهَا قَالَتْ: السُّنَّةُ عَلَى الْمُعْتَكِفِ أَنْ لَا يَعُوْدَ مَرِيضًا وَلَا يَشْهَدَ جَنَازَةً وَلَا يَمَسَّ امْرَأَةً وَلَا يُبَاشِرَهَا وَلَا يَخْرُجَ لِحَاجَةٍ إِلَّا لِمَا لَا بُدَّ مِنْهُ وَلَا اعْتِكَافَ إِلَّا بِصَوْمٍ وَلَا اعْتِكَافَ إِلَّا فِي مَسْجِدٍ جَامِعٍ رواه ابوداود[2] (حسن)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : సున్నత్ పద్ధతి ప్రకారం ఏతెకాఫ్ పాటిస్తున్న వ్యక్తి వ్యాధిగ్రస్తుల్ని పరామర్శించటానికి వెళ్ళరాదు. జనాజాల్లో పాల్గొనరాదు. భార్యను ముట్టుకోవటం గాని ఆమెతో సంభోగించటం కాని చేయరాదు. గత్యంతరం లేదనుకుంటే తప్ప మస్జిద్ బయటకు వెళ్ళకూడదు. ఏతెకాఫ్ పాటించాలంటే ఉపవాసం తప్పనిసరి. అదే విధంగా ఏతెకాఫ్ జామెమస్జిద్ లోనే పాటించాలి. *(అబూదావూద్-హసన్)*[2]

**139వ అంశం :** స్త్రీలు కూడా ఏతెకాఫ్ పాటించాలి

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنهَا أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ يَعْتَكِفُ الْعَشْرَ الْأَوَاخِرَ مِنْ رَمَضَانَ حَتَّى تَوَفَّاهُ اللهُ ثُمَّ اعْتَكَفَ أَزْوَاجُهُ مِنْ بَعْدِهِ. رواه مسلم[1]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) రమజాన్ నెలలోని చివరి దశకంలో ఏతెకాఫ్ పాటిస్తూ ఉండేవారు. ఆఖరికి ఆయన మరణానంతరం ఆయన భార్యలు ఏతెకాఫ్ పాటించారు. *(ముస్లిం)*[3]

---

*1) మున్తఖల్ అఖ్బార్ గ్రంథం మొదటి సంపుటి 2280వ హదీసు*

*2) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ మొదటి సంపుటి 2160వ హదీసు*

*3) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 633వ హదీసు*

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لَا تَمْنَعُوْا نِسَآءَ كُمُ الْمَسَاجِدَ وَبُيُوْتُهُنَّ خَيْرٌ لَّهُنَّ . رواه ابوداود[1] (صحيح)

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: స్త్రీలను మస్జిద్‌లకు వెళ్ళకుండా ఆపకండి. అయితే (నమాజు చేయటానికి) స్త్రీల కొరకు మస్జిద్‌ల కన్నా వారి ఇళ్లే ఉత్తమ స్థలాలు. (అబూదావూద్-సహీహ్)[1]

**141వ అంశం :** ఎవరికయినా పూర్తిగా పదిరోజులు ఏతెకాఫ్ పాటించే అవకాశం లభించకపోతే వారు ఎన్ని రోజులు మిగులుంటే అన్ని రోజులు పాటించాలి. ఆఖరికి ఒక రాత్రయినా ఏతెకాఫ్ పాటించవచ్చు.

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ عُمَرَ سَأَلَ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: كُنْتُ نَذَرْتُ فِي الْجَاهِلِيَّةِ أَنْ أَعْتَكِفَ لَيْلَةً فِي الْمَسْجِدِ الْحَرَامِ؟ قَالَ: أَوْفِ بِنَذْرِكَ . رواه البخاري[1]

ఇబ్నె ఉమర్ (రజి) కథనం : (మా నాన్నగారు) ఉమర్ (రజి) దైవప్రవక్త (సల్లం)ను అడిగారు, "అజ్ఞాన కాలంలో నేను మస్జిదె హరాంలో ఓ రాత్రి ఏతెకాఫ్ పాటిస్తానని మొక్కు కున్నాను. మరి ఇప్పుడు నేనా మొక్కుబడిని నెరవేర్చగలనా?" అని. అందుకాయన "సరే, నీ మొక్కుబడిని తీర్చుకో" అని అన్నారు. (బుఖారీ)[2]

---

*1) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ మొదటి సంపుటి 530వ హదీసు*

*2) ఉపవాస ప్రకరణం*

https://teluguislam.net



# లైలతుల్ ఖద్ర్

**142వ అంశం :** లైలతుల్ ఖద్ర్ (ఘనమైన రేయిలో) దైవారాధన చేస్తే గతంలో జరిగిన పాపాలన్నీ మన్నించబడతాయి.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَنْ قَامَ رَمَضَانَ إِيْمَانًا وَإِحْتِسَابًا غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ. متفق عليه[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఎవరయితే లైలతుల్ ఖద్ర్ (ఘనమైన రేయి)లో విశ్వాసంతో, పుణ్య ఫలాపేక్షతో నమాజు చేస్తారో వారి వల్ల గతంలో జరిగిన పాపాలన్నీ మన్నించబడతాయి. (బుఖారీ-ముస్లిం)[1]

**143వ అంశం :** లైలతుల్ ఖద్ర్ భాగ్యాన్ని పొందలేకపోయినవాడు మహా దురదృష్టవంతుడు

وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: دَخَلَ رَمَضَانُ فَقَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (إِنَّ هٰذَا الشَّهْرُ قَدْ حَضَرَكُمْ وَفِيْهِ لَيْلَةٌ خَيْرٌ مِنْ أَلْفِ شَهْرٍ مَنْ حُرِمَهَا فَقَدْ حُرِمَ الْخَيْرَ كُلَّهُ وَلَا يُحْرَمُ خَيْرَهَا إِلَّا كُلُّ مَحْرُوْمٍ) رواه ابن ماجه[2] (حسن)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం : రమజాన్ నెల ప్రారంభం అయినప్పుడు దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు : ఇప్పుడు మీరున్న నెలలో ఒక రేయి ఉంది. అది వేయి నెలల కంటే శ్రేష్ఠమైనది. దాన్ని పొందలేకపోయిన వాడు వాస్తవానికి శుభాలన్నిటినీ కోల్పోయాడు. నిజం చెప్పాలంటే ఎంతో దురదృష్టవంతులే దాని శుభాలను కోల్పోతారు. (ఇబ్నెమాజా-హసన్)[2]

**144వ అంశం :** లైలతుల్ ఖద్ర్‌ని రమజాన్ మాసపు చివరి దశకంలోని బేసి రాత్రుల్లో అన్వేషించాలి.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (تَحَرَّوْا لَيْلَةَ الْقَدْرِ فِي الْوِتْرِ مِنَ الْعَشْرِ الْأَوَاخِرِ مِنْ رَمَضَانَ) رواه البخاري[1]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : రమజాన్ మాసపు చివరి పదిరోజుల్లోని బేసిరాత్రుల్లో లైలతుల్ ఖద్ర్ (ఘనమైన రేయి)ని అన్వేషించండి. (బుఖారీ)[3]

---

1) సహీహ్ బుఖారీ, ఉపవాస ప్రకరణం
2) అల్ బానీ గారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1333వ హదీసు
3) ఉపవాస ప్రకరణం

https://teluguislam.net



**145వ అంశం:** రమజాన్ మాసపు చివరి పదిరోజుల్లో వీలైనంత ఎక్కువగా దైవారాధన చేయాలి.

**146వ అంశం:** రమజాన్ మాసపు చివరి పదిరోజుల్లో తమ ఇంటి వారికి ప్రత్యేకంగా దైవారాధన కోసం పురికొల్పటం దైవప్రవక్త విధానం.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ : كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَجْتَهِدُ فِي الْعَشْرِ الْأَوَاخِرِ مَالَا يَجْتَهِدُ فِي غَيْرِهِ. رواه ابن ماجه[1] (صحيح)

1) హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) రమజాన్ మాసపు చివరి పదిరోజుల్లో ఇతర దినాల కన్నా చాలా ఎక్కువగా శ్రమపడి దైవారాధన చేసేవారు. (ఇబ్నెమాజా-సహీహ్)[1]

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا دَخَلَ الْعَشْرُ شَدَّ مِئْزَرَهُ وَأَحْيَ لَيْلَهُ وَأَيْقَظَ أَهْلَهُ. متفق عليه[2]

2) హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : రమజాన్ మాసపు చివరి దశకం మొదలవగానే దైవప్రవక్త (సల్లం) (దైవారాధన కోసం) నడుం బిగించేవారు. రాత్రిళ్ళు జాగారం చేసి (దైవారాధనలో గడిపేవారు.) తమ ఇంటి వారిని కూడా మేల్కొలిపేవారు. (బుఖారీ-ముస్లిం)[2]

**147వ అంశం :** చివరి దశకంలోని అన్ని రాత్రులూ జాగారం చేసే తీరికలేనివారు పూర్తి లైలతుల్ ఖద్ర్ పుణ్యాన్ని పొందాలనుకుంటే ఈ క్రింది రెండు హదీసులు చదవండి.

عَنْ أَبِيْ ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّهُ مَنْ قَامَ مَعَ الْإِمَامِ حَتَّى يَنْصَرِفَ كُتِبَ لَهُ قِيَامُ لَيْلَةٍ. رواه الترمذي[1]

హజ్రత్ అబూ జర్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : (రమజాన్ మాసంలో) ఇమామ్ తిరిగి వెళ్ళే వరకూ అతని వెంట (సామూహికంగా తరావీహ్) నమాజు చేస్తే రాత్రంతా నమాజు చేసినంత పుణ్యం లభిస్తుంది. (తిర్మిజీ)[3]

عَنْ عُثْمَانَ ابْنِ عَفَّانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ: مَنْ صَلَّى الْعِشَاءَ فِيْ جَمَاعَةٍ فَكَأَنَّمَا قَامَ نِصْفَ اللَّيْلِ وَمَنْ صَلَّى الصُّبْحَ فِيْ جَمَاعَةٍ فَكَأَنَّمَا صَلَّى اللَّيْلَ كُلَّهُ. رواه مسلم[2]

---

1) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1429వ హదీసు
2) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 730వ హదీసు
3) అల్‌బానీ గారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 1646వ హదీసు

https://teluguislam.net



దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) తెలియజేశారు: ఇషా నమాజును సామూహికంగా నెరవేర్చిన వారికి అర్ధరాత్రి వరకు నమాజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. దాంతో పాటు ఉదయం నమాజును కూడా సామూహికంగా నెరవేర్చిన వారికి రాత్రంతా నమాజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. *(ముస్లిం)*[1]

**148వ అంశం : దైవప్రవక్త (సల్లం) రమజాన్ మాసంలో అత్యధికంగా ఖురాన్ పారాయణం చేసేవారు. అమితంగా దానధర్మాలు చేసేవారు.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَجْوَدَ النَّاسِ بِالْخَيْرِ وَكَانَ أَجْوَدَ مَا يَكُوْنُ فِيْ رَمَضَانَ حِيْنَ يَلْقَاهُ جِبْرِيْلُ وَكَانَ جِبْرِيْلُ عَلَيْهِ السَّلاَمُ يَلْقَاهُ كُلَّ لَيْلَةٍ فِي رَمَضَانَ حَتَّى يَنْسَلِخَ يَعْرِضُ عَلَيْهِ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ الْقُرْآنَ، فَإِذَا لَقِيَهُ جِبْرِيْلُ عَلَيْهِ السَّلاَمُ كَانَ أَجْوَدَ بِالْخَيْرِ مِنَ الرِّيْحِ الْمُرْسَلَةِ . متفق عليه

హజ్రత్ ఇబ్నెఅబ్బాస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రజలందరిలో కెల్లా అత్యధికంగా దానధర్మాలు చేసేవారు. రమజాన్ మాసంలో జిబ్రయీల్ దూతను కలిసినప్పుడయితే ఆయన ఇంకా ఎక్కువగా దానధర్మాలు చేసేవారు. రమజాన్ నెలలో జిబ్రయీల్ ప్రతిరాత్రి ఆయన్ని కలుస్తూ ఉండేవారు. ఆయన రమజాన్ నెలసాంతం జిబ్రయీల్‌కు ఖురాన్ వినిపించేవారు. జిబ్రయీల్ ఆయన్ని కలిసినప్పుడు ఆయన దాతృగుణం ప్రభంజనం కన్నా చురుకుగా మారిపోయేది. *(బుఖారీ-ముస్లిం)*[2]

**149వ అంశం : లైలతుల్ ఖద్ర్‌లో ఈ దుఆ చేయటం సంప్రదాయం**

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قُلْتُ يَارَسُوْلَ اللهِ أَرَأَيْتَ إِنْ عَلِمْتُ أَيُّ لَيْلَةٍ لَيْلَةُ الْقَدْرِ مَا أَقُوْلُ فِيْهَا؟ قَالَ: (قُوْلِيْ اللَّهُمَّ إِنَّكَ عَفُوٌّ تُحِبُّ الْعَفْوَ فَاعْفُ عَنِّيْ)

رواه الترمذي[3] (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : నేను దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ "దైవప్రవక్తా! ఒకవేళ నేను ఘనమైన రేయిని పొందగలిగితే ఆ రోజు రాత్రి నేను ఏమని దుఆ చేయాలి?" అని అడిగాను. అందుకాయన "అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్ తుహిబ్బుల్ అఫ్వ ఫాఫు అన్నీ" (అల్లాహ్! నీవు మన్నించేవాడవు. మన్నింపుని ఎంతగానో ఇష్టపడతావు. కనుక నన్ను క్షమించు.) అని దుఆ చెయ్యి అని చెప్పారు. *(తిర్మిజీ-సహీహ్)*[3]

---

*1) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 324వ హదీసు*

*2) సహీహ్ బుఖారీ ఉపవాస ప్రకరణం*

*3) అల్‌బానీ గారి సహీహ్ సునసె తిర్మిజీ 3513వ హదీసు*

https://teluguislam.net



# ఫిత్రాదానం

**150వ అంశం:** ఫిత్రాదానం చేయటం విధి.

**151వ అంశం:** ఫిత్రాదానం ఉపవాస స్థితిలో జరిగిపోయిన పాపాల ప్రక్షాళన కొరకు ఉద్దేశించబడినది.

**152వ అంశం:** పండుగ నమాజుకు ముందే ఫిత్రాదానం చేయాలి. లేకపోతే అది సాధారణ దానంగా పరిగణించబడుతుంది.

**153వ అంశం:**

జకాత్ దానం పుచ్చుకోవటానికి అర్హులైనవారే ఫిత్రాదానం తీసుకోవటానికి అర్హులు.

**عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: فَرَضَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ زَكَاةَ الْفِطْرِ طُهْرَةً لِلصَّائِمِ مِنَ اللَّغْوِ وَالرَّفَثِ وَطُعْمَةً لِلْمَسَاكِيْنِ فَمَنْ أَدَّاهَا قَبْلَ الصَّلَاةِ فَهِيَ زَكَاةٌ مَقْبُوْلَةٌ، وَمَنْ أَدَّاهَا بَعْدَ الصَّلَاةِ فَهِيَ صَدَقَةٌ مِنَ الصَّدَقَاتِ.**

رواه احمد وابن ماجه[1] (صحیح)

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఉపవాసిని అతని వల్ల జరిగిన వ్యర్థమైన అశ్లీలమైన మాటల వల్ల జరిగే పాప ప్రక్షాళన చేయటం కోసం, నిరుపేదల భోజన ఏర్పాటు కోసం ఫిత్రా దానాన్ని విధిగా చేశారు. ఎవరయితే దాన్ని పండుగ నమాజ్ కంటే ముందు నెరవేరుస్తారో వారి ఫిత్రాదానం ఆమోదించబడుతుంది. మరెవరయితే నమాజ్ తర్వాత ఫిత్రాదానం చెల్లిస్తారో వారి దానం సాధారణ దానంగా పరిగణించ బడుతుంది. *(అహ్మద్, ఇబ్నెమాజా-సహీహ్)★*

**154వ అంశం:** ఫిత్రాదానం ఒక 'సా' పరిమాణంలో చెల్లించాలి. సా అనేది పావు తక్కువ మూడు సేర్లకు లేదా 2 1/2 కి.గ్రా॥లకు సమానమైన కొలమానం.

**155వ అంశం:** ఫిత్రాదానం చేయటం ప్రతి ముస్లిం విధి. అతను బానిస అయినా స్వేచ్ఛా పరుడైనా స్త్రీ అయినా, పురుషుడయినా, పెద్దవాడయినా, పిన్నవాడయినా, ఉపవాసి అయినా ఉపవాసం లేనివాడయినా జకాత్ ఇచ్చే స్తోమత కలిగిన వాడయినా లేనివాడయినా సరే;

---

★ *అల్‌బానీ గారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1480వ హదీసు*

https://teluguislam.net



عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: فَرَضَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ زَكَاةَ الْفِطْرِ مِنْ رَمَضَانَ صَاعًا مِنْ تَمْرٍ أَوْ صَاعًا مِنْ شَعِيْرٍ عَلَى الْعَبْدِ وَالْحُرِّ وَالذَّكَرِ وَالْأُنْثٰى وَالصَّغِيْرِ وَالْكَبِيْرِ مِنَ الْمُسْلِمِيْنَ. متفق عليه[1]

హజ్రత్ ఇబ్నెఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ప్రతి ముస్లిం బానిస, స్వేచ్ఛాపరుడు, స్త్రీ పురుషులు, పెద్దలు, పిన్నలు అందరూ ఒక సా బార్లీ లేదా ఒక సా ఖర్జూరపండ్లు ఫిత్రాదానంగా ఇవ్వటాన్ని విధిగా చేశారు. (బుఖారీ-ముస్లిం)[1]

గమనిక: ఒక పగలు ఒక రాత్రి భోజన సామాగ్రి కూడా లేనివారు మాత్రం ఫిత్రాదానం చెల్లించనవసరం లేదు.

**156వ అంశం :** ఫిత్రాదానం ధాన్యం రూపేణా ఇవ్వటం ఉత్తమం.

**157వ అంశం:** గోధుమలు, బియ్యం, బార్లీ, ఖర్జూరపండ్లు, కిష్మిష్, జొన్నల్లో ఏది (ఎక్కువగా) వాడుకలో ఉంటుందో అదే ఇవ్వాలి.

عَنْ أَبِيْ سَعِيْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنَّا نُخْرِجُ زَكَاةَ الْفِطْرِ صَاعًا مِنْ طَعَامٍ أَوْ صَاعًا مِنْ شَعِيْرٍ أَوْ صَاعًا مِنْ تَمْرٍ أَوْ صَاعًا مِنْ أَقِطٍ أَوْ صَاعًا مِنْ زَبِيْبٍ. متفق عليه[2]

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: మేము ఒక సా ధాన్యం గాని లేక ఒక సా బార్లీ గాని లేక ఒక సా ఖర్జూరపండ్లు గాని ఒక సా కిష్మిష్ గాని లేదా ఒక సా జున్ను గాని ఫిత్రాదానంగా ఇచ్చేవాళ్లం. (బుఖారీ-ముస్లిం)[2]

**158వ అంశం :** చివరి ఉపవాసం విరమించిన (ఇఫ్తార్ చేసుకున్న) తర్వాత నుంచి ఫిత్రాదానం చెల్లించే సమయం మొదలవుతుంది. పండుగకు ఒకటి రెండు రోజుల ముందు కూడా చెల్లించవచ్చు.

**159వ అంశం :** ఇంటిపెద్ద తన ఇంటివారి తరపు నుండి అంటే భార్య, పిల్లలు, నౌకర్ల తరపు నుండి ఫిత్రాదానం చెల్లించాలి.

عَنْ نَافِعٍ كَانَ ابْنُ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا يُعْطِيْ عَنِ الصَّغِيْرِ وَالْكَبِيْرِ حَتّٰى إِنْ كَانَ لَيُعْطِيْ عَنْ بَنِيَّ وَكَانَ ابْنُ عُمَرَ يُعْطِيْهَا الَّذِيْنَ يَقْبَلُوْنَهَا وَكَانُوْا يُعْطُوْنَ قَبْلَ الْفِطْرِ بِيَوْمٍ أَوْ يَوْمَيْنِ. رواه البخاري[1]

హజ్రత్ నాఫె (రజి) కథనం: ఇబ్నె ఉమర్ (రజి) తన ఇంట్లోని పెద్దలు, పిన్నలందరి తరఫున ఫిత్రాదానం చెల్లించేవారు. ఆఖరికి నా కుమారుల తరఫున కూడా చెల్లించేవారు. ఆయన పుచ్చుకునేవారికి ఆ దానం ఇచ్చేవారు. ఇంకా ఫిత్ర్ పండుగకు ఒకటి రెండు రోజులు ముందే ఫిత్రాదానం చెల్లించేవారు. (బుఖారీ)[3]

---

1) సహీహ్ బుఖారీ, జకాత్ ప్రకరణం
2) అల్లులు వల్ మర్జాన్ మొదటి సంపుటి 572వ హదీసు 3) జకాత్ ప్రకరణం

https://teluguislam.net



# పండుగ నమాజు

**160వ అంశం :** ఫిత్ర్ (రంజాన్) పండుగ నమాజుకు వెళ్ళేముందు తీపివస్తువు తిని వెళ్ళటం సున్నత్ (దైవప్రవక్త సంప్రదాయం).

وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لَايَغْدُوْ يَوْمَ الْفِطْرِ حَتَّى يَأْكُلَ تَمَرَاتٍ وَيَأْكُلُهُنَّ وِتْرًا. رواه البخاري[1]

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఫిత్ర్ పండుగనాడు ఖర్జూరపండ్లు తిననంతవరకు ఈద్గాహ్‌వైపు వెళ్ళేవారు కాదు. ఆయన బేసిసంఖ్యలో ఖర్జూరపండ్లు తినేవారు. *(బుఖారీ)*[1]

**161వ అంశం:** పండుగ నమాజుకు కాలినడకన వెళ్ళటం, తిరిగిరావటం సంప్రదాయం

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَخْرُجُ إِلَى الْعِيْدِ مَاشِيًا وَيَرْجِعُ مَاشِيًا رواه ابن ماجه[2] (حسن)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) కాలినడకనే ఈద్గాహ్‌కు వెళ్ళేవారు. మళ్ళీ అక్కణ్ణుంచి కాలినడకనే తిరిగొచ్చేవారు. *(ఇబ్నెమాజా-హసన్)*[2]

**162వ అంశం:** ఈద్గాహ్‌కు వెళ్ళినప్పుడు, తిరిగొచ్చినప్పుడు దారులు మార్చి నడవటం సంప్రదాయం.

وَعَنْ جَابِرِ بْنِ عَبْدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا كَانَ يَوْمُ عِيْدٍ خَالَفَ الطَّرِيْقَ رواه البخاري[1]

హజ్రత్ జాబిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) పండుగరోజు ఈద్గాహ్‌కు వెళ్ళిరావటంలో దారులు మార్చి నడిచేవారు. *(బుఖారీ)*[3]

**163వ అంశం:** పండుగ నమాజు నగరం వెలుపల విశాలమైదానంలో చేయటం సంప్రదాయం.

**164వ అంశం:** పండుగరోజు స్త్రీలు కూడా ఈద్గాహ్‌కు వెళ్ళాలి.

---

1) *ఈదైన్ ప్రకరణం*

2) *అల్‌బానీ గారి సహీహ్ సునన ఇబ్నెమాజా మొదటి సంపుటి 1071వ హదీసు*

3) *ఈదైన్ ప్రకరణం*

https://teluguislam.net



وَعَنْ أُمِّ عَطِيَّةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: أَمَرَنَا رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ نُخْرِجَ الْحُيَّضَ يَوْمَ الْعِيدَيْنِ وَذَوَاتِ الْخُدُورِ فَيَشْهَدْنَ جَمَاعَةَ الْمُسْلِمِينَ وَدَعْوَتَهُمْ وَتَعْتَزِلُ الْحُيَّضُ عَنْ مُصَلَّاهُنَّ . متفق عليه[2]

హజ్రత్ ఉమ్మె అతియ్యా (రజి) కథనం: (బక్రీద్, రంజాన్) రెండు పండుగల్లోనూ బహిష్టు స్త్రీలను, పరదా పాటించే మహిళల్ని ఈద్గాహ్‌కు తీసుకెళ్ళాలనీ, అక్కడ ఆ స్త్రీలు ముస్లింల సామూహిక నమాజులో మరియు దుఆలో పాల్గొనాలనీ దైవప్రవక్త (సల్లం) మాకు ఆజ్ఞాపించారు. అయితే బహిష్టు స్త్రీలు మాత్రం నమాజు చేయకుండా ఉండాలని ఆదేశించారు. (బుఖారీ-ముస్లిం)[1]

**165వ అంశం:** పండుగ నమాజుకు అజాన్, ఇఖామత్‌లు ఉండవు.

عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: صَلَّيْتُ مَعَ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ الْعِيدَيْنِ غَيْرَ مَرَّةٍ وَلَا مَرَّتَيْنِ بِغَيْرِ أَذَانٍ وَلَا إِقَامَةٍ. رواه مسلم[3]

హజ్రత్ జాబిర్ బిన్ సముర (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) వెంట ఒకటి రెండుసార్లు కాదు, ఎన్నో సార్లు అజాన్, ఇఖామత్‌లు లేకుండా పండుగ నమాజ్ చేశాను. (ముస్లిం)[2]

**166వ అంశం:** రెండు పండుగల సందర్భాల్లోనూ ముందు నమాజ్ చేసి ఆ తర్వాత ఖుత్బా (ఉపన్యాసం) ఇవ్వటం సంప్రదాయం.

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَأَبُوبَكْرٍ وَعُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا يُصَلُّونَ الْعِيدَيْنِ قَبْلَ الْخُطْبَةِ. متفق عليه[1]

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) (ఆయన తర్వాతి కాలంలో) హజ్రత్ అబూబకర్, హజ్రత్ ఉమర్ (రజి)లు ఖుత్బాకు ముందే నమాజ్ చేసేవారు. (బుఖారీ-ముస్లిం)[3]

**167వ అంశం:** పండుగ నమాజులో అదనంగా పన్నెండు తక్బీర్లు చెప్పటం మస్నూన్. మొదటి రకాతులో ఖిరాత్‌కు ముందు ఏడుసార్లు మరియు రెండో రకాతులో ఖిరాత్‌కు ముందు ఐదు తక్బీర్లు చెప్పాలి.

عَنْ نَافِعٍ مَوْلَى عَبْدِ اللهِ بْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّهُ قَالَ: شَهِدْتُ الْأَضْحَى وَالْفِطْرَ مَعَ أَبِي هُرَيْرَةَ فَكَبَّرَ فِي الرَّكْعَةِ الْأُولَى سَبْعَ تَكْبِيرَاتٍ قَبْلَ الْقِرَاءَةِ وَفِي الْآخِرَةِ خَمْسَ تَكْبِيرَاتٍ قَبْلَ الْقِرَاءَةِ. رواه مالك[2]

1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 511వ హదీసు
2) అల్బానీ గారి సహీహ్ ముస్లిం-సంక్షిప్తం-427వ హదీసు 3) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 509వ హదీసు

https://teluguislam.net



ఇబ్నె ఉమర్ (రజి) గారి చేత స్వేచ్ఛనొసగబడిన బానిస హజ్రత్ నాఫే (రజి) కథనం: నేను అబూ హురైరా (రజి) వెంట ఈదుల్ అజ్‌హా, ఈదుల్ ఫిత్ర్ (రంజాన్, బక్రీద్ రెండు పండుగల) నమాజులూ చేశాను. ఆయన మొదటి రకాతులో ఖిరాత్‌కు ముందు ఏడు తక్బీర్లు, రెండోరకాత్‌లో ఖిరాత్‌కు ముందు ఐదు తక్బీర్లు చెప్పారు. *(మాలిక్)*[1]

**168వ అంశం:** పండుగ నమాజుల్లో అదనపు తక్బీర్లు చెప్పినప్పుడు చేతులెత్తాలి.

عَنْ وَائِلِ بْنِ حُجْرٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ كَانَ يَرْفَعُ يَدَيْهِ مَعَ التَّكْبِيرِ. رواه أحمد[2] (حسن)

హజ్రత్ వాయిల్ బిన్ హుజ్ర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తక్బీర్ చెప్పిన ప్రతిసారీ చేతులు పైకెత్తేవారు (అంటే రఫేయదైన్ చేసేవారు). *(అహ్మద్-హసన్)*[2]

**169వ అంశం:** ఖతీబ్ ఖుత్బా ఇచ్చేటప్పుడు మధ్యలో కాసేపు కూర్చోవటం సంప్రదాయం.

عَنْ عُبَيْدِ اللهِ بْنِ عَبْدِ اللهِ بْنِ عُتْبَةَ قَالَ: السُّنَّةُ أَنْ يَخْطُبَ الْإِمَامُ فِي الْعِيدَيْنِ خُطْبَتَيْنِ يَفْصِلُ بَيْنَهُمَا بِجُلُوسٍ. رواه الشافعي[1]

హజ్రత్ ఉబైదుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉత్బా (రజి)కథనం: రెండు పండుగల సందర్భాల్లోనూ ఇమామ్ రెండు ఖుత్బాలు పఠించటం మధ్యలో కాసేపు కూర్చొని రెండింటినీ వేరు పరచటం (దైవప్రవక్త) విధానం. *(షాఫయీ)*[3]

గమనిక : ఈ హదీసు నిరాధారమైనది. పండుగ పూట ఒకే ఖుత్బా యివ్వటం ప్రవక్తగారి సాంప్రదాయం.

**170వ అంశం :** పండుగ నమాజుకు ముందుగాని తర్వాతగాని ఎలాంటి (నఫిల్ లేక సున్నత్) నమాజూ లేదు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: خَرَجَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمَ أَضْحَى أَوْفِطْرٍ فَصَلَّى رَكْعَتَيْنِ لَمْ يُصَلِّ قَبْلَهُمَا وَلَا بَعْدَهُمَا. رواه مسلم[2]

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) అజ్‌హా (బక్రీద్) పండుగ నాడో లేక ఫిత్ర్ (రంజాన్) పండుగ నాడో (ఇంటినుండి) బయలు దేరారు. ఆ రోజు ఆయన రెండు రకాతుల పండుగ నమాజ్ చేశారు. దానికి ముందుగాని తర్వాతగాని ఎలాంటి నమాజూ చేయలేదు. *(ముస్లిం)*[4]

**171వ అంశం:** పండుగ నమాజుల్ని ఆలస్యంగా చేయటం అవాంఛనీయం.

**172వ అంశం :** ఫిత్ర్ పండుగ నమాజు ఇష్రాఖ్ నమాజు వేళలో చేయాలి.

---

*1) నమాజు ప్రకరణం 2) అల్‌బానీ గారి ఇర్వావుల్ గలీల్ మూడో సంపుటి 641వ హదీసు*
*3) నమాజ్ ప్రకరణం - 463వ హదీసు 4) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం*

https://teluguislam.net



عَنْ عَبْدِ اللهِ بْنِ بُسْرٍ صَاحِبِ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُ خَرَجَ مَعَ النَّاسِ يَوْمَ عِيْدِ فِطْرٍ أَوْ أَضْحَى فَأَنْكَرَ إِبْطَاءَ الْإِمَامِ وَقَالَ: إِنَّا كُنَّا قَدْ فَرَغْنَا سَاعَتَنَا هٰذَا وَذٰلِكَ حِيْنَ التَّسْبِيْحِ. رواه ابوداؤد وابن ماجه[1] (صحيح)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (రజి) కథనం ప్రకారం తానొకసారి ఫిత్ర్‌పండుగరోజో లేక అజ్‌హాపండుగ రోజో ప్రజలవెంట ఈద్గాహ్‌కు బయలు దేరారు. అప్పుడు తాను ఇమామ్ ఆలస్యాన్ని నిరసిస్తూ, "(దైవప్రవక్త కాలంలో) మేమయితే ఇప్పటికి నమాజు ముగించుకొని ఉండేవాళ్ళం" అని అన్నారు. అప్పుడది ఇష్రాఖ్ వేళ. *(అబూదావూద్, ఇబ్నెమాజా-సహీహ్)*[1]

**173వ అంశం:** ఖుర్బానీ పండుగ నమాజు త్వరగా, ఫిత్ర్ పండుగ నమాజు కాస్తంత ఆలస్యంగా చేయాలి.

عَنْ أَبِي الْحُوَيْرِثِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَتَبَ إِلَى عَمْرِو بْنِ حَزْمٍ وَهُوَ بِنَجْرَانَ: (عَجِّلِ الْأَضْحَى وَأَخِّرِ الْفِطْرَ وَذَكِّرِ النَّاسَ) رواه الشافعي[2]

హజ్రత్ అబుల్ హువైరిస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నజ్‌రాన్ ప్రాంతానికి గవర్నరు అయిన అమ్ర్ బిన్ హజమ్ (రజి)కు ఓ లేఖలో ఈ విధంగా హితోపదేశం చేశారు: "ఖుర్బానీ పండుగ నమాజు త్వరగానూ ఫిత్ర్ పండుగ నమాజు ఆలస్యంగానూ చేయండి. ఖుత్బా (ఉపన్యాసం)లో ప్రజలకు మంచిని గురించి బోధించండి". *(షాఫయీ)*[2]

**174వ అంశం:** ఈద్గాహ్‌కు వెళ్ళేటప్పుడు, తిరిగొచ్చేటప్పుడు అత్యధికంగా తక్బీర్లు పఠించటం సున్నత్

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّهُ كَانَ يَغْدُوْ إِلَى الْمُصَلَّى يَوْمَ الْفِطْرِ إِذَا طَلَعَتِ الشَّمْسُ فَيُكَبِّرُ حَتَّى يَأْتِيَ الْمُصَلَّى ثُمَّ يُكَبِّرُ بِالْمُصَلَّى حَتَّى إِذَا جَلَسَ الْإِمَامُ تَرَكَ التَّكْبِيْرَ. رواه الشافعي[3]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) పండుగరోజు ఉదయాన్నే సూర్యోదయం అయిన వెంటనే తక్బీర్లు పఠిస్తూ ఈద్గాహ్‌కు వెళ్ళేవారు. ఈద్గాహ్‌లో కూడా తక్బీర్లు పఠిస్తూ ఉండేవారు. ఆఖరికి ఇమామ్ (ఖుత్బా ఇవ్వటం కోసం వేదికమీద) కూర్చోగానే తక్బీర్లు పఠించటం ఆపేసేవారు. *(షాఫయీ)*[3]

**175వ అంశం:** మస్నూన్ తక్బీర్ వచనాలు ఇవి

عَنِ ابْنِ مَسْعُوْدٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ كَانَ يُكَبِّرُ أَيَّامَ التَّشْرِيْقِ: اللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ لَا إِلٰهَ إِلَّا اللهُ وَاللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ وَلِلّٰهِ الْحَمْدُ. رواه ابن ابي شيبة[3] (صحيح)

---

1) అల్బానీ గారి సహీహ్ సునన ఇబ్నెమాజా మొదటి సంపుటి 1005వ హదీసు
2) నమాజ్ ప్రకరణం - 442వ హదీసు 3) నమాజ్ ప్రకరణం - 445వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ (రజి) తష్రీఖ్ దినాల్లో (అంటే జుల్ హిజ్జామాసపు (11,12,13 తేదీల్లో) ఈ తక్బీర్ వచనాలు పఠిస్తూ ఉండేవారు.

"అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హమ్ద్" (ఇబ్నె అబీషైబా-సహీహ్)[1]

**176వ అంశం:** ఫిత్ర్ పండుగ నమాజుకు వెళ్ళేముందు, ఖుర్బానీ పండుగ నమాజ్ తర్వాత ఏమైనా తినటం సంప్రదాయం.

عَنْ عَبْدِاللهِ بْنِ بُرَيْدَةَ عَنْ أَبِيهِ قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لَا يَخْرُجُ يَوْمَ الْفِطْرِ حَتَّى يَطْعَمَ وَلَا يَطْعَمُ يَوْمَ الْأَضْحَى حَتَّى يُصَلِّيَ. رواه الترمذي[2]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బురైదా తన తండ్రి నుండి చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) ఫిత్ర్ పండుగ నమాజ్‌కు వెళ్ళేముందు తప్పకుండా ఏదయినా వస్తువు తిని వెళ్ళేవారు. అలాగే ఖుర్బానీ పండుగ నమాజు చేసేవరకూ ఆయన ఏమీ తినేవారు కాదు. (తిర్మిజీ)[2]

**177వ అంశం :** ఒకవేళ శుక్రవారం రోజు పండుగ వస్తే రెండింటినీ నెరవేర్చటం ఉత్తమం. ఒకవేళ పండుగ నమాజ్ తర్వాత జుమాకు బదులు జుహర్ నమాజ్ చేసుకున్నా ఫర్వాలేదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُ قَالَ: قَدِ اجْتَمَعَ فِي يَوْمِكُمْ هٰذَا عِيدَانِ فَمَنْ شَاءَ أَجْزَأَهُ عَنِ الْجُمُعَةِ وَإِنَّا مُجَمِّعُونَ إِنْ شَاءَ اللهُ تَعَالَى. رواه ابوداود وابن ماجه[3] (صحيح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఈ రోజు రెండు పండుగలూ (ఒకటి పండుగ, రెండోది శుక్రవారం) కలిసొచ్చాయి. కనుక ఎవరయినా జుమా నమాజ్ చేయకుండా కేవలం పండుగ నమాజ్ చేసుకున్నా సరిపోతుంది. మేము మాత్రం (పండుగ నమాజ్, జుమా నమాజ్) రెండూ చేస్తాం. (అబూదావూద్, ఇబ్నెమాజా-సహీహ్)[3]

**178వ అంశం:** ఆకాశం మేఘావృతమై ఉండటం వల్ల చంద్రుడు కనిపించకుండా ఉండి మరునాడు ఉపవాసం మొదలు పెట్టిన తర్వాత చంద్రుడు కని పించాడని తెలిస్తే అప్పటికప్పుడు ఉపవాసం విరమించేయాలి.

---

1) అల్‌బానీ గారి ఇర్వావుల్ గలీల్ 3/125

2) అల్‌బానీ గారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 447వ హదీసు

3) అల్‌బానీ గారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపు- 1083వ హదీసు

https://teluguislam.net



**179వ అంశం:** సూర్యుడు నెత్తినుండి వాలకముందే చంద్రుడు కనిపించాడని తెలిస్తే అదే రోజు పండుగ చేసుకోవాలి. ఒకవేళ సూర్యుడు వాలిన తర్వాత తెలిస్తే మాత్రం పండుగ మరునాడు చేసుకోవాలి.

عَنْ أَبِي عُمَيْرِ بْنِ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُمَا عَنْ عُمُومَةٍ لَهُ مِنْ أَصْحَابِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّ رَكْبًا جَاءُوا إِلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَشْهَدُونَ أَنَّهُمْ رَأَوُا الْهِلَالَ بِالْأَمْسِ فَأَمَرَهُمْ: أَنْ يُفْطِرُوا، وَإِذَا أَصْبَحُوا أَنْ يَغْدُوا إِلَى مُصَلَّاهُمْ.

رواه ابوداود (صحيح)[1]

హజ్రత్ అబూ ఉమైర్ బిన్ అనస్ (రజి) దైవప్రవక్త అనుచరులయిన తన బాబాయిల నుండి చేసిన కథనం ప్రకారం కొంతమంది రౌతులు దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి తాము గతదినం (షవ్వాల్ మాసపు) చంద్రుణ్ణి చూశామని సాక్ష్యం చెప్పారు. వారు చెప్పింది వినగానే దైవప్రవక్త (సల్లం) తన అనుచరుల్ని ఆ రోజు ఉపవాసం విరమించేయుమని ఆదేశించారు. ఆ తర్వాత "రేపుదయం (పండుగ నమాజ్ కోసం) అందరూ ఈద్గాహ్‌కు రావాలి" అని ప్రకటించారు. (అబూదావూద్-సహీహ్)★

**180 వ అంశం :** పండుగ నమాజు అందనివారు లేక వ్యాధి మొదలగు కారణాల వల్ల ఈద్గాహ్‌కు వెళ్ళలేకపోయినవారు ఒంటరిగానే రెండు రకాతుల నమాజ్ చేసుకోవాలి.

**181వ అంశం :** పల్లెల్లో కూడా పండుగ నమాజ్ చేయాలి.

أَمَرَ أَنَسُ بْنُ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ مَوْلَاهُمُ ابْنَ أَبِي غَنِيَّةَ بِالزَّاوِيَةِ فَجَمَعَ أَهْلَهُ وَبَنِيهِ وَصَلَّى كَصَلَاةِ أَهْلِ الْمِصْرِ وَتَكْبِيرِهِمْ، وَقَالَ عِكْرِمَةُ أَهْلُ السَّوَادِ يَجْتَمِعُونَ فِي الْعِيدِ يُصَلُّونَ رَكْعَتَيْنِ كَمَا يَصْنَعُ الْإِمَامُ وَقَالَ عَطَاءٌ: إِذَا فَاتَهُ الْعِيدُ صَلَّى رَكْعَتَيْنِ. رواه البخاري[2]

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) తన బానిస అయినా ఇబ్నె అబూ గనియ్యాను మారుమూల గ్రామంలో నమాజ్ చేయించమని ఆదేశించారు. అప్పుడాయన అనస్ ఇంటివారిని ఆయన కుమారులనందర్నీ కూడగట్టారు. ఆ తర్వాత వారందరూ పట్టణ వాసులు తక్బీర్లు చెప్పి నమాజ్ చేసినట్టుగా నమాజ్ చేశారు.

హజ్రత్ ఇక్రిమా (రజి) ఇలా అంటున్నారు: పండుగ రోజు పల్లెవాసులందరూ ఒకచోట చేరి ఇమామ్ చేసినట్టుగా రెండు రకాతుల నమాజ్ చేయాలి.

---

★ అల్బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ మొదటి సంపుటి 1026వ హదీసు

https://teluguislam.net



అతా (రహ్మతుల్లై) ఇలా అన్నారు: పండుగ నమాజ్ (సామూహికంగా) చేయలేకపోయినవారు (ఒంటరిగా) రెండు రకాతులు చేసుకోవాలి. (బుఖారీ)[1]

**182 వ అంశం:** అజ్‌హా పండుగనాడు నమాజ్ చేసి ఖుత్బా విన్న తర్వాత ఆర్థిక స్తోమత కలిగినవారు ఖుర్బానీ ఇవ్వటం సున్నతె ముఅక్కదా.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (مَنْ وَجَدَ سَعَةً لِأَنْ يُضَحِّيَ فَلَمْ يُضَحِّ فَلَا يَحْضُرُ مُصَلَّانَا) رواه الحاكم[2]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) 'ఖుర్బానీ ఇచ్చే స్తోమత ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వనివాడు మా మస్జిద్‌కు రారాదు' అని అన్నారు. (హాకిమ్)[2]

**183వ అంశం :** ఖుర్బానీ నియమాలు

عَنْ أَنَسٍ قَالَ: ضَحَّى رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِكَبْشَيْنِ أَمْلَحَيْنِ أَقْرَنَيْنِ ذَبَحَهُمَا بِيَدِهِ وَسَمَّى وَكَبَّرَ. قَالَ: رَأَيْتُهُ وَاضِعًا قَدَمَهُ عَلَى صِفَاحِهِمَا وَيَقُوْلُ: بِسْمِ اللهِ وَاللهُ أَكْبَرُ. متفق عليه[3]

హజ్రత్ అనస్ (రజి) కథనం: (ఖుర్బానీ పండుగ రోజున) దైవప్రవక్త (సల్లం) తెలుపు నలుపు రంగులు కలిగి కొమ్ములు తిరిగివున్న రెండు గొర్రెలను తమ స్వహస్తాలతో జిబహ్ చేశారు. ఆయన వాటిని జిబహ్ చేసేటప్పుడు వాటి మెడలమీద కాలుపెట్టి "బిస్మిల్లాహి అల్లాహుఅక్బర్" అని పఠించి జిబహ్ చేయటం నేను చూశాను. ( బుఖారీ-ముస్లిం)[3]

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: أَمَرَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِحَدِّ الشِّفَارِ وَأَنْ تُوَارَى عَنِ الْبَهَائِمِ وَقَالَ: (إِذَا ذَبَحَ أَحَدُكُمْ فَلْيُجْهِزْ) رواه ابن ماجه[4] (حسن)

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: (మీరు ఖుర్బానీ ఇవ్వదలచుకుంటే ముందుగానే)కత్తుల్ని బాగా పదునుపెట్టి ఉంచుకోండి. అవి బలిపశువులకు కనిపించకుండా జాగ్రత్తపడండి. జిబహ్ చేసేటప్పుడు తొందరగా జిబహ్ చేయండి. (ఇబ్నె మాజా-హసన్)[4]

**184వ అంశం:** ఒక యేడాది వయసున్న పొట్టేలును ఖుర్బానీ ఇవ్వవచ్చు.

عَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: ضَحَّيْنَا مَعَ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِالْجَذَعِ مِنَ الضَّأْنِ. رواه النسائي[1] (صحيح)

---

1) ఈదైన్ ప్రకరణం 2) అల్‌బానీగారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ మొదటి సంపుటి 1079వ హదీసు
3) అల్‌బానీగారి మిష్కాతుల్ మసాబీహ్ మొదటి సంపుటి 1453వ హదీసు
4) అల్‌బానీ గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ మొదటి సంపుటి 1083వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ ఉఖబా బిన్ ఆమిర్ (రజి) కథనం: మేము దైవప్రవక్త (సల్లం)తో పాటు ఒక యేడాది వయసున్న గున్న పొట్టేలును ఖుర్బానీ ఇచ్చాము. (నసాయి-సహీహ్)[1]

**185వ అంశం:** ఏడుగురు కలిసి ఒక ఆవునిగాని లేదా ఒంటెనుగాని ఖుర్బానీ ఇవ్వవచ్చు.

عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: أَمَرَنَا رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ نَشْتَرِكَ فِي الْإِبِلِ وَالْبَقَرِ كُلُّ سَبْعَةٍ مِنَّا فِي بَدَنَةٍ. متفق عليه[2]

హజ్రత్ జాబిర్ (రజి) కథనం: ఒక ఒంటె లేక ఒక ఆవు ఖుర్బానీలో ఏడుగురు భాగం పంచుకోవచ్చని దైవప్రవక్త (సల్లం) మాకు చెప్పారు. (బుఖారీ-ముస్లిం)[2]

**186వ అంశం:** ఇంటి పెద్ద తరపున ఇవ్వబడిన ఖుర్బానీ ఆ ఇంటివారందరి తరపున ఇవ్వబడినట్లుగా పరిగణించబడుతుంది.

عَنْ عَطَاءِ بْنِ يَسَارٍ قَالَ: سَأَلْتُ أَبَا أَيُّوبَ الْأَنْصَارِيَّ كَيْفَ كَانَتِ الضَّحَايَا فِيكُمْ عَلَى عَهْدِ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: كَانَ الرَّجُلُ فِي عَهْدِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُضَحِّي بِالشَّاةِ عَنْهُ وَعَنْ أَهْلِ بَيْتِهِ رواه ابن ماجه والترمذي[3] (صحيح)

హజ్రత్ అతా బిన్ యసార్ (రహ్మలై) కథనం: నేను అబూ అయ్యూబ్ అన్సారీ (రజి)ని "దైవప్రవక్త (సల్లం) కాలంలో మీరు ఖుర్బానీ ఏ విధంగా ఇచ్చేవార"ని అడిగాను. అందు కాయన సమాధానమిస్తూ, "దైవప్రవక్త కాలంలో ప్రతి వ్యక్తి తన తరపున తన ఇంటివారి తరపున ఒకే ఖుర్బానీ ఇచ్చేవాడు" అని చెప్పారు. (ఇబ్నె మాజా, తిర్మిజీ-సహీహ్)[3]

**187వ అంశం:** అజ్‌హా పండుగ నమాజ్ కంటే ముందు ఇవ్వబడే ఖుర్బానీ చెల్లదు.

عَنْ أَنَسٍ قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمَ النَّحْرِ: (مَنْ كَانَ ذَبَحَ قَبْلَ الصَّلَاةِ فَلْيُعِدْ . متفق عليه[1]

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఖుర్బానీ పండుగ రోజు ఇలా అన్నారు: ఎవరయినా నమాజ్ కంటే ముందు ఖుర్బానీ ఇస్తే వారు మళ్ళీ ఖుర్బానీ ఇవ్వాలి. (బుఖారీ-ముస్లిం)[4]

---

1) *అల్‌బానీ గారి సహీహ్ సుననె నసాయి మూడోసంపుటి 3080వ హదీసు*
2) *నైలుల్ అవ్‌తార్ హజ్ ప్రకరణం*
3) *అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 5246వ హదీసు*
4) *అల్లూలు వల్ మర్జాన్ రెండో సంపుటి 1282వ హదీసు*

https://teluguislam.net



**188వ అంశం:** ఖుర్బానీ ఇవ్వదలచుకున్నవారు జుల్‌హిజ్జా మాసపు నెలవంక చూసినప్పటి నుంచి ఖుర్బానీ ఇచ్చేవరకు గోళ్లు, వెంట్రుకలు కత్తిరించు కోకుండా ఉండాలి.

**عَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللّٰهُ عَنهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا دَخَلَ الْعَشْرُ فَأَرَادَ أَحَدُكُمْ أَنْ يُضَحِّيَ فَلَا يَمَسَّ مِنْ شَعْرِهِ وَلَا بَشَرِهِ شَيْئًا.**

رواه ابن ماجه[1] (صحيح)

హజ్రత్ ఉమ్మె సలమా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: జుల్‌హిజ్జా మాసపు పదో తేదీన (అంటే పండుగ రోజు) ఖుర్బానీ ఇవ్వదలచుకున్నవారు తమ శరీరంలోని ఏ అవయవం నుండి కూడా వెంట్రుకల్ని, గోళ్లని కత్తిరించుకోరాదు.

*(ఇబ్నెమాజా-సహీహ్)*[1]

**189వ అంశం :** ఖుర్బానీ మాంసాన్ని నిల్వ ఉంచుకోవచ్చు.

**عَنْ جَابِرٍ قَالَ: كُنَّا لَا نَأْكُلُ مِنْ لُحُومِ بُدْنِنَا فَوْقَ ثَلَاثِ مِنًى فَرَخَّصَ لَنَا رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: (كُلُوْا وَتَزَوَّدُوْا)** متفق عليه[2]

హజ్రత్ జాబిర్ (రజి) కథనం: మొదట్లో మేము 'మినా'లో ఉండే మూడురోజులు తప్ప ఖుర్బానీ మాంసాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచుకొని తినేవాళ్ళం కాదు. అయితే ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) మాకు అందుకు అనుమతినిస్తూ "తినండి. నిల్వకూడా ఉంచుకోండి" అని అన్నారు. *(బుఖారీ-ముస్లిం)*[2]

**190వ అంశం:** ఖుర్బానీ పశువుని ఏదయినా సమాధి లేక దర్గా చుట్టూ ప్రదక్షిణాలు చేయించే ఆచారానికి దైవప్రవక్త విధానంలో ఎలాంటి ఆధారం లభించదు.

**191వ అంశం:** పండుగ నమాజ్ తర్వాత పరస్పరం ఆలింగనం చేసుకునే ఆచారానికి కూడా దైవప్రవక్త విధానంలో ఎలాంటి రుజువు లభించదు.

---

*1) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 2548వ హదీసు*

*2) అల్లూలు వల్ మర్జాన్ రెండో సంపుటి 1289వ హదీసు*

https://teluguislam.net



# ఉపవాస వ్రతానికి సంబంధించి బలహీనమైన, కాల్పనికమైన హదీసులు

1) (إِذَا كَانَ أَوَّلُ لَيْلَةٍ مِنْ شَهْرِ رَمَضَانَ نَادَى الْجَلِيلُ رِضْوَانَ خَازِنَ الْجِنَانِ. فَيَقُولُ: لَبَّيْكَ وَسَعْدَيْكَ وَفِيهِ: أَمَرَهُ بِفَتْحِ الْجَنَّةِ وَأَمَرَ مَالِكٌ بِتَغْلِيقِ النَّارِ)

రమజాన్ మాసపు తొలి రాత్రిన దేవుడు స్వర్గ పర్యవేక్షక దూత అయిన "రిజ్వాన్"ను పిలుస్తాడు. దానికి అతడు "సెలవీయండి. దేవా!" అని అంటాడు. అప్పుడు దేవుడు అతన్ని స్వర్గద్వారాలు తెరువమని ఆదేశిస్తాడు. ఆ తర్వాత నరక పర్యవేక్షక దూత అయిన మాలిక్‌ను పిలిచి నరకద్వారాలు మూసివేయమని అజ్ఞాపిస్తాడు.

గమనిక : ఈ హదీసు కాల్పనికమైనది.

2) أَنَّ النَّبِيَّ ﷺ قَالَ وَقَدْ أَهَلَّ رَمَضَانُ: (لَوْ عَلِمَ الْعِبَادُ مَا فِي رَمَضَانَ لَتَمَنَّتْ أُمَّتِي أَنْ يَكُونَ رَمَضَانُ السَّنَةَ كُلَّهَا)

రమజాన్ నెలవంక ఉదయించినప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : ప్రజలకు గనక రమజాన్ నెల గొప్పదనం తెలిస్తే వారు సంవత్సరమంతా రమజాన్ మాసమే ఉండాలని కోరుకుంటారు.

గమనిక : ఈ హదీసు కాల్పనికమైనది.

3) (إِذَا كَانَ (اول ٣) لَيْلَةٍ مِنْ شَهْرِ رَمَضَانَ، نَظَرَ اللهُ إِلَى خَلْقِهِ الصِّيَامِ، وَإِذَا نَظَرَ اللهُ إِلَى عَبْدٍ لَمْ يُعَذِّبْهُ)

"రమజాన్ మాసపు మొదటి మూడు రాత్రుల్లో దేవుడు ఉపవాసుల వైపు చూస్తాడు. దేవుడు గనక ఒక దాసుని వైపు చూస్తే ఇక అతనికి శిక్ష విధించడు".

గమనిక : ఈ హదీసు కాల్పనికమైనది.

4) (إِنَّ اللهَ تَبَارَكَ وَتَعَالَى لَيْسَ بِتَارِكٍ أَحَدًا مِنَ الْمُسْلِمِينَ صَبِيحَةَ أَوَّلِ يَوْمٍ مِنْ شَهْرِ رَمَضَانَ إِلَّا غَفَرَ لَهُ)

దేవుడు రమజాన్ నెలలోని తొలిరోజు ఉదయమే ముస్లింలందరినీ క్షమించేస్తాడు.

గమనిక : ఈ హదీసు పరంపరలోని ఒక ఉల్లేఖకుడు పచ్చి అబద్ధాల కోరు.

https://teluguislam.net



5) (إِنَّ اللهَ تَبَارَكَ وَتَعَالَى فِي كُلِّ لَيْلَةٍ مِنْ رَمَضَانَ عِنْدَ الْإِفْطَارِ أَلْفَ أَلْفِ عَتِيقٍ مِنَ النَّارِ)

రమజాన్ మాసంలో ఇఫ్తార్ సమయంలో దేవుడు ప్రతిరోజూ లక్షమందిని నరకం నుండి విముక్తుల్ని చేస్తూ ఉంటాడు.
గమనిక : ఈ హదీసు కాల్పనికమైనది.

6) (صُوْمُوْا تَصِحُّوْا)

"ఉపవాసం ఉండండి. ఆరోగ్యాన్ని పొందండి".
గమనిక : ఈ హదీసు ప్రజలు కల్పించుకున్నది.

7) (لِكُلِّ شَيْءٍ زَكَاةٌ، وَزَكَاةُ الْجَسَدِ الصَّوْمُ)

ప్రతి వస్తువులోనూ జకాత్ చెల్లించవలసి ఉంటుంది. దేహం నుండి చెల్లించవలసిన జకాత్ ఉపవాసం.
గమనిక : ఈ హదీసు ఆధారాలు బలహీనమైనవి.

8) (ثَلَاثَةٌ لَا يُسْأَلُوْنَ عَنْ نَعِيمِ الْمَطْعَمِ وَالْمَشْرَبِ: الْمُفْطِرُ، وَالْمُتَسَحِّرُ، وَصَاحِبُ الضَّيْفِ، وَثَلَاثَةٌ لَا يُسْأَلُوْنَ عَنْ سُوْءِ الْخُلُقِ: الْمَرِيْضُ، وَالصَّائِمُ، وَالْإِمَامُ الْعَادِلُ)

ముగ్గురు వ్యక్తుల్ని వారికి ప్రసాదించబడిన అన్నపానీయాల వరాల గురించి ప్రశ్నించటం జరగదు. 1) ఇఫ్తార్ చేసేవాడిని 2) సహరీ తినేవాడిని 3)ఆతిథ్యకర్తని. ముగ్గురు వ్యక్తులు అనైతికమైన పనులకు పాల్పడినప్పటికీ వారిని నిలదీయటం జరగదు. 1) వ్యాధిగ్రస్తుణ్ణి 2) ఉపవాసిని 3) న్యాయంగా పరిపాలించే రాజుని.
గమనిక : ఈ హదీసు ఆధారాల్లోని ఒక ఉల్లేఖకుడు స్వయంగా హదీసులు అల్లి ప్రచారం చేసేవాడు.

9) مَنْ فَطَّرَ صَائِمًا عَلَى طَعَامٍ وَشَرَابٍ مِنْ حَلَالٍ صَلَّتْ عَلَيْهِ الْمَلَائِكَةُ

"హలాల్ సొమ్ముతో ఇఫ్తార్ చేయించిన వారి కోసం దైవదూతలు కారుణ్య ప్రార్థనలు చేస్తారు".
గమనిక : ఈ హదీసు నిరాధారమైనది.

https://teluguislam.net



10) إِنَّ اللهَ أَوْحَى إِلَى الْحَفَظَةِ أَنْ لَا تَكْتُبُوا عَلَى صُوَّامِ عَبِيْدِي بَعْدَ الْعَصْرِ سَيِّئَةً.

ఉపవాసం పాటించే నా దాసుల పాపాలను అస్ర్ నమాజు తర్వాత నుంచి నమోదు చేయవలసిన అవసరం లేదని దేవుడు కిరామన్ కాతిబీన్ (దాసుల పాపాలను నమోదు చేసే దూతలు)కి ఆదేశించాడు.

గమనిక : ఈ హదీసు ఆధారాల్లోని ఒక వ్యక్తి విశ్వసనీయుడు కాడు.

11) مَنْ أَفْطَرَ عَلَى تَمْرَةٍ مِنْ حَلَالٍ زِيْدَ فِي صَلَاتِهِ أَرْبَعُمِائَةِ صَلَاةٍ

హలాల్ సొమ్ము నుండి వచ్చిన ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేసిన వారి నమాజుల పుణ్యాల్ని నాలుగొందల రెట్లు పెంచటం జరుగుతుంది.

గమనిక : ఈ హదీసు ఆధారాల్లోని ఒక ఉల్లేఖకుడు. స్వయంగా హదీసుల్ని అల్లి ప్రచారం చేసేవాడు.

12) خَمْسٌ يُفَطِّرْنَ الصَّائِمَ وَيَنْقُضْنَ الْوُضُوْءَ: الْكِذْبُ وَالنَّمِيْمَةُ، وَالْغِيْبَةُ، وَالنَّظَرُ بِشَهْوَةٍ، وَالْيَمِيْنُ الْكَاذِبَةُ.

ఐదు విషయాలు ఉపవాసాన్ని, వుజూని భంగపరుస్తాయి. (1) అబద్ధం (2) చాడీలు (3) పరోక్ష నింద (4) లైంగిక కోర్కెతో చూడటం (5) అబద్ధపు ప్రమాణం.

గమనిక : ఈ హదీసు ఆధారాల్లో ఒకడు పచ్చి అబద్ధాల కోరు.

13) مَنْ أَفْطَرَ يَوْمًا مِنْ رَمَضَانَ فَلْيُهْدِ بَدَنَةً فَإِنْ لَمْ يَجِدْ فَلْيُطْعِمْ ثَلَاثِيْنَ صَاعًا مِنْ تَمْرٍ، الْمَسَاكِيْنَ.

రమజాన్ నెలలో ఒకరోజు ఉపవాసం మానుకున్నవాడు ఒక ఒంటెను ఖుర్బానీ ఇవ్వాలి. ఖుర్బానీ ఇవ్వలేనివాడు ముప్పై 'సా'ల (అంటే 75 కి.గ్రా)ల ఖర్జూర పండ్లు పేదలకు పంచి పెట్టాలి.

గమనిక : ఈ హదీసు ఉల్లేఖకుల్లో ఒక వ్యక్తి అబద్ధాల కోరు.

14) مَنْ أَفْطَرَ يَوْمًا مِنْ رَمَضَانَ مِنْ غَيْرِ رُخْصَةٍ وَلَا عُذْرٍ، كَانَ عَلَيْهِ أَنْ يَصُوْمَ ثَلَاثِيْنَ يَوْمًا، وَمَنْ أَفْطَرَ يَوْمَيْنِ كَانَ عَلَيْهِ سِتُّوْنَ، وَمَنْ أَفْطَرَ ثَلَاثًا كَانَ عَلَيْهِ تِسْعُوْنَ يَوْمًا.

https://teluguislam.net



రమజాన్ మాసంలో నిష్కారణంగా ఒక ఉపవాసం వదలి పెట్టినందుకు గాను ముప్ఫై ఉపవాసాలుండాలి. రెండు ఉపవాసాలు వదలి పెడితే అరవై ఉపవాసాలుండాలి. మూడు రోజులు వదలి పెడితే తొంభై ఉపవాసాలుండాలి.
గమనిక : ఈ హదీసు నిరాధారమైనది.

15) صُمِ الْبِيضَ، أَوَّلُ يَوْمٍ يَعْدِلُ ثَلَاثَةَ آلَافِ سَنَةٍ وَالْيَوْمُ الثَّانِيْ يَعْدِلُ عَشْرَةَ آلَافِ سَنَةٍ وَالْيَوْمُ الثَّالِثُ يَعْدِلُ عِشْرِيْنَ أَلْفَ سَنَةٍ.

పున్నమి దినాల్లో (అంటే చాంద్రమానం ప్రకారం నెలలోని 13, 14, 15 తారీకుల్లో) ఉపవాసం ఉండండి. మొదటి రోజు ఉపవాసం పాటిస్తే మూడువేల సంవత్సరాలు ఉపవాసం పాటించినంత పుణ్యం లభిస్తుంది. రెండో రోజు ఉపవాసం పాటిస్తే పదివేల సంవత్సరాలు ఉపవాసం పాటించినంత పుణ్యం లభిస్తుంది. మూడో రోజు ఉపవాసం పాటిస్తే ఇరవై వేల సంవత్సరాలు ఉపవాసం పాటించినంత పుణ్యం లభిస్తుంది.
గమనిక : ఈ హదీసు ఆధారాల్లోని ఒక ఉల్లేఖకుడు స్వయంగా హదీసుల్ని కల్పించి ప్రచారం చేసేవాడు.

16) رَجَبُ شَهْرُ اللهِ، وَشَعْبَانُ شَهْرِيْ وَرَمَضَانُ شَهْرُ أُمَّتِيْ، فَمَنْ صَامَ مِنْ رَجَبَ يَوْمَيْنِ، فَلَهُ مِنَ الْأَجْرِ ضِعْفَانِ، وَوَزْنُ كُلِّ ضِعْفٍ مِثْلُ جِبَالِ الدُّنْيَا.

రజబ్ దేవుని నెల. షాబాన్ నా నెల. రమజాన్ నా అనుచర సమాజ నెల. ఎవరయితే రజబ్ నెలలో రెండు రోజులు ఉపవాసం పాటిస్తారో వారికి రెట్టింపు పుణ్యం లభిస్తుంది. అందులో ఒక్కో మెట్టు ప్రపంచంలోని ఒక పర్వతమంత ఉంటుంది.
సూచన : పైన పేర్కొనబడిన హదీసులన్నీ ఇమామ్ షౌకానీ (రహ్మలై) గారి గ్రంథం "అల్‌ఫవాయిదుల్ మజ్‌మూఆ ఫిల్ అహాదీసిల్ మౌజూఆ" నుండి గ్రహించబడినవి. మరిన్ని వివరాల కోసం మీరు ఆ పుస్తకం చూడగలరు.

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْ بِنِعْمَتِهِ تَتِمُّ الصَّالِحَاتُ
وَأَلْفُ أَلْفِ صَلَاةٍ وَسَلَامٍ عَلٰى
أَفْضَلِ الْبَرِيَّاتِ وَعَلٰى آلِهِ وَأَصْحَابِهِ
أَجْمَعِيْنَ بِرَحْمَتِكَ يَا أَرْحَمَ الرَّاحِمِيْنَ ○

https://teluguislam.net



# మా ప్రచురణల వివరాలు

1) ఏకదైవారాధన - ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ (ఉర్దూ, ఆంగ్లం, తెలుగు, సింధీ, హిందీ)
2) ఖుర్‌ఆన్, హదీసుల వెలుగులో ప్రవక్త(స) విధానం ,, (ఉర్దూ, ఆంగ్లం, తెలుగు, హిందీ, సింధీ)
3) పరిశుభ్రతా ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం, సింధీ)
4) నమాజ్ ఆదేశాలు ,, (ఉర్దూ, తెలుగు, సింధీ)
5) జనాజా ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం, సింధీ, తెలుగు)
6) దరూద్ శుభాల1 ,, (ఉర్దూ, తెలుగు)
7) ప్రార్థనల(దుఆ) పుస్తకం ,, (ఉర్దూ, తెలుగు, సింధీ)
8) జకాత్ ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం)
9) ఉపవాసాల ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం, సింధీ, తెలుగు)
10) హజ్, ఉమ్రా ఆదేశాలు ,, (ఉర్దూ, తెలుగు)
11) నికాహ్ ఆదేశాలు ,, (ఉర్దూ)
12) తలాఖ ఆదేశాలు ,, (ఉర్దూ)
13) స్వర్గం సందర్శనం ,, (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
14) నరకం విశేషాలు ,, (ఉర్దూ, తెలుగు)
15) సమాధి సంగతులు ,, (ఉర్దూ, తెలుగు)
16) షిఫాఅత్ ఆదేశాలు ,, (ఉర్దూ, తెలుగు)
17) ఇస్లామియా విశ్వాసాలు - అల్లామా ఇబ్నెతైమియా (రహ) (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
18) తౌహీద్ ప్రబోధిని - ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ) (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
19) ఇస్లాం మూలసూత్రాలు - ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
20) ప్రవక్త విధేయతే పరమావధి - అల్లామా ఇబ్నెబాజ్ (రహ) (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
21) పరలోకం (ఉర్దూ, తెలుగు)
22) మస్నూన్ నమాజ్ - హెచ్.యం. అబ్దుల్ రవూఫ్ ఉమరి (ఉర్దూ, తెలుగు)

## హదీస్ పబ్లికేషన్స్
### హైద్రాబాద్

https://teluguislam.net


# ఇదే మా సందేశం

وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ فَٱنتَهُوا۟

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తన అనుచర వర్గానికి దేని గురించి ఆదేశించారో, దేనిని స్వయంగా ఆచరించి చూపించారో, మరి దేన్ని అనుమతించారో దాన్ని యథావిధిగా ఆచరించాలి. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "దైవప్రవక్త మీకు ఇచ్చిన దానిని పుచ్చుకోండి. ఇంకా ఆయన మిమ్మల్ని వారించిన దానికి దూరంగా ఉండండి." *(దివ్యఖుర్ఆన్-59:7)*

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تُقَدِّمُوا۟ بَيْنَ يَدَىِ ٱللَّهِ وَرَسُولِهِۦ

దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన జీవిత కాలంలో చేయని దానిని మీరు మీ ఇష్టానుసారం చేసి కొత్తపుంతలు తొక్కకండి. అలా చేస్తే మీరు దైవప్రవక్త (సఅసం) విధానాన్ని నిర్లక్ష్యం చేసిన వారవుతారు. దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా హెచ్చరించాడు: "విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను మించిపోయే యత్నం చేయకండి." *(దివ్యఖుర్ఆన్-49:1)*

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَطِيعُوا۟ ٱللَّهَ وَأَطِيعُوا۟ ٱلرَّسُولَ وَلَا تُبْطِلُوٓا۟ أَعْمَٰلَكُمْ

మహనీయ ముహమ్మద్ (సఅసం) గారి విధానమే ఆదర్శనీయం, అనుసరణీయం. దాన్ని కాదని ఇతరత్రా విధానాలను అనుసరించి, ఇతరుల అభిప్రాయాలను ప్రమాణంగా తీసుకుని మీ సదాచరణలను పాడుచేసుకోకండి. ఈ విషయాన్నే పరమ ప్రభువు తన గ్రంథంలో ఇలా పేర్కొన్నాడు. "ఓ విశ్వసించిన వారలారా! అల్లాహ్‌కు, మరియు ఆయన ప్రవక్త (స)కు విధేయత చూపండి. ఇంకా మీ ఆచరణలను వృథా చేసుకోకండి." *(దివ్యఖుర్ఆన్-47:33)*

మా సందేశంతో ఏకీభవించే వారంతా మాతో సహకరించాలని కోరుతున్నాము.

హదీస్ పబ్లికేషన్స్
హైదరాబాద్, ఏ.పి.